: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

1-6-2026 సోమవారం
సంపుటి: 32 సంచిక: 121
పేజీలు: 12 వెల: 6.50



## ఛాలెంజర్సే ఛాంపియన్స్

### వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన ఆర్సీబీ

### బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన గుజరాత్ టీం



### ఫైనల్లో వీరవిహారం చేసిన విరాట్ కోహ్లీ

-వివరాలు 'ఆట'లో



## నేటి నుంచి విశాఖ రైల్వే జోన్

### దక్షిణ మధ్య రైల్వే కుదింపు

### మ్యాప్‌లో భారీ మార్పులు

**విశాఖపట్నం, మే 31,ప్రభాతవార్త:** దేశ రైల్వే వ్యవస్థలో తెలుగు రాష్ట్రాలకు కీలక ప్రాధాన్యం కల్పిస్తూ కేంద్ర రైల్వే శాఖ సంచలన నిర్ణయాలు తీసుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్త దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలకు జూన్ 1 నుంచి శ్రీకారం చుట్టనుండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి భారీగా కుదించబడుతోంది. ఈ మేరకు రైల్వే శాఖ అధికారికంగా కీలక ప్రతిపాదనలను ఖరారు చేసింది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్తగా ఏర్పడుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోకి మారనున్నాయి. అలాగే వాల్తేరు డివిజన్ స్థానంలో విశాఖపట్నం డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొత్త జోన్ పరిధిలో మొత్తం నాలుగుడివిజన్లు ఉండనున్నాయి. ఇకపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రా >>2

# గోదావరి - కావేరి అనుసంధాన చర్యలు

### అమరావతిలో నిరంతర ఆర్థిక కార్యకలాపాలు

### యువతలో అశాంతి సృష్టించేవారి భరతం పడతాం

### రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే 31, ప్రభాతవార్త ప్రతినిధి:** యువతలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తే దుష్ప్రచారం చేసిన వారిని నడి రోడ్డున నిలబెడతామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని స్పష్టం చేసారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తున్నామన్నారు, అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. అమరావతి ప్రాంతంలో భవనాలు, అక్రమ నిర్మాణాల వివాదాల పరిష్కారం కోసం ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటుకు కూడా నిన్న సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వివాదాలను పరిష్కరించుకునేలా రాజధానిలో ఓ మీడియేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అమరావతిలో ఫైర్ వింగ్ ఏర్పాటు చేసి ఎన్ఒసిలను జారీచేసేందుకు సొంత అగ్నిమాపక నియంత్రణా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి ట్రాబ్రీడ్ ఒప్పందాన్ని రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలుస్తున్నట్లు వివరించారు. ఎల్పీఎస్ లేఔట్లలోని 495 మంది రైతులకు కొత్త అలాట్‌మెంట్ కోడ్‌లు మారటంతో వారికి రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపునకు అవకాశం ఇచ్చామన్నారు. 9 జిల్లాలకు విస్తరించిన అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక రూపకల్పన కోసం ఆర్ఎఫ్‌పి తయారు చేసేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది.

రాష్ట్రంలో నీటి భద్రత కోసం సాగునీటి ప్రాజెక్టుల కేలండర్ విడుదలచేశాం. పోర్టులు,ఎయిర్ పోర్టులు వంటి మౌలిక సదుపాయాలతో పాటు పరిశ్రమలకు తగిన మానవ వనరుల్ని కూడా తయారు చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. నైపు >>2

## రాష్ట్రంలో మరో 7 ఎయిర్‌పోర్టులు



### విజయవాడ నుంచి మలేసియా, హాంగ్‌కాంగ్, గల్ఫ్ దేశాలకూ త్వరలో సర్వీసులు

### భోగాపురం ఎయిర్‌పోర్టును వచ్చేనెల ప్రారంభించనున్న ప్రధాని మోడీ

### - కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,మే 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కొత్తగా మరో 7 ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయని కేంద్ర పౌర విమానాయ శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. లాస్ ఏంజెల్స్‌లో ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడు వేడుకలు ఎన్నారై టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా హాజరైప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.

ఆరెంజ్ సిటీలోని తండూరి రెస్టారెంట్‌లో జరిగిన ఈ వేడుకకు 150 మందికి పైగా టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రవాస తెలుగు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని వివరించారు.

ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్నిమార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జులైలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విజయవాడ నుంచి సింగపూర్‌కు ఇప్పటికే నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించామని, త్వరలోనే మలేషియా, హాంగ్‌కాంగ్, గల్ఫ్ దేశాలకు కూడా సర్వీసులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో కూటమి విజయంలో ఎన్ఆర్ఐల పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రుల సహకారం ఎంతో >>2



## ఎండలు మండుతున్నాయ్ జాగ్రత్త!

### మన్ కి బాత్‌లో ప్రజలకు సూచించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 31:** వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దేశ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, వేసవి వేడికి అనేక రుగ్మతలు ఎదురవుతాయని, ప్రజలు నిరంతరం జాగ్రత్తలు పాటించాలని ప్రధాని మోడీ కోరారు. ఆదివారం నిర్వహించిన 134వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో ఆయన పలు అంశాలనుప్రస్తావించారు. ముందుగా వేసవి ఉష్ణోగ్రతలపైనే ఆయన ప్రజలను అప్రమత్తం చేసారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల >>2

## నకిలీ పత్రాలతో సర్కార్ భూమి స్వాహా కుట్ర!



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శ్రీనివాస్

### గండిపేట కుట్రలో ఎపి మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు!

### స్పష్టమైన ఆధారాలున్నాయంటున్న హైదరాబాద్ శేరిలింగంపల్లి డిసిపి

### నకిలీ జీవోలను సృష్టించిన రాధాకృష్ణ, అతని డ్రైవర్ అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ రెగ్యులరైజేషన్ పేరిట నకిలీ జీవో పత్రాలు, ఐఎఎస్ అధికారుల పోర్జరీ సంతకాలతో తప్పుడు రికార్డులు స ృష్టించి గండిపేటలో కోట్లాది రూపాయల విలువైన భూమిని ఆక్రమించేందుకు యత్నించిన కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ పత్రాల స ృష్టిలో కీలకంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్‌కు చెందిన మాజీ ఉద్యోగి రాధాక్రిష్ణతో పాటు అతని డ్రైవర్‌ను పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. ఇప్పటికే సదరు భూమికి హక్కుదారులుగా ప్రకటించుకున్న గండిపేటకు చెందిన నిమ్మల కుటుంబ సభ్యులు ముగ్గురిని పోలీసులు రెండు రోజుల క్రితం అరెస్టు చేయడంతో ఈ కేసులో మొత్తం 5గురు నిందితులను పోలీసులు ఇప్పటి వరకు అరెస్టు చేశారు. కాగా ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పాత్రపై పోలీసులకు కీలక ఆధారాలు లభించినట్లు శేరిలింగంపల్లి డిసిపి వెల్లడించారు.

బ్రహ్మనాయుడు సూచనతోనే రాధాక్రిష్ణ సదరు భూమిపై నకిలీ జీవో పత్రాలు స ృష్టించాడని, మొత్తం తతంగంలో దాదాపు 12 కోట్ల లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శేరిలింగంపల్లి డిసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. గండిపేట మండలం గండిపేట గ్రామం సర్వే నెంబరు >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆర్టీసి బస్సు

## లారీని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు

### ఇద్దరు మహిళలు, డ్రైవర్ మృతి

### ఏడుగురికి తీవ్రగాయాలు

### గాజువాకలో ఘోర ప్రమాదం

**విశాఖపట్నం, (గాజువాక),మే31,ప్రభాతవార్త:** తెల్లవారుజామున విశాఖ గాజువాక శ్రీనగర్ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రాజమహేంద్రవరం నుంచి విజయనగరం జిల్లా రామభద్రాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమా >>2

## ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు ప్రిపెయిడ్ విధానం



ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్

### నేటినుంచి అమలులోకి

### రూ. 15 కోట్లతో 34,496 ప్రిపెయిడ్ సర్వీసులకు రీచార్జి

**తిరుపతి,మే 31ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రీ పెయిడ్ విధానం జూన్ 1వతేదీ నుండి అమల్లోకి రానుంది. సంస్థ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర సర్వీసులకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల విద్యుత్ వినియోగం, బిల్లింగ్ అంశాల్లో పాదర్శకతను పెంపొందించేందుకు వీలుగా స్మార్ట్ మీటర్లను ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లుగా మార్చాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల బకాయిల సమస్య నుంచి బయట పడడమే కాకుండా విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ కొనుగోలు సామర్థంపై ఒత్తిడిని అధిగమించేందుకు ప్రీపెయిడ్ విధానం తోడ్పాటునందిస్తోంది. ప్రీ పెయిడ్ మీటరింగ్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవడం, విద్యుత్తు పొదుపు, బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం వుంటుంది. అంతేకాకుండా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారుల్లో జవాబుదారీతనం మరింత పెరుగుతుంది. 15 కోట్ల రూపాయలతో 34,496 సర్వీసులకు రీఛార్జ్ చేయడం జరిగిందన్నారు. ఎస్పీడీసీఎల్ >>2



ఆదివారం ప్యారిస్‌లో జరిగిన విధ్వంసం దృశ్యం

## సంబరాలా! విధ్వంసమా?

### ఫ్రాన్స్‌లో పేట్రేగిన 'ఫుట్‌బాల్ మంటలు'

### 260కి పైగా కార్లు, విద్యుత్ బైకులు దగ్ధం

### 780 మంది అరెస్టు

**ప్యారిస్, మే 31:** ప్రతిష్టాత్మకంగా జరిగిన ఫుట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్‌లో టైటిల్‌ను ప్యారిస్ సెయింట్ జర్మన్ చేజిక్కించుకోవడంలో అభిమానుల ఆనందాలకు అవధుల్లేకుండా పోవడంతోపాటు వీధులన్నీ విద్వంసానికి గురయ్యాయి. కేవలం ప్యారిస్ నగరంలోనే కాకుండా ఫ్రాన్స్‌దేశవ్యాప్తంగా అభిమానులు వీరంగం వేసారు. పిఎస్జీ జట్టు ఆర్సెనాల్‌ను 4-3 తేడాతో గెలుపొందడంతో ఒక్కసారిగా ఫ్యాన్స్ ఆనందంతో రెచ్చిపోయారు. బుడాపెస్ట్‌లోముగిసిన ఈ పోటీల్లో తమ దేశ పిఎస్జీజట్టు ఛాంపియన్‌గా నిలవడం అభిమానుల్లో ఆనందోత్సాహాలను నింపింది. అంతేకా >>2

## తూర్పు డెల్టా కాలువలకు సాగునీరు విడుదల

### ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద స్విచాన్ చేసిన మంత్రి దుర్గేష్

### పాల్గొన్న ఉమ్మడి గోదావరి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు



ఆదివారం ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం రూరల్, మే 31,(ప్రభాత వార్త):** రబీ అనంతరం మూసి వేసిన తూర్పు, మధ్య డెల్టా కాలువలకు ఆదివారం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సాగునీటిని విడుదల చేశారు. ముందుగా మధ్య డెల్టా హెడ్ స్లూయిస్ వద్ద పూజలు నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్ స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్, రాజ్యసభ సభ్యుడు సాన సతీష్ బాబు, పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, తంగెళ్ల ఉదయ్, ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డిలకు పుష్పగుచ్ఛం ఇచ్చి భాజా భజంత్రీల మధ్య స్వాగతించారు. అనంతరం తూర్పు డెల్టా హెడ్ స్లూయిస్ వద్ద గోదావరి మాతకు పూజలు నిర్వహించి పసుపు కుంకుమ, చీర, పువ్వులు సమర్పించారు. అనంత స్విచ్ ఆన్ చేసి గేట్లను పైకి ఎత్తి కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సకాలంలో డెల్టా కాలువలు కు సాగునీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. రైతులు వెంటనే ఖరీఫ్ పనులు మొదలు పెట్టాలని కోరారు. ఉభయగోదావరి జిల్లాలకు సాగు త్రాగునీరు అందించే కాటన్ బ్యారేజ్ భద్రత కోసం 140 కోట్లతో పనులు మొదలుకానున్నట్లు తెలిపారు. ఇప్పటికే క్లోజర్లో 12 కోట్లతో ఓ ఎం పనులు మొదలుపెట్టినట్లు >>2



కొత్త నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణస్వామినాథన్ ఆదివారం న్యూఢిల్లీలో గౌరవవందనం స్వీకరిస్తున్న దృశ్యం. పదవీ విరమణ చేసిన అడ్మిరల్ దినేష్ కుమార్ కూడా చిత్రంలో ఉన్నారు

# 7 ఎయిర్‌పోర్టులు

>> అవసరమని, ఎపిలో పెట్టుబడులు పెట్టే ఎన్ఆర్ఐలకు తాను వారధిగా ఉంటానని హామీ ఇచ్చారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఎన్ఆర్ఐలు తమ సహకారం అందించాలని కోరారు. లాస్ ఏంజిల్స్ ఎన్నారై టిడిపి నాయకులు అట్లూరి శ్రీహరి, హేమకుమార్ గొట్టి, శ్రీధర్ సాతులూరి, వంశీ గరికపాటి, విష్ణు యలమంచి తదితరుల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఎన్టీఆర్‌ను స్మరించుకుంటూ కేక్ కట్‌చేసి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మహానాడు తీర్మానాలు, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు కీలక నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేపు రష్యాకు నారా లోకేష్

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా రష్యా పర్యటనకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు రష్యాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక సదస్సు సెయింట్ పీటర్స్ బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఆయన పాల్గొనున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు హాజరు కావాల్సిందిగా ఎస్‌పిఐఇఎఫ్ నిర్వాహకులు మంత్రి లోకేష్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. సెయింట్ పీటర్స్ బర్గ్‌లో నిర్వహించే ఈ అంతర్జాతీయ ఆర్థిక వేదికలో ప్రపంచవ్యాప్తంగాఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొంటారు. వారితో మంత్రి లోకేష్ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల అవకాశాలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య, మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో ఉన్న అవకాశాలను మంత్రి వివరించనున్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలతో మంత్రి లోకేష్ చర్చలు జరపనున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక భాగస్వామ్యాలు లభించే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

# విశాఖ రైల్వే జోన్

>> బాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకే పరిమితం కానుంది. జోన్ పరిధి 6,637 ట్రాక్ కిలోమీటర్ల నుంచి 3,589 ట్రాక్ కిలోమీటర్లకు తగ్గిపోనుంది. దీంతో దక్షిణ మధ్య రైల్వే పరిపాలనలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. కొత్త జోన్ ఏర్పాటుతో రైల్వే డివిజన్ల సరిహద్దులు, రైళ్ల నిర్వహణ, ఆదాయం పంపకం, సిగ్నలింగ్ వ్యవస్థలలో మార్పులు అమలులోకి రానున్నాయి. గుంటూరు డివిజన్‌లోని పగిడిపల్లి-విష్ణుపురం-జాన్‌పహాడ్ సెక్షన్, గుంతకల్ డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం చేయాలని అధికారులు నిర్ణయించారు. తాజా మార్పులతో సికింద్రాబాద్ డివిజన్ పరిధి మరో 204 కిలోమీటర్ల మేర పెరగనుంది. దీంతో రైళ్ల రాకపోకలు, సిగ్నలింగ్ సమన్వయం వంటి అంశాల్లో అదనపు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాధిపతుల నియామకాలు పూర్తయ్యాయి. 128 గెజిటెడ్, 1100 నాన్‌గెజిటెడ్ పోస్టులను రైల్వే బోర్డు మంజూరు చేయగా, ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయింది. దీంతో జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనుంది.

# లారీ - ఆటో ఢీ

## ఐదుగురు కూలీలు మృతి, కర్ణాటక బాగేపల్లి సమీపంలో దుర్ఘటన

**చిలమత్తూరు, మే 31 ప్రభాతవార్త:** కర్ణాటక సరిహద్దు బాగేపల్లి సుంకులమ్మ దేవాలయం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 5 మంది కూలీలు మృతి చెందారు. బాగేపల్లి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిలోని గంగోత్రి పెట్రోల్ బంక్ ఎదుట లారీ - ఆటో ఢీకొనడంతో ఐదు మంది కూలీ కార్మికులు మృతి చెందారు. ప్రమాదం తీవ్రతకు ఆటో పూర్తిగా ధ్వంసమైంది. ఆదివారం ఉదయం పట్టణంలోని వాల్మీకి నగర్‌కు చెందిన కార్మికులు కూలీ పనికి ఆటోలోవెళ్లి, పనిముగించుకుని మధ్యాహ్నం తిరిగి బాగేపల్లి పట్టణానికి వస్తుండగా గంగోత్రి పెట్రోల్ బంక్ ఎదుట రహదారి పక్కన ఒక ట్రక్ నిలిచి ఉంది. అదే సమయంలో అధిక వేగంతో వచ్చిన థార్ కారు ఆటోను ఢీకొని, అనంతరం ట్రక్‌ను కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాగేపల్లి పట్టణ 7వ వార్డు నివాసి ఉమాదేవి (55), విజయమ్మ (40), లక్ష్మీబాయి (50), సద్దుపల్లి గ్రామానికి చెందిన ఆంజనప్ప (35), వెంకటరామనపల్లి గ్రామానికి చెందిన సరోజమ్మ (65) మరణించారు.

# ప్రిపెయిడ్ విధానం

>> పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు/ మున్సిపాలిటీలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర ప్రధాన సర్వీసులకు సంబంధించి నెల్లూరు జిల్లాలో 4,735 సర్వీసులకు 1.19 కోట్లు, తిరుపతి జిల్లాలో 4,942 సర్వీసులకు 2.29 కోట్లు, చిత్తూరు జిల్లాలో 4,193 సర్వీసులకు 1.63 కోట్లు, అన్నమయ్య జిల్లాలో 4,324 సర్వీసులకు 1.68కోట్లు, కడప జిల్లాలో 4,520 సర్వీసులకు 1.98 కోట్లు, అనంతపురం జిల్లాలో 2,829 సర్వీసులకు 1.41 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాలో 2,432 సర్వీసులకు 88.81 లక్షలు, కర్నూలు జిల్లాలో 3,243 సర్వీసులకు 1.63 కోట్లు, నంద్యాల జిల్లాలో 3,278 సర్వీసులకు 1.54 కోట్ల రూపాయలతో సంస్థ రీఛార్జ్ చేయడం జరిగింది. ఈ సర్వీసులన్నింటినీ కొన్ని గ్రూపులుగా ఏర్పాటుచేసి, ఈవాలెట్‌ద్వారా రీఛార్జ్ రీఛార్జ్ ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది. ఆయా విభాగాలు బిల్లింగ్ సైకిల్ కు సంబంధించిన విద్యుత్ చార్జీలు, స్థిర చార్జీల మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించడం జరుగుతోంది. పరిధిలో మిగిలిన ప్రభుత్వ సర్వీసులకు కూడా దశలవారీగా ప్రీపెయిడ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చేందుకు సంస్థ అవసరమైన చర్యలు చేపడుతోంది.

**రీఛార్జ్ చేసుకుంటేనే విద్యుత్తు: సిఎండి శివశంకర్**

ప్రభుత్వ విద్యుత్ సర్వీసులకు ప్రీపెయిడ్ విధానం ద్వారా రోజువారీ విద్యుత్ వినియోగ చార్జీలను బ్యాలెన్స్ నుంచి మినహాయించడం, ఆ బ్యాలెన్స్ నిర్దిష్ట కనిష్ట పరిమితి దిగువకు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు ఈ మెయిల్/ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది. ప్రీపెయిడ్ బ్యాలెన్స్ సున్నాకు చేరినపుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఈ అంశాన్ని ప్రభుత్వ ప్రీపెయిడ్ సర్వీస్ వినియోగదారులు గుర్తించుకోవాలని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.

# అనుసంధాన చర్యలు

>> ణ్యాల కల్పన కోసం దేశంతో పాటు అంతర్జాతీయంగా అత్యుత్తమ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలను ఎపికి తీసుకువస్తున్నాం. ఎఐ, క్వాంటం లాంటి అంశాల్లోనూ మన యువతకు పెద్ద ఎత్తున స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. కోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కొని మెగా డిఎస్సీతో పాటు కానిస్టేబుళ్ల ఉద్యోగాలను కూడా ఇచ్చాం. రూ.40 వేల కోట్ల వ్యయంతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అన్ని ప్రాజెక్టులూ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. గోదావరి నుంచి కావేరి అనుసంధానం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. గోదావరి నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించాలని ఆలోచన చేస్తున్నాం. భూమినే జలాశయంగా చేసుకుని పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేసుకునేలా ప్రణాళికలు చేశాం. ప్రస్తుత ఎండా కాలంలోనూ రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వలు ఉన్నాయి. ఎల్‌నినో కారణంగా ఈసారి వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నా.. సరైన నీటి నిర్వహణతో ఇబ్బందులు లేకుండా చేయాలని నిర్ణయించాం. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆ ప్రాంతంలోని పంటలకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేస్తాం. కోస్తా జిల్లాల్లో ఆక్వా సాగుకు రూ.1.50కే యూనిట్ విద్యుత్‌ను ఇచ్చేలా చర్యలు చేపట్టాం. మరో రెండు నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేస్తుంది. గుంతలు లేని రోడ్లుగా రాష్ట్ర రహదారులను తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి దానిని నిలబెట్టుకున్నాం. విద్యుత్ కొనుగోలులో 38 పైసల మేర తగ్గించాం. రూ.4,462 కోట్లు విద్యుత్ భారం ప్రజలపై లేకుండా ట్రూడౌన్ చేశాం. భవిష్యత్తులో రూ.1.20 మేర విద్యుత్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఒక్కరూ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయండి. ఎపిలో తయారయ్యే ఉత్పత్తులు పూర్తి నాణ్యతతో తయారవ్వాలన్నదే మా లక్ష్యం. డ్వాక్రా ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ కల్పించాం. చెత్తపన్ను రద్దు చేసి గత పాలకులు వదిలి వెళ్లిన 85 లక్షలమెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాం. అన్ని పౌరసేవలనూ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందించేలా చర్యలు చేపట్టాం. ధృవపత్రాలు కూడా దాని ద్వారానే అందుబాటులో ఉంచేలా చేశాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.మహిళా మహానాడు ఇది. వారికి అంకితం చేస్తూ దీనిని నిర్వహించుకున్నాం. దేశంలోనే మొదటి సారి మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే పార్టీగా టిడిపి నిలిచింది. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్తు కోసమే. గతంలో ఐటీ ఇప్పుడు ఏఐ, క్వాంటం అల్గారిథమ్స్ లాంటి అంశాలను యువత కోసమే తెచ్చాం. మహిళల కోసం, యువత కోసం, బిసి వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోంది. టిడిపికి అండగా ఉన్న బిసిలకు పార్టీ రుణపడి ఉంటుంది. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నాం. రాష్ట్రంలో టెక్నాలజీతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసరమే. ప్రశాంతతకూ, మానసిక ఆనందానికి కేంద్రాలుగా ఆధ్యాత్మిక ప్రదేశాలను తీర్చిదిద్దుతాం. టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపింది. బ్లూ, గ్రీన్ సిటీగా నిర్మితమవుతున్న అమరావతిలో కొత్త సాంకేతిక వ్యవస్థలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని చంద్రబాబు స్పష్టంచేశారు. రాజధాని ప్రాంతంలో నిర్మితమయ్యే ప్రతి టౌన్ షిప్‌లోనూ వర్క్‌ఫ్రమ్ హోమ్ సహా లివబుల్, కమర్షియల్ కార్యకలాపాల కేంద్రాలు ఉండాలనే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.అమరావతిలో ఎకనమిక్ యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు చేపట్టామన్నారు

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై దాడి

## నలుగురు నిందితులు అరెస్టు, పరారీలో ఇద్దరు

## చిత్తూరుకు చెందిన దంపతుల ఆధ్వర్యంలో పరీక్షలు

**చిత్తూరు (బంగారుపాళ్యం) మే 31 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో సోమవారం పోలీసులు గర్భస్థ, శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు నిందితులు పట్టుబడగా ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. చిత్తూరుకు చెందిన బి. సుధాకర్ రెడ్డి, బి. పద్మావతి దంపతులు ఈ లింగ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. వివరాలిలా ఉన్నాయి. బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లోహిత్ చెంగల్రాయన్ బంగారుపాళ్యం పోలీసులకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఫిర్యాదు చేశారు. వైద్యశాఖ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రంగంలో దిగిన పోలీసులు బంగారు పాళ్యం మండలం రాగిమానుపెంట పంచాయతీ చంద్రశేఖర పురం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి వద్దకు చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇంట్లో నుండి అలికిడులు వినిపించడంతో పోలీసులు ఇంటిపై ఒక్కసారిగా దాడి చేశారు. ఈ సమయంలో నిర్మాణంలో ఉన్న ఇంట్లో కొంతమంది వ్యక్తులు ఒకరిద్దరూ గర్భిణీ స్త్రీలను లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వచ్చిన విషయం గుర్తించిన వెంటనే అక్కడి నుండి ఓ వ్యక్తి పారిపోయాడు. అక్కడ ఉన్న మిగిలిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి చిత్తూరు, బంగారు పాల్యం ప్రాంతాలకు రప్పించి ఈ ముఠా సభ్యులు గర్భిణీ స్త్రీలను తెప్పించి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఒక్కొక్కరి నుండి రూ.10 వేలు తీసుకునే వారిని తెలిసింది. ఈ కేసులో పోలీసులు 14 మంది బాధితులను గుర్తించి వారినుండి వాగ్మూలాలు తీసుకున్నారు. చిత్తూరు నగరంలోని మిట్టూరు ప్రాంతంలో నివాసం ఉంటున్న దంపతులు బి. సుధాకర్ రెడ్డి, బి. పద్మావతిలు ఈ రాకెట్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తేలింది.

# కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిల!

**విజయవాడ, మే31, ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను నిలిపేందుకు ఆ పార్టీ నిర్ణయించినట్లు తాజా సమాచారం.ఇటీవల షర్మిల లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీని కలిసారు.ఈ సందర్భంలో రాజ్యసభ సీటు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం,ఆదివారం ఢిల్లీ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ఈ అంశంపై కాంగ్రెస్ పూర్తి స్దాయిలో దృష్టి పెట్టిందని చెప్పినట్లు సమాచారం, తాజా సమాచారాన్ని అనుసరంచి కర్ణాటకలో ఖాళీ అవుతున్న స్దానాల్లో మూడు స్దానాల్లో ఖచ్చితంగా కాంగ్రెస్‌కు ఉంది, వీటిలో ఒకటి ఖర్గేకు, ఒకటి సిద్దరామయ్య,ఒక్కటి షర్మిలకు కేటాయించే అవకాశం ఉంది.

# మండుతున్నాయ్ జాగ్రత్త

>> మధ్య వీలైతే రాకపోకలు తగ్గించుకోవాలని ఆయన సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలన్నారు. ఎక్కువగా నీరు తాగడం, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఆయా రాష్ట్రాల్లో ఎండల నుంచి రక్షణ కోసం వాడే పానీయాలు మామిడి పండ్లు, మజ్జిగ, షర్బత్, బేల్‌పనా గురించి ఆయన ప్రస్తావించారు. భారత అథ్లెట్ గుర్విందర్ సింగ్‌పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు కురిపించారు. రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి మన్‌కీ బాత్‌లో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వందమీటర్ల పరుగులో రికార్డులు సృష్టించిన అథ్లెట్లు గుర్విందర్, అనిమేష్‌తో ఆయన నేరుగా మాట్లాడారు. కేవలం రెండు రోజుల్లోనే 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయిలో మూడు రికార్డులు సృష్టించామని మోడీ అన్నారు. ఈ అద్భుతమైన ఘనత సాధించిన ఇద్దరు అథ్లెట్లు గుర్విందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు తెలిపారు. మోడీ పర్యటన సందర్భంగా ఇటీవల అనైమంగళం రాగి శాసనాలను నెదర్లాండ్స్ ప్రభుత్వం భారత్‌కు తిరిగి అప్పగించింది. ఇది భారతీయులు గర్వించదగిన విషయమని మోడీఅన్నారు. దేశ చరిత్రకు సంబంధించిన 20 కోట్లకుపైగా చారిత్రక పత్రాలు, రికార్డులను ఆర్కైవ్స్ వాల్ పోర్టల్ ద్వారా డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఒకాలువలో చిక్కుకుపోయిన డాల్ఫిన్‌ను కొందరు దాదాపు 13 గంటలపాటు శ్రమించి రక్షించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ప్రధాని మోడీ ఈ సంఘటనను కూడా మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. గంటలపాటు శ్రమించి డాల్ఫిన్‌ను కాపాడిన వారిని అభినందించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన డాల్ఫిన్ అంబుల్స్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కేరళలోని ఆలువా ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోడీప్రశంసించారు. ఈ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15 వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

# సాగునీరు విడుదల

>> తెలిపారు. సకాలంలో సాగునీటిని విడుదల చేయడంతో పాటు రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఎంపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలా కాకుండా కూటమి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

01-06-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
పాడ్యమి సా.4.37
జ్యేష్ఠ రా.7.08
వర్జ్యం : లేదు
దు.ము.12.31-మ.1.23,
2) మ.3.07-3.59
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సంస్థలలో పనిచేసేవారికి, యజమానులకు లాభము చేకూరు అవకాశములు గోచరిస్తున్నాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులతో కలిసి కొంత సమయమును ఆనందంగా గడుపుతారు. శుభకార్యములకు హాజరవుతారు.

**మిథునం:** మిత్రుల సహకారము లభించుట వలన మీకు తెలియని ఏవో కొన్ని విషయములను తెలుసుకుంటారు.

**కర్కాటకం:** చేపట్టే సంస్థలకు రాజకీయ నాయకుల సహాయం లభిస్తుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**సింహం:** మీకు ఇష్టము లేకపోయినా ఆత్మీయుల సమక్షములో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. వాహన సౌలభ్యం కలదు.

**కన్య :** ఆదాయ వ్యయముల సమతుల్యత లేకపోయినా ఏ ఇబ్బంది లేకుండా డబ్బు సర్దుబాటు అవుతుంది. వస్త్రలాభం.

**తుల :** మీ నైపుణ్యమునకు తగిన ప్రతిఫలమును పొందుతారు. పెట్టుబడి పెట్టిన వారికి భాగములను ఇవ్వవలసి రావచ్చును.

**వృశ్చికం:** వ్యాపారములో ఆధునాతన సాంప్రదాయమును, సంస్కరణములు ప్రవేశపెతారు.ఇంటా బయట ప్రోత్సాహం.

**ధనుస్సు:** ఉద్యోగములో దాదాపుగా మీ వైపు నుండి మానసిక సహాయ నిరాకరణ చాలా మందికి ఎదురౌతుంది.

**మకరం:** వినోదములలో అధికభాగము ప్రయోజనములకే ప్రాధాన్యతలను ఇస్తారు. కుటుంబసభ్యుల సలహాలు పాటిస్తారు.

**కుంభం:** ముందు ఆలోచనలతో ప్రాధాన్యత లేని వ్యక్తులను అందలము ఎక్కిస్తారు. అంతరంగిక వర్గములో స్థానమును ఇస్తారు.

**మీనం:** అవకాశములను మీరు పరిశీలించుకొని జాగ్రత్తగా ఎంచుకున్న రంగములను బట్టి మీ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్





ఆదివారం కోల్‌కతాలో పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

# లారీని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు

>> దంలో బస్సు డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళా ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతులు, క్షతగాత్రుల వివరాలు.. మృతులను విజయగరానికి చెందిన డ్రైవర్ రాయపల్లి రాంబాబు (50), లంకా ఈశ్వరమ్మ (57), రాజమహేంద్రవరానికి చెందిన రాధా మాధవి (35)గా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆకుల శివసూర్య నాగేశ్వరరావు (42), కనకం లలిత (57), కనకం రాజు (65), నివ్య జీవిత (7), ఆర్. తన్విహ (6), ఆర్. రామకృష్ణ (70), సిల్ల జమ్మయ్య (50)లను చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. వీరిలో ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి, బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

**అతి వేగమే కారణమా?**

స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... ముందుగా వెళుతున్న లారీ పంచర్ కావడంతో పక్కకు ఆగగా వేగంగా వస్తున్న బస్ వెనుక నుంచి ఢీ కొనడంతో ప్రమాదం సంబవించినట్లు స్థానికులు చెబుతున్నారు. బస్ అతివేగమే ప్రమాదానికి గల కారణం అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని గాజువాక పోలీసులు తెలిపారు.

# సర్కార్ భూమి స్వాహా కుట్ర!

>> 18లో గల 10 ఎకరాల ప్రభుత్వ భూమి తమదంటూ దివంగత దశరథ్ కుటుంబ సభ్యులు వాదిస్తున్నారు. ఈ క్రమంలో దశరథ్ కుమారులు నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, కుమార్తె మంగలు సదరు 10 ఎకరాలకు తామే యజమానులమంటూ హైకోర్టును ఆశ్రయించారు. రెవెన్యూ శాఖకు వ్యతిరేకంగా వీరు పిటీషన్ దఖలు చేయగా గత సంవత్సరం అక్టోబరులో వీరి పిటీషన్‌ను కొట్టివేసిన కోర్టు సదరు భూమి ప్రభుత్వానిదని తేల్చి చెప్పింది. దీంతో వీరు బిల్ల రమేష్, ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుతో కలిసి చేతులు కలిపి సదరు భూముల యజమానులు తామేనంటూ భారీ కుట్రకు పథకం వేశారు. ఇందులో భాగంగా నిమ్మల కుటుంబ సభ్యులు, బొల్ల రమేష్, బ్రహ్మానాయుడుల మధ్య ఓ ఎంఓయు చేసుకున్నారు. దీని లావాదేవీలో భాగంగా 4కోట్ల రూపాయలను నిమ్మల కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ లావాదేవీకి సునీల్, వేలాడి రాధాక్రిష్ణ అనే వ్యక్తులు మధ్యవర్తులుగా వ్యవహరించారు. ఈ లావాదేవి కోసం నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులను తయారు చేశారు. ఓ వైపు కోర్టు వీరి పిటీషన్‌ను కొట్టివేసి ప్రభుత్వ భూమిగా తేల్చగా, మరోవైపు ఈ ముఠా నకిలీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ స్థలం విక్రయించే పథకం వేసింది. సర్వే నెంబరు 18లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం తమకు రెగ్యులరైజేషన్ చేసినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. తాహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పిర్యాదుతో రంగంలోకి దిగిన నార్సింగి పోలీసులు నిమ్మల రాజేష్‌గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

**కీలకంగా రాధాక్రిష్ణ...**

కాగా ఈ కుట్రకోణంలో వేలాడి రాధాక్రిష్ణ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో 2006 నుంచి 2009 వరకు ఐటి అండ్ సిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసిన వేలాడి రాధాక్రిష్ణ(53) అనంతర కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేయడం, పాస్ పుస్తకాలు, ప్రభుత్వ అనుమతులు ఇప్పిస్తానని ప్రజలను మోసం చేయసాగాడు. సచివాలంలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నానని, న్యాయవాదినని ప్రచారం చేసుకుంటూ మోసాలకు పాల్పడ్డాడు. 2013లో ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి వద్ద 30 లక్షలు వసూలు చేయడంతో ఇతని మీద కరీంనగర్ టూటౌన్‌లో కేసు నమోదైంది. దీంతో పాటు ఉద్యోగం ఇప్పిస్తానని వెంకటాచారి అనే వ్యక్తిని మోసం చేయడంతో నల్గొండ పోలీస్ స్టేషన్‌లో, మొయినాబాద్‌కు చెందిన దివాకర్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన ఘటనలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. దీంతో పాటు రాజేంద్రనగర్, కరీంనగర్, నేరెడ్‌మెట్, కర్నూలు జిల్లా బేతన్‌చెర్ల, కరీంనగర్ టౌన్ తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. తన డ్రైవర్ గ్యార ప్రవీణ్ ద్వారా కొవ్వూరు సునీల్‌తో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో గండిపేట మండలం సర్వే నెంబరు 18లో ఉన్న ప్రభుత్వ భూమికి హక్కుదారులమంటూ చెప్పుకుంటున్న నిమ్మల కుటుంబ సభ్యులతో సునీల్ ద్వారా పరిచయం పెంచుకొని పెద్దఎత్తున డబ్బు సంపాదించాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు, అతని సోదరుడు రమేష్‌లకు విషయం చెప్పి ప్రభుత్వ భూమికి వారసత్వం, ఇతర అనుమతులు పొందవచ్చని హామీ ఇచ్చి భూమి కొనుగోలుకు ఒప్పించాడు. కొవ్వూరు సునీల్‌తో కలిసి నకిలీ పత్రాలు తయారు చేస్తానని చెప్పి నిమ్మల కుటుంబ సభ్యుల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేశాడు. ప్రభుత్వ అనుమతులు కష్టమని గ్రహించిన రాధాక్రిష్ణ సదరు భూమికి నకిలీ జీవోలు, నకిలీ సిసిఎల్ఏ ప్రొసీడింగ్‌లు, ఐఎఎస్ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఆధికారిక లేఖలను సృష్టించాడు. ఈ ప్రక్రియలో కొవ్వూరు సునీల్, కరణం రాజేష్, గ్యార ప్రవీణ్, ప్రభుదాస్‌లు ఇతనికి సహకరించారు. మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుకు తెలిసే ఈ తతంగం కొనసాగించినట్లు విచారణలో పోలీసులు తేల్చారు. ఈ కుట్రలో మొత్తం 12కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోమైన అనంతరం రాధాక్రిష్ణ తన డ్రైవర్ ప్రవీణ్‌కుమార్ సహాయంతో సదరు పత్రాలను మొత్తం తరలించేందుకు ప్రయత్నించాడు. మరోవైపు నిమ్మల కుటుంబ సభ్యుల అరెస్టు తరువాత పరారీలో ఉన్న రాధాక్రిష్ణ కోసం గాలింపు చేపట్టిన పోలీసులు రాధాక్రిష్ణ, అతని డ్రైవర్ ప్రవీణ్‌కుమార్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నకిలీ ప్రభుత్వ జీవోల ప్రతులు, 5ల్యాప్‌టాప్‌లు, 12చెక్కుబుక్‌లు, 13 స్టాంపులు, 7బ్యాంకు పాస్‌బుక్కులు, నగరంలోని 31 భూములకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కేసులో కీలకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడుతో పాటు అతని సోదరుడు, మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# సంబరాలా! విధ్వంసమా?

>> కుండా ఆనందం ఉద్రిక్తతలకు దారితీసి ఫ్రాన్స్ విధుల్లో భారీ ఎత్తున విధ్వంసానికి దారితీసింది. ఈఫిల్‌టవర్ ప్రాంతం మొత్తం కూడా నీలం, ఎరుపురంగుల పొగతో నిండిపోయింది. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం ఒకవ్యక్తి మృతిచెందాడు. 264 కార్లు ధ్వంసం అయ్యాయి. మొత్తం 780 మందిని అరెస్టుచేసినట్లు ఫ్రాన్స్ పోలీసులు ప్రకటించారు. 20 వేలమందికిపైగా మద్దతుదారులు ఛాంప్స్ ఎలిసీస్ స్టేడియం వద్దకుచేరి ఆనందాలతతో ఉత్సాహంతో గంతులు వేయడం ప్రారంభించారు. విద్యుత్ బైకులను దగ్ధంచేసారు. గ్లాస్‌డోర్లు ఉన్న షాపులను పూర్తిగా ధ్వంసంచేసారు.పిఎస్టీ పార్క్ డెస్ ప్రిన్సిస్ స్టేడియం వద్ద ఉన్న ఒక బేకరీ, రెస్టారెంట్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి.స్టేడియం బయట నాలుగునుంచి ఐదువేల మందికిపైగా గుమికూడి రాళ్లు, బంతులు వంటి సామగ్రిని విరుసుకోవడం ప్రారంభించారు. సుమారు 150 మంది ఫ్యాన్స్ స్టేడియం గేట్లు తోసివేసి లోనికిప్రవేశించి విధ్వంసం సృష్టించారని తేలింది. మొత్తం 22 వేలమంది పోలీసులను నియమించారు. వారిలో ఎనిమిది వేలమందిని ప్యారిస్‌లోనే నియమించారు. ట్రామ్‌లైన్లు సస్పెండ్‌చేసారు. మెట్రోస్టేషన్లు మూసివేసారు. బస్ సర్వీసులు పూర్తిగా నిలిపివేసారు. ఛాంప్స్ ఎలిసీస్ చుట్టూ ఉన్న అనేక షాపులకు నిప్పుపెట్టారు. గతంలో కూడా పిఎస్‌జి విజయం సాధించినపుడు ఇదే తంతు కొనసాగింది. అంతర్గత వ్యవహారాల మంత్రి లారెంట్ న్యూనెజ్ మాట్లాడుతూ ఏడుగురు అధికారులు గాయపడ్డారని, ఇలాంటి పరిస్థితులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. భాష్పవాయుగోళాలుప్రయోగించి గుంపులను చెదరగొట్టారు. ఒక్కరాత్రిలోనే 100కుపైగా బాణాసంచా, తీవ్రస్థాయి పేలుడు ఉత్పత్తులను సీజ్‌చేసినట్లు చెప్పారు. పీఎస్జీ జట్టు క్రీడాకారులు విక్టరీ మారథాన్ నిర్వహించేందుకు ఈఫిల్ టవర్‌నుంచే ర్యాలీలో పాల్గొనాలని నిర్ణయించారు. ఈ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఈలోపే తీవ్రస్థాయి ఉద్రిక్తతలు చోటుచేసుకోవడంతో అవన్నీ రద్దయ్యాయి. గతంలో 2009లో కూడా బార్సిలోనా గేమ్స్‌లో 3-1 తేడాతో పిఎస్జీ విజయం సాధించినపుడు కూడా అభిమానుల పిచ్చి పీక్‌స్టేజికి చేరింది.

# నేడు, రేపు విజయవాడలో అంతర్జాతీయ సుస్థిర నగరాల సదస్సు

**విజయవాడ కార్పొరేషన్,మే 31,ప్రభాతవార్త:** విజయవాడ నగరపాలక సంస్థ సహకారంతో ఐక్యరాజ్యసమితి పారిశ్రామికాభివృద్ధి సంస్థ,గృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెస్టైనబుల్ సిటీస్,ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ఇన్ ఇండియా ముగింపు సదస్సు జూన్ 1,2 తేదీలలో విజయవాడ లోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్‌లో నిర్వహించనున్నారని అధికారులు తెలిపారు.పట్టణ సుస్థిరత,వాతావరణ చర్యల పురోగతి అనేఅంశంపై నిర్వహించనున్న ఈ సదస్సులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిథులు, దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల మున్సిపల్ కమీషనర్లు,అదనపు కమీషనర్లు,పట్టణాభివృద్ధి నిపుణులు,అంతర్జాతీయ సంస్థల ప్రతినిథులు,స్వచ్ఛ భారత్ మిషన్,జీరో వేస్ట్ కార్యక్రమాల ప్రతినిథులు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు తెలిపారు. సుమారు 100 మందికి పైగా ప్రతినిథులు పాల్గొనే ఈ సదస్సులో పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి,వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనే చర్యలు,ఘన పదార్థాల నిర్వహణ,స్వచ్ఛద,పునరుత్పాదక ఇంధన వినియోగం,కార్బన్ ఉద్గారాల తగ్గింపు,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

1-6Pg3exHMNWJQE_1-6Pg3exHMNWJQE.qxd 6/1/2026 1:03 AM Page 1



# శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## • మంత్రి కొలుసు పార్ధసారథి



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. రాజకీయ నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎలాంటి హింసాత్మక చర్యలను ప్రోత్సహించరాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభేదాలు చర్చలు, చట్టబద్ధ మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి, వాస్తవాలను ప్రజలకు చేరవేయ డానికి ఉపయోగపడాలని, వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు, అభండాలు వేయడానికి దానిని వినియోగించడం సమాజానికి హానికరమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో గ్రేవల్‌తో పాటు ఇతర ఖనిజ వనరులు కీలకమని, మైనింగ్ కార్యకలాపాలు పూర్తిగా చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అక్రమ మైనింగ్‌ను అరికట్టడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేయడం బాధాకరమని పేర్కొన్న మంత్రి. అధికారులను, వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత దాడులు చేయడం, శాంతిభద్రతలకు భంగం కలిగించడం సమంజసం కాదని స్పష్టం చేసిన మంత్రి కొలుసు పార్ధసారథి, సమాజ శ్రేయస్సు కోసం అందరూ సంయమనం పాటిస్తూ చట్టాన్ని గౌరవించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# డిఎస్సీపై జగన్ ఆరోపణలు అర్ధరహితం

## • మహానాడు విజయవంతం కావడానికి చూసి ఓర్వలేకనే: మంత్రి కొల్లు రవీంద్ర



**ఒంగోలు(కలెక్టరేట్), మే 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలు, మహానాడు విజయవంతం కావడాన్ని చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిఎస్సీ పై ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఆదివారం ఒంగోలులో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి హాజరైన అనంతరం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని మంత్రి తెలిపారు. సుమారు 24 లక్షల మంది కార్యకర్తలు, నాయకులు హైబ్రిడ్ విధానంలో పాల్గొని 21 కీలక తీర్మానాలకు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. మహానాడుకు ప్రజల నుంచి వచ్చిన ఆదరణ, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే జగన్ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుండటమే ప్రతిపక్షాలకు అసహనంగా మారిందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించలేదని, నిరుద్యోగ యువతను పూర్తిగా నిరాశపరిచారని మంత్రి ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ప్రక్రియను అడ్డుకునేందుకు అనేక కోర్టు కేసులు పెట్టినా ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా నియామకాలు పూర్తి చేసిందన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది యువతకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందని పేర్కొన్నారు. జగన్ పాలనలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం వాటి వివరాలు బయటపడుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే డిఎస్సీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలపై చర్చించకుండా రాజకీయ విమర్శలకు పరిమితం కావడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుతం వాటిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మహానాడులో కీలక తీర్మానం చేసినప్పటికీ ప్రతిపక్షం స్వాగతించలేకపోయిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, పెన్షన్ల పంపిణీ వంటి సూపర్ సిక్స్ హామీల అమలులో ముందుకు సాగుతోందన్నారు. పొగాకు రైతులు, మత్స్యకారులు, వివిధ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకుంటున్నామని, మార్కెట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. తమిళనాడు మత్స్యకారుల సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎపి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం అందించిందని గుర్తుచేశారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తోందన్నారు. ఆక్వా రంగం ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల ప్రభావంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటోందని మంత్రి చెప్పారు. ముడి సరుకుల ధరలు పెరగడం, డిమాండ్ తగ్గడం వంటి పరిస్థితులను ప్రభుత్వం పరిశీలిస్తోందని, రంగాన్ని ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎగుమతుల ప్రోత్సాహం, ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, రైతులకు సాంకేతిక సహాయం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పొడపాటి తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు రహిత ఎన్‌టిఆర్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి: కలెక్టర్

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త:** ప్రజల సహకారంతో ఎన్‌టిఆర్ జిల్లాను పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్‌టీం ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయం వద్ద వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, విద్యార్థినీవిద్యార్థులతో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల శరీరంలోని ప్రధాన అవయవాలకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. పొగాకు వినియోగించటం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతినటమే కాకుండా పలు రకాల క్యాన్సర్‌ల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పొగాకు ఉత్పత్తులను నమలటం, దూమపానం వంటి దురలవాట్లను మానుకోవాలని హితవు పలికారు. విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదనే నిబంధనను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలియచేసారు. స్వచ్ఛందసంస్థల సహకారంతో విద్యాసంస్థల్లో పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్ధాలను విద్యార్ధులకు వివరిస్తూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పొగాకు వినియోగిస్తున్న వారిని డిఅడిక్షన్ కేంద్రాల్లో కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈగిల్ ఐజి రవికృష్ణ మాట్లాడుతూ విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడిన యువత భవిష్యత్‌లో మద్యం, మాదక ద్రవ్యాల వినియోగం వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఓకంట కనిపెడుతుండాలని సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, రాష్ట్ర ఎన్‌టిపిసి కన్సల్‌టెంట్ డాక్టర్ వి.సౌజన్యలక్ష్మీ, రాష్ట్ర విహెచ్‌ఏ ప్రధాన కార్యదర్శి షేక్ ఇస్మాయిల్, రాష్ట్ర కోఆర్డినేటర్ మన్మోహన్, ఈగల్ ఎస్పీలు నగేష్‌బాబు, ప్రభాకర్, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# అలిపిరిలో మొరాయించిన స్కానర్లు

## • లగేజీ తనిఖీలకు భక్తుల ఇబ్బందులు



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవిసెలవులు... ఆపై వారాంతం రద్దీతో కిటకిటలాడుతున్న అలిపిరి తనిఖీ కేంద్రంలో లగేజీ స్కానర్లు యంత్రాలు మొరాయించాయి. ఆరు లగేజీ స్కానర్లు ఉండగా నాలుగు పనిచేయడం లేదు. దీంతో భక్తులు తమ లగేజీల తనిఖీకి గంటల తరబడి బారులు తీరాల్సి వస్తోంది. వేకువజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు భక్తుల రాకపోకలు, వాహనాలతో తనిఖీ కేంద్రం నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడ స్కానర్లు ఉంటే లగేజీల తనిఖీలు సులభమవుతుంది. ఆదివారం ఉదయం నుండి ఇదేపరిస్థితి కనిపించింది. సాయంత్రం కూడా ఇవి అలాగే పనిచేయకపోవడంతో భద్రత సిబ్బంది మాన్యువల్‌గా వాహనాలు దిగిన భక్తులను, వారి లగేజీలను తనిఖీ చేయాల్సి రావడంతో బాలా ఆలస్యమవుతోంది. టిటిడి అధికారులు ఈ స్కానర్లు బాగుచేసి భక్తుల అవస్థలు తొలగించాల్సి ఉంది.

# సాత్విక్ చిరాగ్ జోడీ అభినందనీయులు

## • సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్




**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో స్వర్ణం సాధించిన సాత్విక్ చిరాగ్ జోడీని సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అభినందించారు. "ఎక్స్" వేదికగా తమ ఖాతాల్లో వారు సాత్విక్ చిరాగ్ జోడికి శుభాకాంక్షలు తెలిపారు. నరాలు తెగే ఉత్కంఠతో కోర్టులో అసలైన బ్యాడ్మింటన్ సంబరం ఆవిష్కృతమైందని ఈ సందర్భంగా అన్నారు. పట్టుదల అంటే ఏంటో భారత స్టార్ ద్వయం ప్రపంచానికి చూపించిందన్నారు. సింగపూర్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ ఇప్పుడు భారతదేశం సొంతమైందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంపి సానా సతీష్‌బాబు కూడా సాత్విక్ చిరాగ్ జోడిని అభినందించారు.

# 'ఉత్తరాంధ్ర ప్రజల స్వప్నం నెరవేరింది'

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కాబోతుండటంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. విశాఖ కేంద్రంగా ఇక నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు సాగనున్నాయని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. కొత్త రైల్వేజోన్ ద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# వేలాది మంది టీచర్ల జీవితాలతో వైసిపి ఆటలు

## - మంత్రి సవిత మండిపాటు



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** వేలాది మంది ఉపాధ్యాయుల జీవితాలతో వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆటలాడే ప్రయత్నం చేస్తున్నారని ఎపి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆరోపించారు. ఆధార రహిత ఆరోపణలతో డిఎస్సీ-2025పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు చంద్రబాబు వస్తే జాబు.. జగనొస్తే చావేనని విమర్శించారు. ఆదివారం మీడియాతో మంత్రి సవిత మాట్లాడారు. మెగా డిఎస్సీలో అక్రమాలకు తావే లేదని స్పష్టం చేశారు. వైసిపి నేతల బిడ్డలు సైతం డిఎస్సీలో క్వాలిఫై అయ్యి టీచర్లగా పనిచేస్తున్నారని ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా 2 లక్షలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత సిఎం చంద్రబాబుదని వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. టిడిపి మహానాడులో మహిళా రిజర్వేషన్ల ప్రకటనతో జగన్ మైండ్ బ్లాంక్ అయ్యిందని ఎద్దేవా చేశారు. మెగా డిఎస్సీలో అక్రమాలంటూ జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి సవిత ధ్వజమెత్తారు.

# తిరుమల సమాచారం



## వేడుకగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** జ్యేష్టపూర్ణిమ సందర్భంగా ఆదివారంరాత్రి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప స్వామికి గరుడ వాహనసేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం నిత్య కైంకర్యాలు ముగించుకున్న స్వామివారిని వాహన మండపం వద్ద గరుడ వాహనంపై ఆలయ అర్చకులు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రాలు, కర్పూరహారతులు సమర్పించిన అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య స్వామివారి వాహనం ఊరేగింది. ఆలయ మాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులిచ్చారు. ప్రతినెలా పౌర్ణమిన విశేషాభరణాల అలంకృతుడై మలయప్ప భక్తులకు కటాక్షించడం పరిపాటి. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.




## భక్తులతో కొండ కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిట లాడుతోంది. వేసవిసెలవులు ఆపై వారాంతం శని, ఆదివారాలు కలసి రావడంతో ఆదివారం ఉదయం 5గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1, 2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 18గంటలు పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడు గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. అసలే వేసవిసెలవులు ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# తిరుమలలో మూడో అన్నప్రసాద భవనం ఎప్పుడో?

## • వెంగమాంబ భవనంలో నిరీక్షణ లేకుండా భక్తులకు ప్రత్యామ్నాయం



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** "అన్నం పరబ్రహ్మ స్వరూపం"గా భావిస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న లక్షలాది మంది భక్తులకు ఆకలి అనేది తెలియ కుండా రుచిగా, శుచిగా తిరుమల తిరుపతి దేవస్థానం అన్నప్రసాదాలు అందిస్తోంది. రోజువారీగా 1.60లక్షల మంది నుండి 2లక్షల మంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం విశేషం. భక్తుల రద్దీతో ఇప్పుడు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనే గాక పిఏసి 4లో అన్నప్రసాదాలు భక్తులకు వడ్డిస్తున్నారు. ఇప్పటికీ వెంగమాంబ భవనంలో మధ్యాహ్నం వేళ భక్తులు నిరీక్షణ సమయం ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మూడో అన్నప్రసాద భవనం కోసం టిటిడి అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఈ భవనాన్ని భక్తులకు సౌకర్యంగా, రద్దీవుండే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. యాత్రికుల వసతి సముదాయాలు నెలకొన్న ప్రాంతంలో ఏర్పాటుచేస్తే భక్తులకు అందుబాటులో ఉంటుందా అనే ఆలోచన ఉంది. దీనిపై ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో సమీక్షించారు. అన్నప్రసాదంలో అదనంగా మసాలవడ అందిస్తుండటం, అన్నప్రసాదాల నాణ్యత వందశాతం మెరుగుపడటంతో ధనవంతులైన భక్తుల నుండి సామాన్యభక్తుల వరకు అన్నప్రసాదాలను దేవుని ప్రసాదంగా భావించి స్వీకరిస్తున్నారు.

**ఉదయం నుండి రాత్రివరకు నిరంతరాయంగా:** తిరుమలలో నిరంతరాయంగా ఉదయం 8.30 గంటల నుండి రాత్రి 11గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యమైన అన్నంతోబాటు సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి, తాళింపు(కర్రీ)ని, మసాలవడ రుచికరంగా వడ్డిస్తున్న విషయం తెలిసిందే. రోజువారీగా తిరుమలకు లక్షమంది వరకు భక్తులు చేరుకుంటున్నా 80వేల మంది భక్తులు ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. అయితే ఒక లక్ష నుండి 1.40లక్షల మంది వరకు భక్తులు ప్రతిరోజూ అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నట్లు టిటిడి అధికారుల గణాంకాలు. ఈ నేపథ్యంలో దాతలు కూడా అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరివిగా విరాళాలం దిస్తున్నారు. ప్రస్తుతం 2వేల కోట్ల రూపాయలపైగానే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు నిధులు డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. దీని ద్వారా వచ్చే వడ్డీతోనే ప్రతిరోజూ తిరుమలలో భక్తులకు నాణ్యమైన రుచికరంగా, శుచిగా అన్నప్రసాదాలు అందిస్తుండటం విదితమే. గత ఆరునెలల్లో వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కూడా వంట సామాగ్రి, పాత్రలు, యంత్రాలను పాతవాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయించారు. ఇప్పటికే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రముఖ చెఫ్‌ల సూచనలు తీసుకుని అన్నప్రసాదాలను ఎంతో నాణ్యతగా తయారు చేయించి భక్తులకు అందిస్తున్నారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు అన్నప్రసాదాలను భక్తివిశ్వాసంతో స్వీకరిస్తున్నారు. కాగా 17వ శతాబ్దంలోనే నాందిపలికిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ఇప్పటి అవసరాలకు అనుగుణంగా రోజువారీగా 12 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. దాతలు కూడా రోజుకు రూ.44లక్షలు విరాళమిస్తే వారిపేరున అన్నప్రసాదాలు వడ్డిస్తున్న సౌలభ్యం ఉంది. ఉదయం అల్పాహారం 12లక్షలు, మధ్యాహ్నం, రాత్రి భోజనం రూ.32లక్షలు వ్యయం అవుతోంది.

# జూన్ 26 నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం



**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజుల పాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్ మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టా భిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారు కవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచు తారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషే కాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 26వ తేదీ మంగళవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వ తేదీ గురువారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారు కవచం ధరింపజేస్తారు. బంగారు కవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్ నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

# కపిలతీర్థంలో దివ్య చక్రస్నానం

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా చక్రస్నాన మహోత్సవంతో పరమపవిత్రం గా ముగిశాయి. కపిల తీర్థం ఆళ్వార్ తీర్థం వద్ద జరిగిన ఈ దివ్య ఘట్టాన్ని వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో వీక్షించి పుణ్యఫలాన్ని పొందారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవింద రాజస్వామి, చక్రత్తాళ్వార్ ఆల యం నుండి మంగళవాయిద్యాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య ఊరేగింపుగా బయలుదేరి కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి విచ్చేశారు. మార్గమధ్యంలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారికి ఘన స్వాగతం పలికారు.



# కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్‌గా కల్యాణవెంకన్న

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి జిల్లా నారాయణవనంలో పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు రాజమన్నార్ అలంకా రంలో కల్పవృక్ష వాహనంపై భక్తు లకు దివ్య దర్శనమిచ్చారు. దేవేరు లతో కలిసి కల్పవృక్ష వాహనంపై కొలువుదీరిన స్వామివారు సకల సంపదల ప్రదాతగా, భక్తుల మనో రథాలను నెరవేర్చే కల్పతరువుగా అనుగ్రహించారు. స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించిన భక్తు లు భక్తి పరవశంలో మునిగిపోయారు.


**డెట్స్ రికవరి ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో**
గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, సాయి బాబా వీధి,
నారాయణ భవన్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

**O.A No. 100/2024**

చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని సబ్-రూల్(2ఎ) తో చదవండి.

కెనరా బ్యాంక్ (ఇంతకుముందు సిండికేట్ బ్యాంక్), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు బ్రాంచ్ మేనేజర్, మెయిన్ బ్రాంచ్, సాతులూరు బ్రాంచ్, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా. ... దరఖాస్తుదారు

మరియు

మెస్సర్స్ రాజేశ్వరి డెయిరీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్నర్ కె. రాఘవ రావు మరియు ఇతరులు .. ప్రతివాదులు

టు,

ప్రతివాది నెంబు.6, 7 & 8

6. కె. ధన లక్ష్మి, భర్త: లేటు కె. రాఘవ రావు, హిందూ, వయస్సు 40 సంవత్సరాలు, R/o ఫ్లాట్ నెం.202, సాయి రామ్ రెసిడెన్సీ, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు-522601.
7. కె. సాయి గీతిక, తండ్రి: లేటు కె. రాఘవ రావు, C/o కె. ధన లక్ష్మి, హిందూ, వయస్సు 18 సంవత్సరాలు, R/o ఫ్లాట్ నెం.202, సాయి రామ్ రెసిడెన్సీ, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు-522601.
8. కె. కృష్ణ తేజ, తండ్రి: లేటు కె. రాఘవ రావు, హిందూ, హిందూ, వయస్సు 20 సంవత్సరాలు, R/o ఫ్లాట్ నెం.202, సాయి రామ్ రెసిడెన్సీ, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు-522601.

**పత్రికా ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

OA 100/2024 గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేదీ.09 జూలై, 2026 న లిస్ట్ చేయబడినది.

గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. (OA) క్రింద రూ. 38,11,791.82 పై ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి). చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:

(xi) సమన్లు అందిన ముప్పై రోజులలోపు, కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి;
(xii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(xiii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది;
(xiv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులను విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు;
(xv) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.

మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేదీ.09 జూలై, 2026 న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.

నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 29 మే 2026 న జారీచేయబడినది.

సమన్లు జారీ చేసిన అధీకృత అధికారి వారి సంతకం

వార్త

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

- జాకబ్ బ్రాడీ

# కల్తీ మద్యానికి ఏదీ కళ్లెం?

విషపూరిత మద్యం తాగి మహారాష్ట్రలోని పూణె, పింప్రిలో కనీసం 15 మంది మృతి చెందారు. కల్తీ మద్యం మరణాలు అప్పుడప్పుడు తెరమీదకొస్తున్నా యంటే అలాంటివి జరుగకుండా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందనే చెప్పుకోవాలి. మిథనాల్ కలిపిన మద్యం సేవించడం వల్లనే ఈ మరణాలు సంభ వించాయని ప్రభుత్వ అంచనాలున్నాయి. ఈ సంఘటన జరుగగానే ఎప్పటిలానే పోలీసు యంత్రాంగం అవన్నీ అనారోగ్య కారణాలేనని బుకాయించసాగారు. బాధితు లకు తీవ్ర తలనొప్పి, కడుపు నొప్పి, వికారం వంటి లక్ష ణాలతో పోలీసులు వాటిని కల్తీ మద్యం తాగిన పర్యావ సానంగా వారు చనిపోయారని ధృవీకరించక తప్పలేదు. పూణెలోని హడప్సర్, కాలేవడల్, చించివాడలోని పుగే వాడి, దాపోడి ప్రాంతాలలో మద్యం సేవించిన వారు మాత్రమే బలయ్యారు. సంఘటన జరుగగానే రాత్రికి రాత్రే పలు మద్యం దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ప్రాథమిక సమాచారం నుంచి యోగేష్ వాంఖేడ్ అనే వ్యక్తి ముంబై నుంచి అనుమతి లేని ఇథనాల్‌ను తెచ్చి కల్తీ మద్యం తయారు చేసి మార్కెట్‌కు తరలించారు. అదే ముప్పు తెచ్చిపెట్టింది. పూణెలో జరిగిన కల్తీ మరణాల సమాచారం దేశాన్ని కుదిపేసిన మరో విషాద సంఘటన జాబితాలో చేరిపోయింది. కల్తీ మద్యాన్ని విక్రయానికి తెచ్చిన పలువురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు. ఇలాంటి సంఘటనలు జరిగి చావుకు గురైన అన్ని సందర్భాల్లోనూ పోలీసుల హడా వుడి అంతా ఇంతా కాదు. మళ్లీ మామూలే. ప్రత్యేక దర్యాప్తులనే మాటలు వినిపిస్తాయి కానీ మళ్లీ అలాంటి కల్తీ మద్యం అమ్ముకుండా చర్యలేమీ తీసుకోరు. సాధార ణంగా బీరు, వైన్, విస్కీ, బ్రాందీ వంటి మద్యపాన పదార్థాల్లో ఇథనాల్ తప్పనిసరిగా ఉంటుంది. మద్యం తాగిన అనంతరం కిక్కు ఈ మత్తు మందే ప్రధాన కారణం. ఇథనాల్ రక్తంలో చేరి మెదడుపై ప్రభావం చూపుతుంది. ప్రధానంగా నాడీ వ్యవస్థ పని తీరును మందగించేలా చేస్తుంది పొరపా టున వాటి మోతాదులు ఎక్కువైతే మాట తడపడడం, తూలుతూ నడవడం వంటి అసాధారణ చర్యలు గమనిస్తాము. ఇథనాల్‌శాతం ఎక్కువుంటే మత్తు తీవ్రంగా ఉంటుంది. ఇథనాల్‌కు తోడుగా కొందరు మెథనాల్ కూడా కలుపుతారు. అదే ప్రాణాపాయ స్థితిలోకి తీసుకెళ్తుంది. తీవ్రమైన విష ప్రభావం తగిలితేనే మరణం సంభవిస్తుంది. దీని వలన మూత్ర పిండాలు, కాలేయం దెబ్బతింటాయి. అనుచిత లబ్ధి కోసమే కల్తీ మద్యాన్ని తయారుచేసి అమ్ముతుం టారు. చౌకగా దొరికే రసాయనాలు, నాసిరకం మూల పదార్థాలనుపయోగించి కల్తీ మద్యాన్ని అతి తక్కువ ధరకే తయారు చేయగలుగుతారు. వీటిని అమ్మితే ఎక్కువ లాభం కలుగుతుంది. ఇలాంటి మద్యాన్ని విక్రయించడం నేరమని తెలిసినప్పటికీ వారు లబ్ధికోసమే రిస్క్‌చేస్తారు. చట్టబద్ధంగా మద్యం తయారీలో పన్నులు లైసెన్సులు, నాణ్యత నియంత్రణ వంటి అంశాల వలన తయారీ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. లీటరు తయారీ ఖర్చుతగ్గించుకుని విక్రయ ధర పెంచుకునేందుకువీలున్న అక్రమ మద్యం తయారీలో లాభాలు ఎక్కువ గడించే అవకాశ ముంటుంది. మహారాష్ట్రలో చావులకు కారణ మైన అక్రమ మద్యం తయారీలో నిందితులు ఆన్‌లైన్‌లో మెథనాల్ సేకరించి దానిని దేశీయ మద్యంతో కలిపిన కారణంగానే ఎక్కువ మందిని బలితీసుకొంది. ఈ ఘట నలో మృతి చెందినవారు రోజువారీ కూలీలు,కార్మికులు, అల్పాదాయ వర్గాలే. నిజానికి పేదరికమే వారిని కల్తీ మద్యం వైపునకు దారిచూపింది. ముందుగా అక్రమ మద్యం తయారీ కేంద్రాలను గుర్తిస్తే కనీసం కొన్నైనా ప్రాణాలు నిలబెట్టగలవు. వీటికి సంబంధించిన సమా చారం ముందుగానే పలు నిఘాల ద్వారా పసికట్టగలిగితే కొన్ని ప్రాణాలైనా నిలబడతాయి. అక్రమ మద్యం గొలుసును పూర్తిగాధ్వంసం చేయగలిగే యంత్రాంగాన్నిఎక్సైజ్ శాఖ ఏర్పర్చుకోవాలి. మెథనాల్ వంటి రసాయనాల పంపిణీపై ఎప్పటికప్పుడు నిఘా పర్యవేక్షణ జరిగితేనే అక్రమ మద్యం ఆటకట్టవుతుంది. గతంలోనూ ఇలాంటి చర్యలు తీసుకుంటేనే మద్యరహిత సమాజాన్ని ఏర్పరచ గలమనే నమ్మకంతో ముందడుగు వేశారు. కల్తీ మద్యం చావులనేవి మానవ తప్పిదమే తప్పప్రకృతి వైపరీత్య మేమీ కాదు. కల్తీ మద్యం వల్ల జరిగే అనర్థాలు ప్రాణాంతకమని అవగాహన కల్పించడం ఎక్సైజ్ శాఖ నిఘా వలన మాత్రమే అక్రమ మద్యం మరణాలను ఆపవచ్చును.కానీ అక్రమార్జనకు అలవాటుపడి అక్రమ మద్యం తయారీని చూసీచూడనట్లు వదిలేయడం వలన కూడా జరిగేది అనర్థమే. ఎన్నిసార్లు ఎన్ని హితవచనాలు పలికినా కల్తీ మద్యం తయారీకి అలవాటు పడినవారు మళ్లీ మళ్లీ అదే దారిలో అక్రమ సరఫరా నెట్‌వర్క్‌లు ఏర్పాటు చేసేస్తున్నారు. గత 2004 నుంచి ఇంతవరకు చూస్తే దాదాపు 900మంది కల్తీ లిక్కర్‌కు బలయ్యారు. 2004లో ముంబయిలో 87మంది, 2008లో కర్ణాటక,తమిళనాడు సరిహద్దుల్లో 180 మందికిపైగా, 2009లో గుజరాత్ ఘటన 130 మంది మృతి చెందారు. కల్తీ మద్యం ఘటన 2019లో ఉత్తరప్రదేశ్, 2020లో పంజాబ్, 2015లో మల్వానీలో వరుసగా ఈ మూడు ఘటనల్లో వందేసి మంది చొప్పున అసువులు బాసారు. 2022లో రెండు ఉదంతాలు జరిగాయి. బీహార్‌లో 40 మంది, గుజరాత్‌లో 28 మందికిపైగా మరణించారు. 2024లో రిబిలో 65 మంది, 2025లో జరిగిన రెండు ఘటనలో అమృత్‌సర్‌లో 21 మందికిపైగా తాజాగా పూణే ఉదంతంలో 15 మంది మృతి చెందారు. ఇలాంటి మరణాలు మానవ సమాజాన్ని కృంగదీస్తాయి.

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.



జి.ముర్రే

జీవితానికి విశ్వాసం పునాదిలా ఉండాలి. విశ్వాసం లేకుండా ఏ పని చేసినా వ్యర్థమే.



ఖలీల్ జిబ్రాన్

## ప్రజావాక్కు

### సర్, కొంచెం జాగ్రత్త !

ఎన్నికల కమిషన్ మూడవ దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర రివ్యూ 'సర్'ని 16రాష్ట్రాలు,మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో త్వరలో మొదలు బెట్టబోతుంది. అందుకు తగ్గసన్నాహకాలు చేసుకుంటోంది.ఇందులో ఇరు తెలుగు రాష్ట్రాలుకూడా ఉన్నాయి. మొదటి రెండు దశల్లో దాదాపు 10శాతం మంది ఓటర్ల పేర్లు తొలగింపులు జరగ్గా ,వాటిపై నెలకొన్న సందేహాలు,వివాదాలపై ఎన్నికల కమిషన్ స్పష్టమైన దిద్దుబాట్లేవీ చేపట్టలేదు.ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు కూడా ఆ కమిషన్‌కి రాజ్యాంగపరంగా సర్ నిర్వహించే హక్కు, బాధ్యతలున్నట్లు ప్రకటించింది. తనకు లభించిన నైతిక మద్దతుతో ఈ ప్రక్రియ మూడోదశని ఎన్నికల కమిషన్ రెట్టించిన ఉత్సాహంతో చేపట్టనుంది. అప్పుడుకేవలం హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, లడఖ్ మాత్రమేఈప్రక్రియజరగనిప్రాంతాలుగా మిగిలిపోతాయి. అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోరాదు, అనర్హు లెవరూ దాన్ని పొందరాదు.

- డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### హెల్త్ కార్డులు ఎవరికోసం?

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వచ్చే జూన్ 2నహెల్త్ కార్డులు అందజేయనున్నామని ఈ మేరకు ఈనెల 31 వరకు ఉద్యోగులు తమ వివరాలను అప్లోడ్ చేయాలని ప్రకటన చేయడంతో రాష్ట్రంలోఉద్యోగఉపాధ్యాయులందరూ ఈవిధానంద్వారా తమకు హెల్త్ కార్డులు అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.డిఎలు పిఆర్‌సిలు అడిగితే హెల్త్ కార్డులు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చేతులు దులుపుకోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు కంగుతింటున్నారు. ఇది కాకుండా తమ మూలవేతనంలో 1.5 శాతం మినహాయించుకొని హెల్త్‌కార్డులు అందజస్తామనడంతో ఉపాధ్యాయ వర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.

- బోనగిరి దేవయ్య, హైదరాబాద్

### ఉద్యోగాల కోత

ఇప్పటివరకు ఇంజనీరింగ్ విద్య చదివిన వారందరూ అధిక జీతాలకు ఆశపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎగబడి దేశ విదేశాలలో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. కొందరికి ఉద్యోగాలు దొరకక ప్రయివేటు సంస్థలలోను చిన్నదో పెద్దదో ఎంతోకొంత జీతానికి పని చేస్తున్నారు. పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఈమధ్య తమ సీనియర్ ఉద్యోగులను వేలసంఖ్యలో తొలగిస్తున్నారు.

- ఎం. నాగరాజు, కరీంనగర్‌జిల్లా

### భూ ఆక్రమణలపై సీబీఐ విచారణ జరపాలి

మా పరిపాలన పారదర్శకం అంటూ ముఖ్యమంత్రి తరచూ అంటుంటారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే తాట తీస్తాను అంటాడు, జైలుకు పంపుతాం అంటాడు. ఇవి కేవలం ప్రకటనల వరకే పరిమితం అయిపోతున్నాయి. ఆచరణలో శూన్యం అని తేలిపోయింది.అటవీశాఖమంత్రి పవన్ కల్యాణ్ తిరుపతి జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూములను స్వాధీనం చేసుకున్నాము,కడప జిల్లాలో సజ్జల రామకృష్ణారెడ్డి ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకున్నాము. ఇంకా ఉంటే రిపోర్టు తయారు చేయండి అంతు చూస్తాను అని నాలుగు రోజులక్రితం అటవీ శాఖ ఉన్నతాధికారులతో అన్నాడు. మరి తిరుపతి జిల్లాలోనే 20 ఏళ్ళనుండి డీప్ ఫారెస్ట్ భూమిని కల్కి ఆక్రమించి అటవీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆశ్రమంలోకి విదేశీయులను రప్పించి చెక్క భజనలు చేస్తుంటే కనిపించటం లేదా? దొంగలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని, ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

టీచర్ ట్రైనింగ్ పొంది, ప్రభుత్వ టీచరుగా చేరడానికి డీఎస్సీ టెస్ట్‌లో మెరిట్ సాధించి,ప్రభుత్వంచే నియమించబడిన ఉపాధ్యాయులు,మరో రెండు ఏళ్లలో రిటైర్ అయ్యే సమయంలోగా రాష్ట్రాలు నిర్వహించే టెట్ లేదా కేంద్రం నిర్వహించే టెట్ విధిగా క్వాలిఫై అవ్వాలి. అలా క్వాలిఫై అవ్వడానికి రెండేళ్ల నుండిమూడేళ్ల గడువుగా సుప్రీంకోర్టు పెంచి తీర్పు ఇచ్చింది. కోర్టుతీర్పులను ప్రజాప్రభుత్వాలు తమ ఓటుబ్యాంకుకు అనుగుణంగా అమలు జరుపుతూ ఉన్నాయి. చూపు మందగించిన వాడికి కళ్లద్దాలు పనిచేస్తాయి, పూర్తిగా కళ్ళు లేని వాడికి గుడ్డివాడికి కళ్లద్దాలతో పనేముంది? రిటైర్ కాబోయే ముందు వ్యక్తికి టెట్‌తో పనే ఉంటుంది? ఇలాంటి నేపథ్యంలో రిటైర్మెంట్కు చేరువుగా ఉండి, ప్రమోషన్ కోసం ఎదురుచూసే సీనియర్ అభ్యర్థులు టెస్ట్ పాస్ అయితే వారికి ప్రమోషన్ కల్పించడం సముచితము అవుతుంది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### గ్రామాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి

గ్రామాలలో ప్రతి రంగానికి చెందిన పాలకవర్గం అధికారులు, కిందిస్థాయి సిబ్బంది విపత్కర, సాధారణ పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండడమే గాక వారికి కావలసిన సౌకర్యాలు అందుబాటులో ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతూ ప్రజలుమెరుగైన జీవితం గడపడానికి అవకాశాలు ఉంటాయి.

-ఎం. శివకుమార్, రంగారెడ్డి జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# పరీక్షలు జ్ఞాపకశక్తికి కొలమానాలా?

*రబీంద్రనాథ్ ఠాగూర్ పేర్కొన్నట్లు, 'సమాచారం అందించడం మాత్రమే విద్య కాదు, జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించేదే నిజమైన విద్య'. మన దేశానికి ఇప్పుడు కేవలం మార్కులు సాధించే యువత కాదు, సమస్యలను పరిష్కరించే, సమాజానికి దిశానిర్దేశం చేసే, ఆవిష్కరణలకు నాయకత్వం వహించే యువత అవసరం. పరీక్షల భయం నుంచి విద్యను విముక్తి చేయకుండా సృజనాత్మక భారతాన్ని నిర్మించడం సాధ్యంకాదు. విద్యార్థిని ఒక 'రోల్ నంబర్' గా కాకుండా, ఒక సంపూర్ణ వ్యక్తిత్వం గల మనిషిగా చూడ గలిగినప్పుడే నిజమైన పరీక్షా సంస్కరణలు ప్రారంభమవు తాయి. భవిష్యత్తును నిర్మించాల్సిన యువతను, గతాన్ని కంఠస్థం చేయించే పరీక్షలతో కొలవడం కొనసాగితే మనం మార్కులు సాధించిన తరాన్ని తయారు చేయగలుగుతాం గానీ, సమస్యలను పరిష్కరించే సమాజాన్ని నిర్మించలేం.*



ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్ర రావు

మూడు గంటల పరీక్షతో మూడు సంవత్సరాల విద్యను కొలవగలమా? అనే ప్రశ్న నేటి భారత విద్యావ్యవస్థ ముందున్న అత్యంత ప్రాధాన్యమైన చర్చాంశంగా మారింది. విద్యార్థి ప్రతిభనుఅంచనా వేయడంలో పరీక్షలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ప్రస్తుతం అమలవుతున్న పరీక్షా విధానం నిజంగా విద్యార్థి జ్ఞానాన్ని, సామర్థ్యాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని కొలుస్తుందా అనే ప్రశ్న అనివార్యంగా నిలుస్తోంది. విద్య అసలు ఉద్దేశ్యం వ్యక్తిలో ఆలోచనా శక్తి, విశ్లేషణాత్మక దృష్టి, సృజనాత్మకత, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడం. అయితే మన పరీక్షల వ్యవస్థ మాత్రం ఇప్పటికీ ప్రధానంగా జ్ఞాపకశక్తిని, కంఠస్థ సామర్థ్యాన్ని, మార్కుల సాధనను మాత్రమే కొలుస్తోంది. నేటి విద్యార్థి ఎంత అర్థం చేసుకున్నాడన్నది కంటే, పరీక్షలో ఎంత రాశాడన్నదే ఎక్కువ ప్రాధాన్యం పొందుతోంది. ఫలితంగా విద్య అనేది జ్ఞానాన్వేషణ ప్రక్రియగా కాకుండా మార్కుల పోటీగా మారిపోయింది. 'ఎన్ని మార్కులు వచ్చాయి?' అనే ప్రశ్న విద్యార్థి విలువను నిర్ణయించే ప్రధాన ప్రమాణంగా మారడం ఆందోళనకరం. పాఠ్యాంశాన్ని లోతుగా అర్థం చేసుకోవడం, విమర్శనాత్మకంగా ఆలోచించడం, కొత్త కోణాల్లో సమస్యలను విశ్లేషించడం వంటి అంశాలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. విద్యార్థులు విషయాన్ని నేర్చుకోవడానికంటే, పరీక్షలో ఎలా రాయాలో నేర్చుకోవడానికే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ప్రాచీన భారతీయ విద్యా విధానాన్ని పరిశీలిస్తే, పరీక్ష అనేది ఒక నిర్దిష్ట రోజున జరిగే కార్యక్రమం కాదు. అది విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని పరిశీలించే నిరంతర ప్రక్రియ. గురుకుల వ్యవస్థలో గురువు విద్యార్థిని కేవలం పాఠ్యాంశాల పరిజ్ఞానంతో కాకుండా, క్రమశిక్షణ, ప్రవర్తన, ఆలోచనా విధానం, సామాజిక బాధ్యత, జీవన నైపుణ్యాల ఆధారంగా అంచనా వేసేవారు. వాదోపవాదాలు, శాస్త్రార్థాలు అనుభవాధారిత అభ్యాసం విద్యలో అంతర్భాగాలుగా ఉండేవి. అయితే వలస పాలన కాలంలో ప్రవేశించిన మెకాలే విద్యా విధానం విద్యను ఉద్యోగోద్దేశ్య పరిపాలనా అవసరాలకు అనుగుణంగా మలిచింది. ఆ విధానంలో పరీక్షలు జ్ఞాన వికాసానికి కాకుండా ఉద్యోగుల ఎంపికకు సాధనాలుగా మారాయి. దురదృష్టవశాత్తూ, స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాల తర్వాత కూడా ఆ ప్రభావం మన పరీక్షా వ్యవస్థలో కొనసాగుతూనే ఉంది. స్వాతంత్ర్యం అనంతరం రాధాకృష్ణన్ కమిషన్, కోఠారి కమిషన్ వంటి పలు విద్యా సంస్కరణ కమిషన్లు పరీక్షల మార్పు అవసరాన్ని స్పష్టంగా ప్రస్తావించాయి. అనంతర జాతీయ విద్యా విధానాలు కూడా కంఠస్థ విద్యను తగ్గించి, అవగాహన ఆధారిత మూల్యాంకానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించాయి. అయినప్పటికీ అమలులో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. బిట్ బ్యాంకులు, గెస్ పేపర్లు, మోడల్ ఆన్సర్లు, మార్కుల పోటీ ఇప్పటికీ విద్యార్థి జీవితాన్ని ప్రభావితం చేస్తూనే వున్నాయి. ఈ పరిస్థితి కేవలం విద్యా ప్రమాణాలకే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతోంది. పరీక్షల భయం, ర్యాంకుల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, సామాజిక పోలికలుఅనేక మంది విద్యార్థులను ఆందోళన, నిరాశ, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. విద్యార్థిలో జిజ్ఞాసను, అన్వేషణాత్మక



దృష్టిని పెంపొందించాల్సిన విద్యా వ్యవస్థ, 'పరీక్ష' అనే పదమే భయానికి పర్యాయపదంగా మారే పరిస్థితిని సృష్టించడం బాధాకరం. ఇంకా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, అత్యుత్తమ మార్కులు సాధించిన అనేక మంది పట్టభద్రులు ఉద్యోగ రంగంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పుస్తక జ్ఞానం ఉన్నా, జీవన నైపుణ్యాలు లేని యువత పెరుగుతుండటం దేశ భవిష్యత్తుకు సవాలుగా మారుతోంది. భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా సంప్రదాయ పరీక్షా విధానాలపై పునరాలోచన ప్రారంభమైంది. ఫిన్లాండ్, అమెరికా, జర్మనీ, సింగపూర్ వంటి దేశాలు ఏడాది చివరలో నిర్వహించే మూడు గంటల పరీక్షల కంటే, విద్యార్థి అభ్యాస ప్రగతిని నిరంతరం పర్యవేక్షించే 'నిరంతర సమగ్ర మూల్యాంకన' పద్ధతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. అక్కడ పరీక్షలు విద్యార్థులను భయపెట్టే సాధనాలు కాకుండా, అభ్యాస ప్రక్రియను అర్థం చేసుకునే మూల్యాంకన పద్ధతులుగా మారుతున్నాయి. ఈ దేశాలు కేవలం జ్ఞాపకశక్తిని కాకుండా ప్రాజెక్టులు, పరిశోధన, ప్రజెంటేషన్లు, ప్రాక్టికల్ సమస్యల పరిష్కారం పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాలను అంచనా వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విద్యా మూల్యాంకన విధానాల్లో మార్పు అవసరాన్ని 'యునెస్కో', 'ఓఇసిడి' వంటి సంస్థలు పదేపదే నొక్కి చెబుతున్నాయి. కృత్రిమ మేధస్సు యుగంలో కేవలం సమాచారాన్ని గుర్తుంచుకోవడం విద్యార్థి ప్రతిభకు ప్రమాణం కాదని, దాని బదులుగా సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, నైతిక నిర్ణయ సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలను అంచనా వేయాల్సిన అవసరం ఉందని అవి సూచిస్తున్నాయి. సమాచారాన్ని కంఠస్థం చేయడం ఇక మానవ మేధస్సు ప్రత్యేకత కాదు. యంత్రాలు ఇప్పటికే మనిషికంటే వేగంగా సమాచారాన్ని సేకరించి విశ్లేషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో మనిషి విలువ అతను ఎంత గుర్తుంచుకున్నాడనే దానిలో కాదు, ఎంత కొత్తగా ఆలోచించగలడనే దానిలో ఉంటుంది. భారతదేశంలో కూడా మార్పు సంకేతాలు కనిపిస్తున్నాయి. 'ఐఐటి', 'ఐఎమ్'లు ప్రముఖ విశ్వవిద్యాలయాలు కేస్ స్టడీలు, ఓపెన్ బుక్ పరీక్షలు, సెమినార్లు, ప్రజెంటేషన్లు, ప్రాజెక్టు ఆధారిత మూల్యాంకనాన్ని ప్రోత్సహిస్తున్నాయి. జాతీయ విద్యా విధానం2020సామర్థ్య ఆధారిత మూల్యాంకనం వైపు అడుగులు వేస్తోంది. 'ఎన్‌సిఇఆర్‌టి' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పరాఖ్' సంస్థ కూడా పరీక్షా ప్రమాణాల్లో నాణ్యత, ఏకరూపత తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థి ఎంత గుర్తుంచుకున్నాడన్నదికంటే, ఎంత అర్థం చేసుకున్నాడు, ఎంత అన్వయించగలడు, ఎంత సృజనాత్మకంగా ఆలోచించగలడన్నదే భవిష్యత్ మూల్యాంకనానికి ప్రమాణం కావాలని చెబుతుంది. రబీంద్రనాథ్ ఠాగూర్ పేర్కొన్నట్లు, 'సమాచారం అందించడం మాత్రమే విద్య కాదు, జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించేదే నిజమైన విద్య'. మన దేశానికి ఇప్పుడు కేవలం మార్కులు సాధించే యువత కాదు, సమస్యలను పరిష్కరించే, సమాజానికి దిశానిర్దేశం చేసే, ఆవిష్కరణలకు నాయకత్వం వహించే యువత అవసరం. పరీక్షల భయం నుంచి విద్యను విముక్తి చేయకుండా సృజనాత్మక భారతాన్ని నిర్మించడం సాధ్యంకాదు. విద్యార్థిని ఒక 'రోల్ నంబర్' గా కాకుండా, ఒక సంపూర్ణ వ్యక్తిత్వం గల మనిషిగా చూడ గలిగినప్పుడే నిజమైన పరీక్షా సంస్కరణలు ప్రారంభమవు తాయి. భవిష్యత్తును నిర్మించాల్సిన యువతను, గతాన్ని కంఠస్థం చేయించే పరీక్షలతో కొలవడం కొనసాగితే మనం మార్కులు సాధించిన తరాన్ని తయారు చేయగలుగుతాం గానీ, సమస్యలను పరిష్కరించే సమాజాన్ని నిర్మించలేం. ●

(రచయిత: ప్రొఫెసర్, కృష్ణా విశ్వవిద్యాలయం)

# సంక్షోభం అంచుల్లోకి మన 'ఆర్థికం'

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచంలో బాగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటని, త్వరలో5 ట్రిలియన్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారుతుందనిప్రధాన మంత్రి నాయకత్వాన ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ఉంది.కేంద్ర ప్రభుత్వం చెప్పే ఆర్థికవ్యవస్థ దేశంలో ఎలాసాధ్యం కాదో అనేక మంది ఆర్థికవేత్తలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కొద్దినెలల క్రితంవరకు భారత ఆర్థిక అభివృద్ధి గురించి గొప్పలు చెబుతూవచ్చిన కేంద్రప్రభుత్వం, అకస్మాత్తుగా బంగారం కొనవద్దు, ఎరువుల వినియోగం తగ్గించాలి, పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలి, పబ్లిక్ రవాణాలో ప్రయాణం చేయాలి, సేంద్రీయ వ్యవసాయం చేయాలని ఎందుకు చెబుతున్నది. ఇలా చెప్పడం దేశ ఆర్థికవ్యవస్థ గుర్తించి చెప్పినది వాస్తవం కాదనే గదా! కేంద్ర ప్రభుత్వం మాటలు భారత ఆర్థికవ్యవస్థసంక్షోభానికి నిదర్శనం కాదా! నేడు భారతదేశ ఆర్థికవ్యవస్థ తీవ్రసంక్షోభంలో ఉంది అనడంలో ఎవ్వరికీ అనుమానం లేదు. అప్పులు చేయకుండా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మనుగడ సాగించలేకపోతున్నాయి. దేశ, విదేశీ అప్పులు నిత్యం పెరుగుతూ ఉన్నాయి. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుల పరంపర తీవ్రం అయింది. 195051లో భారతదేశ నికర అప్పు2,565.40 కోట్లు. 2014నాటికి దేశం అప్పు55 కోట్లు కాగా, 2026 సంవత్సరం నాటికి సుమారు 2,14,82,050 కోట్ల వరకు చేరుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 14.61 లక్షలరూపాయల అప్పు కేంద్ర ప్రభుత్వం చేసింది. గత12 సంవత్సరాల్లో చేసిన అప్పు1,59,82,050 లక్షలకోట్లు. దీన్ని గమనిసే కేంద్రం చేసిన అప్పు ఏమోతాదులో ఉంది అర్థం అవుతుంది. ఈ మొత్తం అప్పుల్లో విదేశీ అప్పులు 64 లక్షలకోట్లు. ఇది భారత జీడీపీలో 19.2 శాతంగా ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నివేదిక ప్రకారం అత్యధిక అప్పులు ఉన్న దేశాల స్థాయిలో భారతదేశం 7వ స్థానంలో ఉంది.



దేశ ఆదాయం గణనీయంగా పెరుగుతూఉంది. ఈ ఆదాయం సంవత్సరానికి 6లక్షల కోట్ల నుంచి 26లక్షలకోట్లకు పెరిగింది. దేశఆదాయం బాగా పెరుగుతున్నప్పుడు పెద్ద ఎత్తున అప్పులు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. తెచ్చిన అప్పులు ఏమిచేస్తున్నారు అనే సందేహం ప్రజలకు ఏర్పడుతున్నది. అప్పులుచేయడం,చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి,తిరిగి అప్పులు చేయడం ప్రభుత్వాల విధానంగా మారింది.గత కొన్ని సంవత్సరాలుగా అప్పులకు కేంద్రం చెల్లిస్తున్న వడ్డీల మొత్తం క్రమంగా పెరుగుతూ ఉన్నది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 8.02 లక్షలకోట్ల రూపాయలు చెల్లించగా, 2022-23 నాటికి10.79 లక్షల కోట్లకు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి12,76,338 కోట్లకువడ్డీల చెల్లింపులు చేరుకున్నాయి. అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో అమెరికా డాలరుకు సమానంగా 3.30 రూపాయలు ఉండేది. పౌండుకు సమానంగా ఉంది. ఆ తర్వాత రూపాయి విలువ తగ్గుతూ వచ్చింది. 1965 లో4.76 రూపాయలకు తగ్గి, 1991లో ఆ తగ్గుదల 25 రూపాయలకు చేరింది. 2013లోడాలర్‌కు 70 రూపాయలకు పడిపోయి, నేడు 96 రూపాయలకు దిగజారింది. రూపాయి విలువ పతనం కావడం వల్ల విదేశీ దిగుమతులకు చెల్లించాల్సిన మొత్తం గణనీయంగా పెరుగుతూ ఉంది. దేశ, విదేశీ అప్పులు పెరుగుతూ, చేసిన అప్పులకు లక్షల కోట్లు వడ్డీలు కట్టడం వల్ల దేశం అప్పుల పాలై, విదేశాల ఆధిపత్యం పెరిగింది. పాలకులు విదేశాలకు దాసోహం అంటున్నారు. ట్రంప్ సుంకాల బెదరింపుకి కేంద్రం లొంగిపోవడం అందుకు ఒకఉదాహరణ.రూపాయి విలువ పతనంతో నిత్యఅవసరాల వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ సామాన్యప్రజలను ఆర్థికసంక్షోభంలోకి నెట్టింది. కుటుంబ ఖర్చులకు అప్పులుచేయాల్సిన పరిస్థితి. ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికి నానా తంటాలుపడుతున్నారు. 2019-20లో కుటుంబాల అప్పులు7.5 లక్షలకోట్లు ఉంటే,2024-25 నాటికి15.7లక్షలకోట్లకుపెరిగాయి. దీన్ని గమనిస్తే దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభం ప్రజలను సంక్షోభంలోకి ఎలానెట్టిందో అర్థం అవుతుంది. దేశంలో ఏర్పడిన ఆర్థికసంక్షోభానికి,దేశం అప్పుల పాలుకావడానికి, రూపాయి విలువపతనం కావడానికి, ధరలు ఆకాశంవైపు చూడటానికి,పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పుల పాలవడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణం. ●

# మంటల్లో మాయమవుతున్న భూసారం

డా. మోటె చిరంజీవి

వ్యవసాయం పూర్తయిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే వరి, మొక్కజొన్న, పత్తి,ఇతర పంటల అవశేషాలను చాలా మంది రైతులు త్వరగా పొలం శుభ్రం చేసుకోవాలనే ఉద్దేశంతో కాల్చివేస్తుంటారు. అయితే ఈ పంట అవశేషాల దహనం తాత్కాలికంగా సులభమైన మార్గంలా కనిపించినా, దీర్ఘకాలంలో రైతులకు, భూమికి, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. భూసారం తగ్గిపోవడం పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో ఉండే సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశిస్తాయి. దీనివల్ల భూమి సారవంతత తగ్గి, దిగుబడులపై ప్రభావం పడుతుంది. పొలం ఆరోగ్యం దెబ్బతినడం అవశేషాల దహనం కారణంగా నేలలోని నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు గాలిలో కలిసిపోతాయి. దీంతో రైతులు అదనపు ఎరువులు వేయాల్సి రావడంతో ఖర్చు పెరుగుతుంది. ప్రస్తుతం రైతులు పంట కాలం పూర్తి అయి తదుపరి వచ్చే పంటను త్వరగా వేయడానికి రైతులు ఈ పద్ధతిని అనుసరిస్తున్నప్పటికీ, దీనివల్ల నేల సారం, పర్యావరణం, మానవ ఆరోగ్యం వ్యవసాయ ఉత్పాదకతపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయి. భారతదేశంలో పంట అవశేషాల దహనం సమస్య భారీ స్థాయిలో ఉంది. ప్రధానంగా వరి, గోధుమ, చెరకు పంటల అవశేషాలే ఎక్కువగా కాల్చబడుతున్నాయి. మొత్తం కాల్చే అవశేషాల్లో వరి అవశేషాల వాటా అత్యధికం. ప్రతి సంవత్సరం దేశంలో సుమారు 500-686 మిలియన్ టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతుండగా, అందులో సుమారు 90-135 మిలియన్ టన్నుల వరకు కాల్చబడుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఈ సీజన్‌లో 67 వేలకు పైగా పంట దహన ఘటనలు నమోదయ్యాయి. ఇందులో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలు ముందున్నాయి. తెలంగాణలో వరి, మొక్కజొన్న, పత్తి, చెరకు పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం అధికంగా ఉండటంతో ప్రతి సంవత్సరం భారీ మొత్తంలో పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. వివిధ పరిశోధనా సంస్థలు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 180-220 లక్షల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో వరి పంట అవశేషాలు అత్యధికంగా 90-110 లక్షల టన్నులు ఉండగా, మొక్కజొన్న పంట నుండి 35-45 లక్షల టన్నులు, పత్తి పంట నుండి 20-25 లక్షల టన్నులు,చెరకు పంట నుండి



పదిహేను నుంచి ఇరవై లక్షల టన్నుల అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. అదనంగా, పప్పుధాన్యాలు ఇతర పంటల ద్వారా మరో ఇరవై నుండి ఇరవై ఐదు లక్షల టన్నుల అవశేషాలు లభిస్తున్నాయి. వీటిలో వరి అవశేషాలే అత్యధికంగా ఉండి మొత్తం అవశేషాలలో దాదాపు నలభైఐదు నుంచి యాభై శాతం వాటాను కలిగి ఉంటాయి. తెలంగాణలో కూడా పంట అవశేషాల దహనం పెరుగుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ ఘటనలు పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. 2026 రబీ సీజన్‌లో తెలంగాణలో సుమారు 65.9 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఒక్క ఎకరానికి కనీసం 3 టన్నుల అవశేషాలు వస్తాయని లెక్కిస్తే, దాదాపు 1.97 కోట్ల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.దీని ఫలితంగా భూసారం తగ్గి, భవిష్యత్తులో ఎరువులపై ఆధారపడే పరిస్థితి పెరుగుతుంది. రైతు తక్షణం సమయం ఆదా చేసుకున్నా,దీర్ఘకాలంలో పెట్టుబడులు పెరిగే ప్రమాదం ఉంది. మరోవైపు, ఈ దహనం వల్ల వెలువడే పొగ వాయు కాలుష్యాన్ని పెంచుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో శ్వాసకోశ సమస్యలు, కంటి ఇబ్బందులు, చిన్న పిల్లల్లో, పెద్దలలో ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశముంది. పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న సమయంలో భూమిని, గాలిని కలుషితం చేసే ఈ విధానం కొనసాగడం ఆందోళనకరం. ఈ అవశేషాలు నీటిలో కూడా కలుస్తున్నాయి. దీని ద్వారా నీటి కాలుష్యం కూడా ఏర్పడుతుంది. ఇన్ని సమస్యలకు కారణమవుతున్న ఈ పంట అవశేషాలను కల్చడం సమంజసం కాదు. ఈ సమస్యకు రైతులను మాత్రమే బాధ్యులుగా చూడటం సరైంది కాదు. యంత్రాల కొరత, అవగాహనలోపం, అవశేషాల నిర్వహణకు సరైన ప్రత్యామ్నాయాల లేమి కూడా కారణాలే. ప్రభుత్వాలు సబ్సిడీలతో యంత్రాలను అందించడం, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, అవశేషాలను సేంద్రియ ఎరువులుగా మార్చే విధానాలను ప్రోత్సహించాలి. ఒకసారి మంటలు వ్యాపిస్తే పక్కనున్న పొలాలు, చెట్లు, విద్యుత్ తీగలు, పశువులకు ప్రమా దం కలిగే అవకాశం ఉంది. పంట అవశేషాలను కంపోస్ట్‌గా మార్చడం పశువుల మేతగా వినియోగించడం మల్చింగ్ విధానంలో నేలపై పరచడం బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం సుమారు 10-15 లక్షల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా. వీటిలో వరి పంట అవశేషాలు 6-8లక్షల టన్నులతో అత్యధికంగా ఉండగా,మొక్కజొన్న నుండి 2-3 లక్షల టన్నులు, పత్తి నుండి 1-2 లక్షల టన్నులు, ఇతర పంటల నుండి 0.5-1.0లక్షల టన్నుల అవశేషాలు లభిస్తున్నాయి. పంట అవ శేషాలను కాల్చడం తాత్కాలిక పరిష్కారం మాత్రమే. మంటల్లో మాయమవుతున్న భూసారం వల్ల భవిష్యత్ వ్యవసాయం,భూసారం,రైతుల ఆర్థికపరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించడం అవసరం. నేడు కాల్చిన అవశేషం రేపటి భూసారాన్ని దహనం చేసినట్టే అనే విషయాన్ని ప్రతి రైతు గుర్తించాలి. ●

6MN 5 PG-GNT_6MN 5 PG-GNT.qxd 6/1/2026 12:33 AM Page 1



## జర్నలిజంలో నాగేశ్వరరావుకు పీహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే31, ప్రభాతవార్త: ఏఎన్‌యు జర్నలిజం విభాగంలో నలుపు, తెలుపు నుంచి డిజిటల్ వరకు భారతీయ వార్తా పత్రికలలో ఫోటో జర్నలిజం పద్ధతులు అనే అంశంపై పరిశోధన చేసినందుకు నంబూరు నాగేశ్వరరావుకు వర్సిటీ పీహెచ్‌డి ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. నాగేశ్వరరావుకు పరిశోధన పర్యవేక్షకులుగా డాక్టర్ జె.మధుబాబు వ్యవహరించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావును విభాగాధిపతి డాక్టర్ జ్యోతిర్మయి, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## గోసంరక్షణ సమావేశం



గుంటూరు కల్చరల్,మే 31,ప్రభాతవార్త : స్థానిక నెహ్రూనగర్ 7వలైన్‌లోని గుంటూరు గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో గుంటూరు నెహ్రూనగర్ గోసంరక్షణ సంఘం అధ్యక్షులు షా మహావీర్ సాలేచ,ఉపాధ్యక్షులు షా శాంతిలాల్ చోప్రా,కార్యదర్శి షా భరత్‌కుమార్ ఆర్.సహ కార్యదర్శి షా రాజేష్‌కుమార్ బఫ్న,కోశాధికారి షా చంపాలాల్ భండారి,భగవాన్ మహావీర్ శ్రీకృష్ణ గోశాల అధ్యక్షులు వినోద్ కుమార్,ఉపాధ్యక్షులు దినేష్‌కుమార్ బాగ్రేచ,కార్యదర్శి రమేష్‌కుమార్,కోశాధికారి సురేష్‌కుమార్ కంకారీయా,సహ కోశాధికారి భికా రాంజీ మరియు సభ్యులు పాల్గొని గోశాలలో అనేక మార్పులు చేస్తూ గోవులకు మంచి సంరక్షణ అందిస్తామని ప్రతిన చేశారు.ఈ సమావేశంలో అనేక ప్రాంతాల నుండి సభ్యులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిశృతి మ్యూజిక్ అకాడమీ 39వ వార్షికోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్,మే 31,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై సాయిశృతి మ్యూజిక్ అకాడమీ ఆర్.ప్రేమ్ కుమార్




ఆధ్వర్యంలో 39వ వార్షికత్సోవ వేడుకలు వైభవంగా జరిగాయి.కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య,సంస్థ వారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం యువ కళాకారులచే నేత్రం,వయోలిన్,కీబోర్డు, తబల,డ్రమ్స్,వీణ,మృదంగంతోపాటు 12వివిధ రకాల వాయిద్యాలలో ఆర్.ప్రేమ్‌కుమార్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభతో కళాభిమానులను అలరించారు.కార్యక్రమాలను ఎస్.రామారావు పర్యవేక్షించారు.

## సామాజిక మహామ్మారిగా మారుతున్న పొగాకు వినియోగం




గుంటూరు కల్చరల్,మే 31,ప్రభాతవార్త : అంతకంతకు పెరిగిపోతున్న పొగాకు వినియోగంతో నవతరం నిర్వీర్యమవుతుందని దాంతో మానసిక,శారీరక అనారోగ్య సమస్యలెన్నో వారిని చుట్టుముడుతున్నాయని అవగాహన ఆరోగ్యసభ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు,సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆందోళన వెలిబుచ్చారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు డాక్టర్ పి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పొగాడు వినియోగం సామాజిక మహామ్మారిగా మారుతుందని,పొగాకు వాడకంతో చాలామంది నోటి,గొంతు,ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారన్నారు.మరోవైద్యులు డాక్టర్ ఏ.రవీంద్రకుమార్ మాట్లాడుతూ పొగాకు వాడకంతో ఏటా దేశవ్యాప్తంగా 13.5లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఈ.సిగరేట్ వినియోగం పెరగటం మరింత ఆందోళన చెందాల్సిన విషయమన్నారు.సాధారణ సిగరెట్లతో పోలిస్తే ఈ.సిగరెట్లు నాలుగురెట్లు ప్రమాదకరమన్నారు.కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక నాయకులు రామసేతు,సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం,సాంబశివరావు తదితరులు ప్రసంగించారు.

## అవగాహన...లో గుంటూరు కవి శేషేంద్రశర్మ వర్ధంతి కార్యక్రమం

గుంటూరు కల్చరల్,మే 31,ప్రభాతవార్త : ప్రముఖకవి,విమర్శకుడు,బహుభాషా కోవిదుడిగా తెలుగు భాషా సాహిత్యవనంలో సుమారు 6దశాబ్ధాలకు పైగా సాహిత్యసేవ చేసిన యుగకవి గుంటూరు శేషేంద్రశర్మ అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో కళాసౌధ అధ్యక్షుడు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ శేషేంద్రశర్మ గొప్ప ఆధునికుడు,ఆధునిక భావాలు పుణికిపుచ్చుకున్న భావకవి అని తెలుగు కవిత్వాన్ని సుసంపన్నం చేసి పలు ప్రపంచదేశాల్లో సైతం ప్రభావితం చేసిన సుకవుల్లో శేషేంద్రశర్మ ప్రముఖలన్నారు. రచయిత,కవి బండికల్లు జమదగ్ని మాట్లాడుతూ సాంప్రదాయ పాండిత్యాన్ని,ఆధునిక భావజాలాన్ని మేళవించిన అరుదైన కవి గుంటూరు శేషేంద్ర శర్మ అని ఆయన కలం నుండి జాలువారిన ప్రతి అక్షరం ఒక అగ్నికణం అన్నారు.కార్యక్రమంలో గాయకుడు రత్నాజీ,సాహిత్యవేత్త ప్రసాదరావు,సంస్థ సభ్యురాలు టి.వెంకాయమ్మ తదితరులు శేషేంద్రశర్మకు ఘనంగా నివాళులర్పించారు.



## చాపకింద నీరులాంటి షుగర్ వ్యాధి పట్ల జరభద్రం

గుంటూరు కల్చరల్,మే 31,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ జరిగింది.ఆరోగ్యసభకు ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ శ్రీహరికృష్ణ



ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధి చాలా ప్రమాదకరమని నిర్లక్ష్యం చేస్తే చాపకింద నీరులా మనకు తెలియకుండానే మన శరీరంలోని అన్ని అవయవాలు అనారోగ్యానికి గురిచేసే అవకాశం ఉందన్నారు.ఈ వ్యాధిని తొలిదశలో గుర్తించాలంటే 40సంవత్సరాలు పైబడినవారంతా సంవత్సరానికి ఒకసారి మధుమేహ పరీక్ష చేయించుకోవాలన్నారు.ఆరోగ్యసభలో అవగాహన సంస్థ సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం డాక్టర్ శ్రీహరికృష్ణను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభలో సీనియర్ వైద్యులు పి.సుబ్బారెడ్డి,అవగాహన సంస్థ సభ్యులు రవి మెడికల్ ఎస్.శంకరరావు,చంద్రమౌళి తదితరులు ప్రసంగించారు.

## అలరించిన రంజనీ రాధా గాత్ర కచేరి

గుంటూరు కల్చరల్,మే 31,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘ కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీత్యాగరాజ కళావేదికపై కుమారి రంజని రాధా,చెన్నై గాత్ర కచేరి వీనుల విందుగా సాగింది.వీరికి వయోలిన్‌పై మల్లాది సింధు రాజేశ్వరీ,విజయవాడ, మృదంగంపై మల్లాది శివానంద,విజయవాడ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.రంజనీ రాధా కచేరీ శంకరాభరణంలో



జాలరులు కురియగా అన్నమయ్యే కీర్తన ప్రారంభించి,శ్రీరంజనీ రాగంలో మారు బాల్కు కున్న,శ్రీత్యాగరాజ కీర్తనతో పాటు అనేక వాగ్గేయకార కీర్తనలు వీనుల విందుగా గానం చేసి సంగీతాభిమానులను అలరించారు.లేట్ జమ్మలమాదక బాలాత్రిపుర సుందరి జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యదర్శి తెలిపారు.ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ కళాకారులను ఘనంగా సత్కరించారు.

గుంటూరు వార్త



## పి.జి.ఆర్.ఎస్ అర్జీలకు అత్యంత ప్రాధాన్యత



గుంటూరు, మే 31 ప్రభాత వార్త ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ను ప్రాధాన్యతతో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ తెలిపారు. ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1100 ఏర్పాటు చేసి ఆర్జీల పరిస్థితి తెలుసుకునే ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు తమ దరఖాస్తులను పి.జి.ఆర్.ఎస్ తో పాటు మీకోసం వెబ్ సైట్ లో ఆన్ లైన్ లోను సమర్పించవచ్చని తెలిపారు. అర్జీల వివరాలు మీ కోసం వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ తో పాటు నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# కమిషనర్ ఆదేశాలు ధిక్కరించిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి

*- ఆ అధికారి శ్రీనివాస్ నిరక్ష్య వైఖరి పై కమిషనర్ ఆగ్రహం*

*- టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగానికి సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ*

*- ఫిర్యాదు పరిష్కారంలో జాప్యం చేస్తూ అక్రమణ దారుడితో మి లాఖత్ పై ఆరోపణలు*

*- ఆ అధికారి ఏరియా లో అన్ని అవినీతి ఆరోపణలే...?*

*- కమిషనర్ నిర్ణయంతో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల్లో మొదలైన వణుకు*




గుంటూరు కార్పొరేషన్, మే 31 (ప్రభాతవార్త) గుంటూరు నగరానికి కమిషనర్ ఐఏఎస్ అధికారి కే. మయూర్ అశోక్ ఆదేశాలనే ధిక్కరించిన టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీవో ) పై వేటుపడింది. ఆ అధికారికి కేటాయించిన ఏరియాలో ఫిర్యాదుల మీద ఫిర్యాదులు వస్తున్నా పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినా విధులలో నిరక్ష ్యం వహిస్తూ సాక్షాత్తు కమిషనర్ ఆదేశాలనే భేఖాతర్ చేసిన ఆ టౌన్ ప్లానింగ్ అధికారి కే శ్రీనివాస్ పై కమిషనర్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఏరియాలో అనధికారిక కట్టడాలు నిర్మాణం జరుగుతున్న పట్టించుకోకపోవడం, అధికారులను బురిడీ కొట్టించేలా రాజకీయ నాయకుల పేర్లతో సిఫార్సు చేస్తున్నారనే తప్పుడు సంకేతాలతో ఫిర్యాదులను చెత్తబుట్టలో పడేయటం వంటి కార్యకలాపాలు యదేచ్ఛగా కొనసాగిస్తూ పబ్బం గడుపుకుంటూ తన జేబులు నింపుకుంటున్నాడనే ఆరోపణలు కార్పొరేషన్ లో చర్చనీయాంశమైంది. అనధికారిక నిర్మాణాలు, అక్రమ కట్టడాలు యదేచ్ఛగా జరిగిపోతున్న తన కింద పనిచేసే సిబ్బందిని అటువైపు కన్నెత్తి చూడొద్దని... అది ఫలానా రాజకీయ నాయకుడు సిఫారసు చేశాడంటూ సాకులు చెబుతున్నట్టు కార్పొరేషన్ లో చర్చ మొదలైంది. ఇటువంటి ఘటనలపై కమిషనర్ కు ఫిర్యాదులు వస్తున్న పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు హెచ్చరికలు జారీ చేయడం కూడా జరిగిందని అధికార వర్గాలే చర్చించుకోవడం ఖి కోస మెరుపు ఖిఇదిలా ఉంటే ఆర్ అగ్రహారంలో డొంక పోరంబోకు భూమి ఆక్రమణకు గురైందని, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదుల మీద ఫిర్యాదులు వస్తున్న నిరక్ష ్యం వహించారని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. దీనిపై ఆ ఏరియా అధికారి అయిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కొత్త శ్రీనివాస్ ను కమిషనర్ వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పటం, కమిషనర్ అనే బురిడీ కొట్టించే విధానానికి రావడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్ అశోక్ తక్షణమే ఈ అధికారిని సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. అయితే ఇప్పటికే అతనిపై గుంటూరు కార్పొరేషన్ లో పలు వివాదాలకు సంబంధించిన కోర్టు కేసులు పెండింగ్లో ఉండటం, ఆ అధికారి బాధ్యతలను విస్మరించి విధులలో నిరక్ష ్యం వహించడంపై, అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని గ్రహించిన కమిషనర్ తక్షణమే టౌన్ ప్లానింగ్ అధికారి కొత్త శ్రీనివాస్ ను తన మాతృ సంస్థ అయిన టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిపార్ట్మెంట్ కు సరెండర్ చేయాలని సిటీ ప్లానర్ కు ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. అయితే ఆ అధికారి తన సరెండర్ ఉత్తర్వులను తీసుకోకుండా కార్పొరేషన్ నుంచి వెళ్లిపోయినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# నగరంలో మలేరియా రహిత లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- నగర కమిషనర్ కే. మయూర్ అశోక్**



గుంటూరు కార్పొరేషన్, మే 31 ( ప్రభాత వార్త ) : నగరంలో మలేరియా రహిత లక్ష ్య సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ పిలుపునిచ్చారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా జూన్ నెలను "యాంటీ మలేరియా మాసం – జూన్ 2026" గా నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన "మలేరియా నిర్మూలన వైపు – ఇప్పుడు మనం చేయగలం, తప్పక చేయాలి" (గ్స్తుఃు న్థి ల్ఫ్సుఃు: వ్ని జ్యా ధ్థి, జ్యా ల్ఫ్సు) అనే థీమ్‌కు అనుగుణంగా, నగరంలో మలేరియా రహిత లక్ష ్య సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దోమల ఉత్పత్తి స్థలాలను గుర్తించి నిర్మూలించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మరియు జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మలేరియాను పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. యాంటీ మలేరియా మాసం సందర్భంగా జూన్ నెలలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని వార్డులలో ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర కేసులను గుర్తిస్తామని, దోమల లార్వా నియంత్రణకు విస్తృతంగా యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపడతామని తెలిపారు. దోమల తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో క్రమపద్ధతిలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, నిల్వ నీటి కుంటలు మరియు బావుల్లో దోమల లార్వాలను నివారించేందుకు గంబూసియా చేపలను విడుదల చేస్తామని వెల్లడించారు. అలాగే ఇళ్ల పరిసరాల్లోని నీటి నిల్వలు, ఖాళీ డబ్బాలు, పాత టైర్లు, కూలర్లు తదితర దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. ప్రతి శుక్రవారం నగరవ్యాప్తంగా "డ్రై డే" పాటించడం ద్వారా నిల్వ నీటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంఘాలు మరియు కాలనీలలో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. నగర ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాలలో ఎక్కడా నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికైనా జ్వరం వచ్చిన వెంటనే నిరక్ష ్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని

# వృద్ధాశ్రమానికి ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్, కూలర్ అందజేసిన కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్



గుంటూరు, మే 31: ప్రభాతవార్త: సామాజిక బాధ్యతలో భాగంగా కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీబీఓఏ) అమరావతి రీజియన్ ఆధ్వర్యంలో నంబూరు సమీపంలోని లిటిల్ సిస్టర్స్ ఆఫ్ ది పూర్ వృద్ధాశ్రమానికి ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ మరియు వాటర్ కూలర్‌ను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఏఐబీఓసీ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ కె. రవికుమార్ మాట్లాడుతూ, సమాజంలోని వృద్ధులు, నిరుపేదలు, అనాథలు మరియు వెనుకబడిన వర్గాలకు సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లోని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో ఆనందాన్ని నింపవచ్చని ఆయన అన్నారు. వృద్ధుల ముఖాల్లో కనిపించిన సంతోషం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు.




మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి రీజియన్ ప్రతినిధులను ఆయన అభినందించారు.వృద్ధాశ్రమానికి అవసరమైన ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్, వాటర్ కూలర్‌ను అందజేసినందుకు లిటిల్ సిస్టర్స్ ఆఫ్ ది పూర్ సంస్థ ప్రతినిధులు కెనరా బ్యాంక్ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి రీజియన్ ప్రతినిధులు, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు మరియు వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘాలకు అన్ని విధాల అండగా ఉంటాం

గుంటూరు విద్య మే 31 ప్రభాతవార్త:ఆర్యవైశ్య సంఘాలకు అన్ని విధాల అండగా ఉండి, వారి అభివృద్ధికి సహకరిస్తామని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం వికాస్ నగర్ లో ఇ.వి.వి యువ కళావాహిని, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఇ.వి.వి యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. మురళి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సేవాతత్పరత కు ప్రతీకలు గా, సమాజసేవ లో అగ్ర గాములు గా ఆర్య వైశ్యులు వెలుగొందాలన్నారు. సమాజ హితం కోసం ఆర్య వైశ్య సంఘాలు మరింత తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కందే రాజేష్ మాట్లాడుతూ.. సమాజాభివృద్ధి కోసం తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్య సంఘాల నాయకులు కందే కాంతారావు, నాగేందర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విజయంలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఇ.వి.వి యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాజకీయంగా తాడిశెట్టి మురళి మరిన్ని అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన తాడిశెట్టి మురళీమోహన్ ఘనంగా సత్కరించి, జ్ఞాపిక ను అంద చేసారు.అనంతరం తాడిశెట్టి మురళీమోహన్ చేతుల మీదగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత పుల్లం శెట్టి ఉదయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘాల నాయకులు కాంతారావు నాగేందర్, మనోజ్ కుమార్, కిట్టు, అశోక్, కిరణ్, అనిల్, సందీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## భూములు ఇచ్చిన రైతులకు పరిహారపు నిధులు విడుదల

**- గుంటూరు ఛానల్ విస్తరణకు భూములు ఇచ్చిన రైతుల ఖాతాల్లో జమ**

**- 7 గ్రామాల రైతులకు రెండో దఫా చెల్లింపుగా రూ.17.58 కోట్ల విడుదల**

**- తొలి దఫా పరిహారంగా ఇప్పటికే రూ.10.54 కోట్లతో వెరసి రూ. 28.12 కోట్లు చెల్లింపు**

**- సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుకి పెమ్మసాని కృతజ్ఞతలు**

గుంటూరు మే 31 ప్రభాత వార్త ప్రతినిధి : గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ పనులకుగానూ రాష్ట్ర నిధులు కేటాయింపులు,



రైతులను సమన్వయ పరుస్తూ భూముల సేకరణతో పాటు భూ పరిహారపు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయించడంలోనూ కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన మార్క్ పరిపాలనను చూపిస్తున్నారు. రైతులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రెండో దఫా నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయించారు.గుంటూరు ఛానల్ విస్తరణ పనుల కోసం భూసేకరణకు సహకరించిన 7 గ్రామాల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రెండో దఫా పరిహారపు నిధులను విడుదల చేసింది. ఎనమదల, ప్రత్తిపాడు, గారపాడు, కొండేపాడు, మల్లాయపాలెం, జీజీ పాలెం, రావిపాడు గ్రామాల రైతుల బ్యాంకు ఖాతాలకు మరో రూ.17.58 కోట్ల పరిహారం జమ అయ్యాయని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు.గతంలో విడుదల చేసిన రూ.10.54 కోట్లతో కలిపి ఇప్పటివరకు రూ.28.12 కోట్ల పరిహారం రైతులకు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు డా. పెమ్మసాని కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేషన్‌కు ఇరువురు ఏసీపీలు..

**- ముగ్గురు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను కేటాయించాలని కమిషనర్ లేఖ...**

గుంటూరు కార్పొరేషన్, మే 31 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగానికి కొత్తగా ఇరువురు ఏసీబీ అధికారులు, ముగ్గురు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను కేటాయించాలని ప్రభుత్వానికి నగర కమిషనర్ కే మయూర్ అశోక్ లేఖ రాసినట్టు సమాచారం. కార్పొరేషన్ లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఆ అధికారుల కొరత ఉన్నట్టు ఆ లేఖలో పేర్కొన్నాడు. ఈ విషయమై ఇప్పటికే కమిషనర్ కే మయూర్ అశోక్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఉన్నత స్థాయి అధికారులు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఈ విషయమై చర్చించడం కూడా జరిగిందని, మరి కొద్ది రోజుల్లో అధికారులను కేటాయించటం జరుగుతుందని సమాచారం.

# బీమా నాయక్‌కు ఘన సన్మానం



**విజయపురిసౌత్, మే 31 ప్రభాతవార్త**

ఆలిండియా బంజారా సేవాసంఘ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ బీమా నాయక్‌ను ఘనంగా సన్మానించారు. జనజాతీయ గరిమా ఉత్సవ్ సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో టీసీఆర్ టీఎం మిషన్ డైరెక్టర్ రాణి మంద చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది. బంజారా, లంబాడీ సమాజం అభివృద్ధి, గిరిజనుల హక్కుల పరిరక్షణ, విద్యా ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా రమావత్ బీమానాయక్‌ను గ్రామస్థులు అభినందించారు.

# లోకేష్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే, జగన్ కొత్త కట్టుకథలు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 31, ప్రభాతవార్త**



కూటమిప్రభుత్వంలో, టీడీపీలో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్న మంత్రి నారా లోకేశ్‌ను రాజకీయంగా ఎదుర్కోవడం అసాధ్యమని తెలిసే.. జగన్, వైసీపీనేతలు డీఎస్సీలో అక్రమాలంటూ కొత్త కట్టుకథలు మొదలుపెట్టారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ ఐదేళ్లలో సాధించలేని నిరుద్యోగుల దశాబ్దాల కలను, లోకేశ్ కేవలం 150 రోజుల్లో నిజం చేశారు. 16,347 పోస్టుల భర్తీతో ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాల్లో శాశ్వత వెలుగులు నింపారు. తనవల్ల కాని ఇలాంటి అసాధ్యాలను మంత్రి లోకేశ్ ఆచరణ సాధ్యం చేస్తూ, ప్రజల మనసులు గెలుస్తున్నాడన్న అక్కసు, భరించలేని ఈర్ష్య, అసూయతోనే జగన్ డీఎస్సీలో అక్రమాలంటూ గగ్గోలు పెడుతున్నారన్నారు. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు పగటి కల వచ్చిందా? లేక ఆయనకు మాత్రమే కనిపించే ఆత్మలేమైనా చెప్పాయా? డీఎస్సీకి సన్నద్ధులై, మోసపోయిన అభ్యర్థులెవరైనా ఆయన్ని కలిసి తగిన సాక్ష్యాధారాలిచ్చి, తమకు అన్యాయం జరిగిందని చెప్పారా? ఏ ఆధారాలతో జగన్.. వైసీపీ నేతలు డీఎస్సీలో అక్రమాలని విషప్రచారం చేస్తున్నారు? వారివద్ద ప్రభుత్వం తప్పుచేసినట్టు సరైన ఆధారాలుంటే, న్యాయస్థానాలను ఆశ్రయించైనా నిరుద్యోగులకు న్యాయం చేయవచ్చు కదా! జగన్ విధానం మొదటినుంచీ అదే. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లపై బురదజల్లడం.. తప్పించుకు తిరగడం. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై, ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలపై మాట్లాడే ధైర్యం లేని జగన్.. అబద్ధాలు, అసత్యాలతో అడ్డగోలు విమర్శలతో ప్రజల్లో పరపతి పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు.33 శాతం రిజర్వేషన్ల నిర్ణయంతో లోకేశ్ "రియల్ హీరో" అయ్యాడు కేంద్రప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేసినా, చేయకపోయినా పార్టీలో, పదవుల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామన్న మంత్రి లోకేశ్ నిర్ణయంపై నారీమణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.మహానాడు వేదికపై ప్రకటించిన అనూహ్య నిర్ణయంతో లోకేశ్ మహిళల రియల్ హీరో అయ్యాడు.వెలకట్టలేని, ఎప్పటికీ తరిగిపోని మహిళాభిమానంతో ఆయన తిరుగులేని భావినాయకుడు కానున్నారు. మగువల మనసెరిగి, వారి ప్రేమాభిమానాలు పొందేలా వ్యవహరిస్తున్న లోకేశ్ ఆలోచనావిధానంతో పోలిస్తే.. ఆస్తికోసం తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్ ఎందుకు పనికొస్తాడంటూ అక్కచెల్లెళ్లు వైసీపీ అధినేతపై దుమ్మెత్తిపోస్తున్నారు. నా అక్కచెల్లెళ్లు అంటూ నమ్మించి నట్టేటముంచాడని శాపనార్థాలు పెడుతున్నారు." అని పుల్లారావు పేర్కొన్నారు.

## సిఎం సహాయ నిధి కింద రూ.2,86,342 విలువైన చెక్కుల పంపిణీ




**చిలకలూరిపేట, మే 31, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో నియోజకవర్గంలోని బొప్పూడి, గోపాలవారిపాలెం, కట్టుబడివారిపాలెం, కావూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.2,86,342 విలువైన చెక్కులను చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జవ్వాజి మదన్ గారి చేతుల మీదుగా ప్రత్తిపాటి వారి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధిని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బడుగు జాకబ్ రాజు, కో క్లస్టర్ గద్దె పున్నయ్య చౌదరి, చెన్నంశెట్టి సాంబశివరావు, సాగర్ బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రతినిధులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పోక్సో కేసులో నిందితుడికి

# 3 ఏళ్ల విశాఖ స్పెషల్ హోమ్‌కు తరలింపు

**చిలకలూరిపేట, మే31, ప్రభాతవార్త**



చిలకలూరిపేట:2022లో పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఐదేళ్ల బాలికపై పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల శిక్ష విధించింది. ఈ శిక్షా కాలాన్ని అనుభవించేందుకు నిందితుడిని విశాఖపట్నంలోని స్పెషల్ హోమ్‌కు పంపాలని గుంటూరు జువైనల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఓ మహిళ తన 5 ఏళ్ల కుమార్తెను అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లిన సమయంలో ఈ ఘోరం జరిగింది. బాలిక రోడ్డుపై ఆడుకుంటుండగా, నిందితుడు ఆమెను పక్కనే ఉన్న నిర్మాణంలో ఉన్న ఇంట్లోకి తీసుకెళ్లి వేధించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి రూరల్ ఎస్సై వి. బాలకృష్ణ కేసు నమోదు చేయగా, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ యు. రవిచంద్ర దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలువుతున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ ఈ కేసులో సత్ఫలితాలను ఇచ్చింది. నరసరావుపేట డిఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో, చిలకలూరి రూరల్ సీఐ బి. సుబ్బనాయుడు బృందం కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎస్. సుకుమార్ గారు కేసు నిరూపణలో కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీ దత్త వైద్యశాలలో 60 ఏళ్ల మహిళలకు అరుదైన శస్త్ర చికిత్స

**నరసరావుపేట, మే 31 ప్రభాతవార్త**

దేవి భాయ్ అనే 60 ఏళ్ల మహిళ తీవ్రమైన ఆయాసం మరియు అధిక చెమటలతో నరసరావుపేటలోని ఒక ఆసుపత్రికి తీసుకు రాబడింది. ఆ సమయంలో ఆక్సిజన్ శాచురేషన్ 60 ఉండటంతో, నిపుణులైన చికిత్స మరియు నిర్వహణ కోసం ఆమెను నరసరావుపేటలోని శ్రీ దత్తా ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ రోగిని పరీక్షించి, ఆక్సిజన్ శాచురేషన్‌లో తీవ్రమైన తగ్గుదల గమనించి, శ్వాస తీసుకోవడంలో అసౌకర్యాన్ని తగ్గించడానికి రోగికి వెంటిలేటర్‌ను అమర్చారు. ఈ వైద్య చికిత్స కు సంబంధించిన వివరాలను డాక్టర్ కృష్ణ కాంత్ వైద్య శాలలోతెలియజేశారు. పరీక్షల లో గుండెకు రక్త సరఫరా తగ్గినట్లు రుజువైంది. రోగి పరిస్థితి నిలకడగా మారిన తర్వాత, ఆమెకు యాంజియోగ్రామ్ చేయగా, కుడి కరోనరీ ఆర్టరీలో 80 బ్లాక్ ఉన్నట్లు వెల్లడైంది. రక్తనాళానికి సీటి స్కాన్, అంటే ఓసిటి స్కాన్ చేయాలని దాని మార్గదర్శకత్వంలోబయోరీసార్బబుల్ స్కాఫోల్డ్‌ను అమర్చాలని నిర్ణయించారు . ఈ స్కాఫోల్డ్ అంటే స్టెంట్, 2 నుండి 3 సంవత్సరాల వ్యవధిలో కరిగిపోతుంది. ఆ తర్వాత రక్తనాళంలో 90 ఎటువంటి స్టెంట్ అవశేషం ఉండదు. ఏఐ ఆధారిత ఓసిటి స్కానింగ్ సిస్టమ్ మార్గ దర్శకత్వంలో ఇది విజయవంతంగా నిర్వహించ బడింది. దీని సహాయంతోనే బి ఆర్ ఎస్ స్టెంట్ విజయవంతంగా అమర్చబడింది. రక్త నాళాల ఓసిటి స్కాన్ సహాయంతో రక్త నాళాల గోడలలో ఏర్పడే పగుళ్లు, స్టెంట్ తీగ ల వ్యాకోచం సరిగా జరిగిందా లేదా అన్నది స్పష్టంగా గుర్తించడంలో ఓసిటి అత్యంత స్పష్టతను అందిస్తుంది; తద్వారా స్టెంట్ ఫలితాలు మెరుగుపడతాయి. ఈ కేసు లో స్టెంట్ తీగలు కొన్ని సరిగాతెరుచుకోకపోవడం ఓ సి టి ఇమేజింగ్ సహాయంతో గుర్తించి, దానిని తదనుగుణంగా సరిచేయడం జరిగింది. ఒకవేళ మనం ఇదే కేసును ఓ సి టి లేకుండా నిర్వహించి ఉంటే ఈ విషయాన్ని గుర్తించలేక తద్వారా దీర్ఘ కాల వ్యవధిలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. ప్రపంచ స్థాయి ఏ ఐ



(కృత్రిమ మేధ) ఆధారిత రక్త నాళాల ఓ సి టి స్కాన్ సిస్టం ఆంధ్ర ప్రదేశ్ లో మొట్ట మొదటిగా నరసరావుపేట లోని శ్రీ దత్త హాస్పిటల్ లో ఏర్పాటు చేయడం పలనాటి ప్రాంతానికి గర్వకారణమని ఈ సౌకర్యం హైదరాబాద్, బెంగళూరు వంటి మహానగరాలలోనే అందుబాటు లో ఉంటుందని డాక్టర్ కృష్ణకాంత్ తెలియజేశారు. ఓ సి టి ఆధారిత బి వి ఎస్ (కరిగిపోయే) స్టెంట్ అమరిక గుంటూరు జిల్లాలో మొట్ట మొదటి సారి జరిగిందని విలేకరుల సమావేశంలో డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే కొత్త జబ్బులు తెచ్చుకున్నట్టే !

## - వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, మే 31 ప్రభాతవార్త**

ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రోగులు జబ్బులు తగ్గించుకు నేందుకు వచ్చినట్టుగా లేదని కొత్తగా జబ్బులుతెచ్చుకోడానికి వస్తున్నట్టు ఉందని వైసీపీ పల్నాడు జిల్లా ర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూటమి ప్రభుత్వ పనితీరును తీవ్రస్థాయిలో విమర్శించారు. గుడ్ మార్నింగ్ నరసరావు పేట కార్యక్రమంలో భాగంగా ఆదివారం వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలోని 23వ వార్డు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పర్యటించారు.అక్కడి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించన అనంతరం డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. ఆరు నెలలు అయినా డ్రైనేజీలు తీయడం లేదని ఇక్కడి ప్రజలు గగ్గోలు పెడుతున్న, మున్సిపల్ యంత్రాంగం నిద్రావస్థలో జోగుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో పల్నాడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పేషెంట్లు బాత్రూంకి వెళ్లడానికి, పళ్ళాలు కడుక్కోవడానికి, పేషంట్ల తరఫున వచ్చిన వారి బంధువులకు తాగడానికి కూడా నీరు లేక చాలా దయనీయంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న పేషెంట్లు ఒక చేత్తో డ్రైన్ పట్టుకొని మరొక చేత్తో చెంబు పట్టుకుని బయటికి బాత్రూంకి వెళ్లాల్సిన దయనీయమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రి పై ఫ్లోర్లో ఒకే ఒక బాత్రూం ఉన్నదని ఈ బాత్ రూమ్ ని పురుషులు మరియు స్త్రీలు ఇద్దరు వాడుకోవాలని, ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. టాయిలెట్లను క్లీన్ చేయకపోవడంతో టాయిలెట్ లోని లెట్రిన్ బయటికి వచ్చి ఆస్పత్రి మొత్తం కంపు కొడుతూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి లక్షల రూపాయల నిధులు ఉన్న కనీస సౌకర్యాలు కూడా



కల్పించకుండా అధికార యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హాస్పిటల్ లో ట్యాంక్ లో ఫంగస్ పేరుకుపోయి ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అరవింద బాబు మీద తమకు నమ్మకం లేదని, జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రభుత్వాసుపత్రిని సందర్శించి ఇక్కడ సౌకర్యాలను మెరుగు పరచాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసభ్య ప్రవర్తన...చట్టరీత్యా నేరం

**నరసరావుపేట క్రైమ్, మే 31 ప్రభాతవార్త**

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలమేరకు, మహిళా,శిశు భద్రత విభాగం ఐజీపీ బి.రాజకుమారి, పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు సూచనల మేరకు ఆదివారం నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆపరేషన్ పరివర్తన సదన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైంగిక నేరాలకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలు, బాధితులపై నేరాల ప్రభావం, సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసం, కోప నియంత్రణ, నైతిక విలువలు, చట్టాలను గౌరవించే జీవన విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మానసిక వైద్యులు, న్యాయ నిపుణులు మరియు పోలీసు అధికారులు పాల్గొని విలువైన సూచనలు, సలహాలు అందించారు. ప్రతి వ్యక్తి మహిళలు మరియు చిన్నారుల గౌరవం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆపరేషన్ పరివర్తన సదన్" కార్యక్రమం ద్వారా నేరస్తులలో సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించి, వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో శాంతి, భద్రత, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎస్.ఓ.ఎస్. (సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్) నమోదైన వ్యక్తులతో సమావేశం ఏర్పాటు చేసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు ప్రత్యేకంగా మాట్లాడారు. గతంలో బాలురు, బాలికలు కలిసి స్వేచ్ఛగా ఆడుకునే వాతావరణం ఉండేదని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల భద్రతపై ప్రతి కుటుంబం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. లైంగిక నేరాలకు సంబంధించి అరెస్టుల అనంతరం 60 రోజుల లోపు చార్జిషీట్లు దాఖలు చేసి, 90 రోజుల లోపు విచారణ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రస్తుతం రౌడీషీట్లు కాకుండా ఎస్.ఓ.ఎస్.షీట్లు మాత్రమే ఉన్నాయని, భవిష్యత్తులో మళ్లీ నేరాలకు పాల్పడితే రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు. ఒకరికి పడిన శిక్ష సమాజంలోని ఇతరులకు హెచ్చరికగా, మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరిలో సానుకూల పరివర్తన రావాలని, మీలో వచ్చే మార్పు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో హాజరు అయిన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట సీనియర్ న్యాయవాది నజీమా, డాక్టర్ సుస్మిత(సైక్రియాటిస్ట్), అర్.వి.ఆర్ కాలేజీ లెక్చరర్ రాజ్యలక్ష్మి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుభాషిని, ఒకటవ పట్టణ సీఐ షేక్.టీ.ఫిరోజ్, రూరల్ సీఐ సుబ్బారావు, దాచేపల్లి సీఐ రాజేష్, ఎస్సైలు అరుణ రెడ్డి, ఆర్ యస్నా, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# చిన్నారి క్రీడాకారులకు పోషకాహారం పంపిణీ




**నరసరావుపేట టౌన్, మే 31 ప్రభాతవార్త**

స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని, పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులతో ముచ్చటించి, క్రీడల ప్రాధాన్యతను వివరించారు. క్రీడాకారులకు శారీరక దృఢత్వంతో పాటు సమతుల్యమైన పోషకాహారం అవసరమని అన్నారు. యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో నరసరావుపేట పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. స్టేడియం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు,క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**నరసరావుపేట, మే 31 ప్రభాతవార్త**

మండలంలోనికోటప్పకొండలో అచల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నేటి నుండి ఐదు రోజుల పాటు జరగనున్నాయి. రాష్ట్ర స్థాయి యువజన విద్యా సైద్యాంతిక సాంస్కృతిక శిక్షణ తరగతులను విజవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, సిపిఐ యువజన సమైఖ్య నాయకులకు సూచించారు. కోటప్పకొండలోని సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యువజన సమైక్య శిక్షణ తరగతుల ఏర్పాట్లను ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ఆదివారం సిపిఐ, యువజన సమైక్య నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబుమాట్లాడుతూ అందరికి విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం, నిరుద్యోగ యువత హక్కుల కోసం యువత కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయి యువజన, విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక, సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 500 మంది యువత కోటప్పకొండకు రావటం శుభ పరిణామం అని అన్నారు. నేటి యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ సీనియర్ నాయకులు వై. చెంచయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్, సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్. హుస్సేన్, మాజీ విద్యార్థి నాయకులు ప్రతాప్, వరదయ్య, రాయల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట టౌన్, మే 31 ప్రభాతవార్త**

పల్నాడు జిల్లా టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి.ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్టానిక చిలకలూరిపేట రోడ్డులో గల అమ్మనాన్నల ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్రఅధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు, అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫారూఖ్ బాబు మాట్లాడుతూ తమ హీరో కృష్ణ తమనుంచి దూరమై 4ఏళ్ళు అవుతున్న నేటికి మా మనస్సులో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. కార్యక్రమంలో కృష్ణ అభిమానులు పత్తికొండ వెంకటరావు, బి.కొండలరావు, పద్మాలయవేణు, లింగంగుంట్ల



రాములు, షేక్.నబీబాజీ, ఎన్.గోపికృష్ణ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ, మన్నేపల్లి శ్రీనివాసరావు, ఎన్.జయకృష్ణ, షేక్.మీరావలి, డప్పు చంద్రశేఖర్, కుక్కల పౌలు, సాగర్, కె.రమేష్, ప్రిన్స్ బాషా, బాలస్వామి, ఆశ్రమనిర్వాహకులు పాల్గొన్నారు.

gnt 7:gnt 7.qxd 6/1/2026 12:10 AM Page 1



# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**నాగులుప్పలపాడు, మే 31, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్‌లో ఓల్టేజి సమస్యల పరిష్కారానికి 63కేవీఏ, సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి లోఓల్టేజి సమస్య లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ శాఖ నాగులుప్పలపాడు అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎస్.సత్య నారాయణ తెలిపారు. నాగులుప్పలపాడు మండలంలోని ఓబన్నపాలెం అనే గ్రామంలో విద్యుత్ ఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం ఆదివారం 63కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని ఓబన్నపాలెం, చేకూరపాడు, ముప్పాళ్ల, పోతవరం, ఎస్సీ కాలనీ, నాగులుప్పలపాడు, మాచవరం తదితర గ్రామాలలో ప్రజలు లోఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడే వారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 63 కేవీఏ, సింగిల్ ఫేస్ ట్రాన్స్ పార్మర్లను ఏర్పాటు చేసి విముక్తి కలిగించినట్లు ఆయన తెలిపారు. లో ఓల్టేజి సమస్యల పరిష్కారానికి నూతన ట్రాన్స్ పార్మర్లను ఏర్పాటు చేసిన ఏఈ సత్యనారాయణను విద్యుత్ శాఖ సిబ్బందికి ఆయా ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నాగులుప్పలపాడు మండల పరిధిలో లోఓల్టేజి ఉన్న ప్రాంతాలను గుర్తించి కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాల విజయానికి కృతజ్ఞతలు



**కనిగిరి, మే31, ప్రభాతవార్త**

యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(యుటీఎఫ్) కనిగిరి డివిజన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పదో తరగతి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి యుటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ బోయళ్ల మల్లిఖార్జున ఆదివారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మార్కాపురం జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు, డిప్యూటీ డీఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ మోడల్ స్కూల్, ట్రైబల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యక్రమ నిర్వహణఖు సహకరించిన ముఖ్య దాత మాదాల శ్యాం ప్రసాద్ దాతలు వ్రజ సింగారెడ్డి, శేషారెడ్డి, పి.వైదేహి, పి.నాగేశ్వరరావు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, ఆరు మండలాల యూటీఎఫ్ బాధ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహ కార్యక్రమ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అందరి సహకారం లభించడం సంతోషకరమని బోయళ్ల మల్లిఖార్జున పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధి కోసం యూటీఎఫ్ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.

## రేణుక యల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

### - దద్దాల



**కనిగిరి, మే 31, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలం మొగులూరు బూడిదపాలెం గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కొలుపులు తిరునాళ్ల మహోత్సవాల్లో వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ శ్రీ రేణుక యల్లమ్మ తల్లి దివ్య ఆశీస్సులు కనిగిరి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు పొందాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే అమ్మవారి కృపాకటాక్షాలతో లోకమంతా శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో సుఖశాంతులు నెలకొని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని మనసారా ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పల్నాటి భాస్కర్‌రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గణేశుని సుధీర్ నాయుడు, పల్నాటి ప్రభాకర్‌రెడ్డి, పల్నాటి వెంకటరెడ్డి, పల్నాటి శ్రీనివాసులురెడ్డి, కసిరెడ్డి సాయి, పుట్లూరి భరత్, డాక్టర్ సానియా, పల్నాటి శ్రీనివాస్, ఏకుల వెంకటరెడ్డి, ఏకుల పెద్ద వెంకటరెడ్డి, గంగవరపు జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సీహెచ్‌లో ఫార్మాసిస్ట్ లేక రోగులకు ఇబ్బందులు

### - ఫార్మాసిస్టును నియమించండి సారూ - ప్రజల వినతి



**పెద్దదోర్నాల, మే31, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో(సీహెచ్‌సీ) ఫార్మాసిస్ట్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు పంపిణీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగులను వైద్యులు పరీక్షించి మందులు సూచించినప్పటికి, వాటిని సరైన విధంగా అందించేందుకు ఫార్మాసిస్టు లేకపోవడం వలన రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నామని రోగులు తెలుపుతున్నారు. ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఆరోగ్య కేంద్రాలను నిర్వహిస్తున్నప్పటికి కీలకమైన ఫార్మాసిస్టు పోస్టు ఖాళీగా ఉండడం సేవల నాణ్యత పై ప్రభావం చూస్తుందని ప్రజలు అంటున్నారు. మందుల వివరాలను తెలియజేయడం, సరైన మోతాదులో మందులు అందించడం, వంటి బాధ్యతలను నిర్వహించే ఫార్మాసిస్టు పోస్టు ఇంత పెద్ద ఆసుపత్రికి లేకపోవడం వలన మందులు ఇచ్చే వాళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని రోగులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో పెద్దదోర్నాల సీహెచ్‌సీకి తక్షణమే ఫార్మాసిస్టు పోస్టును నియమించాలని ప్రజలు రోగులు ప్రభుత్వాన్ని, వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఖాళీగా ఉన్న ఫార్మాసిస్టు పోస్టును వెంటనే భర్తీ చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంచల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, మే31, ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలోని గొరిల్లా పార్క్‌లో శ్రీదత్తు కుమారుడు పంచల వేడుకకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించారు.

# యువతా! మేలుకో పొగాకుకు దూరంగా ఉండు : ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

**క్రోసూరు( మే 31 ప్రభాతవార్త )**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ పొగాకువినియోగముదుష్పరిమాణాలు గూర్చి వివరించారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన థీమ్ ఖఆకర్షణ ముసుగును తొలగిద్దాంనికోటిన్, పొగాకు వ్యసనానికి అడ్డుకట్ట వేద్దాంగగ అనే అంశం తీసుకున్నారు అని పేర్కొన్నారు పొగాకు ఉత్పత్తుల సంస్థలు వివిధ రూపాల్లో యువతను ఆకర్షించే ప్రయత్నాలపై అవగాహన కల్పించాలని నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు పొగ పీల్చే మరియు పొగ పీల్చని రకాలు కైని, గుట్కా,పాన్ పరాగ్, ముక్కు పొడి పీల్చటం వల్ల అధిక స్థాయిలో శ్వాస కోశ వ్యాధులు కు కారణమవుతున్నాయి అని పేర్కొన్నారు యాక్టివ్ స్మోకింగ్, పాసివ్ స్మోకింగ్ రెండు రకాలు కూడా ప్రమాదమే అని అన్నారు పొగ త్రాగే వారి వల్ల వారి యొక్క పిల్లలు కుటుంబ సభ్యులు తల్లి, భార్య, పిల్లలు ఇతర కుటుంబ సభ్యులకు కూడా వదిలిన పొగ పీల్చడం వల్ల ప్రమాదకరమైన ఊపిరితిత్తుల వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు సంభవిస్తాయి. పొగ పీల్చటం లేదా పొగాకు ఉత్పత్తులను వాడకం వ్యక్తిగతంగాను , కుటుంబానికి, సమాజానికి, ఆర్థిక, సామాజిక నష్టం కలుగుతుందన్నారు నో టొబాకో డే రోజు యువత పొగాకు, పొగాకు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రమాణం చేయాలని పేర్కొన్నారు ఈ సిగరెట్ వాడకం కూడా హానికరం అన్నారు. పొగ త్రాగటం వల్ల కేవలం ఊపిరితిత్తుల క్యాన్సర్ మాత్రమే వస్తుందని చాలామంది భావిస్తారని కానీ వాస్తవానికి సిగరెట్ పొగలో 7వేలకు పైగా రసాయనాలు ఉంటాయని, వాటిలో కనీసం 69 క్యాన్సర్కు కారణం అయ్యే పదార్థాలు, నోరు, గొంతు,స్వర పేటిక, ఊపిరితిత్తులు, కడుపు, కాలేయము, పెద్ద ప్రేగు, మూత్రపిండాలు, గర్భాశయ ముఖ ద్వారం, రక్త క్యాన్సర్లకు కూడా పొగాకు ప్రధాన కారణంగా నిలుస్తుందని వైద్య నిపుణులు తెలుపుతున్నారని శాంసన్ పేర్కొన్నారు.

## అభివృద్ధికి అంకితమైన 41 ఏళ్ల సేవలు

### - ఎంపీడీఓ జి. రవికుమార్‌కు ఘన వీడ్కోలు

**క్రోసూరు( మే 31 ప్రభాతవార్త )**

క్రోసూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రవికుమార్ ఉద్యోగ విరమణ మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈయన పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నందు వివిధ హోదాలలో 41 సంవత్సరముల పైబడి సేవాలాందించారు.ఎంపిడిఓ జి.రవి కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని మాట్లాడారు.మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి,తనదైనా ముద్రవేసుకున్నారని వారు పేర్కొన్నారు.ఉత్తమ ఆదర్శ అధికారిగా ఎన్నో అవార్డు లు అందుకున్నరన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీపీ కోటయ్య, జడ్పిటిసి జమీల బేగం, డిప్యూటీ ఎంపీడీవో జి శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో రాధా రమణ, ఎస్.కె సుభాని, మండల కార్యదర్శులు ఏ. ఆదినారాయణ, పూర్ణచంద్ర రావు, మండల టిడిపి అధ్యక్షులు మొగల్ జాను , రాష్ట్ర టిడిపి మహిళా అధికార ప్రతినిధి వేగుంట రాణి, టిడిపి నాయకులు నల్లజాల కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, కాంద్రు కాశయ్య, ఏపూరి నాగేశ్వరరావు, గారపాటి దాసు, గ్రామ సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత అధ్యక్షుడు సాగర్ జన్మదిన వేడుక

**పెదకూరపాడు ,మే 31 ప్రభాతవార్త**

నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మక్కెన సాగర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పెదకూరపాడు మండల పార్టీ ఆధ్వర్యంలో పాటిబండ్ల కారుణ్య వృద్ధాశ్రమంలో వృద్ధులు, నిరాశ్రయుల సమక్షంలో సాగర్ పుట్టినరోజును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును వృద్ధులతో కలసి మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు పెనుముచ్చు రమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజ్లు కోసి సాగర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాగర్ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేపట్టారు. నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడుతోపాటు, స్వగ్రామం గారపాడులో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నేతలు గంగినేని చిన్న, పాటిబండ్ల రత్తయ్య, ముత్యం బాల, గారపాడు గ్రామ తెదేపా అధ్యక్షులు పొదిల కోటేశ్వరరావు, దాసరి రాంబాబు తదితరులు ఉన్నారు.

## రోగులకు ఉచితంగా మందుల పంపిణీ



**చిలకలూరిపేట, మే31, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్అఫ్ చిలకలూరిపేట రోటరీ ఆరోగ్య కేంద్రంలో ముత్తినేని వెంకటేశ్వర్లు రూ.1,40, 000 ( ఒక లక్షా నలభై వేల రూపాయలు ) విలువగల మందులను రోటరీ క్లబ్ చిలకలూరిపేట ప్రెసిడెంట్ ప్రసాదు ఉప్పుటూరి కార్యదర్శి బోడి రామ సుబ్బారావు ఆరోగ్య సంస్థను మేనేజ్మెంట్ చేస్తున్నటువంటి పూర్వ అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అందరి చేతుల మీదుగా మందుల బాక్సులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కందిమల్ల అంజిబాబు ,కారుమంచి శివరావు ,క్లబ్ ట్రైనర్ చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వాహనం అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ఒకరు మృతి





**చిలకలూరిపేట, మే31, ప్రభాతవార్త**

గుంటూరు నగర శివారు జాతీయ రహదారిపై ఓబుల నాయుడుపాలెం సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. చిలకలూరిపేట నుండి గుంటూరు కు వస్తున్న వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో చిలకలూరి పేట సుభాని నగర్ మొదటి లైన్‌కు చెందిన షేక్ కరిముల్లా (42) అక్కడికక్కడే మృతి

## సత్తెనపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదం



**సత్తెనపల్లి, మే 31, ప్రభాతవార్త:**

సత్తనపల్లి మండలం కండిపూడి దగ్గర యాక్సిడెంట్ తెల్లవారుజాము రెండున్నర గంటలకు ఈ ప్రమాదం చోటు చేసుకుంది కంటిపూడి రోడ్డు చేగు రెస్టారెంట్ వద్ద మలుపు తిప్పుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగింది దీదిలీ లారీ మినీ లారీని ఢీ కొనడంతో నలుగురు గాయపడ్డారు స్వల్ప గాయాలైన నలుగురిని సత్తనపల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించారు ఈ వాహనంలో దాదాపు 15 మంది ప్రయాణికులు ఉన్నారని సమాచారం ఈ ఘటనపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం గురించి దర్యాప్తు చేస్తున్నారు

## సత్తెనపల్లిలో ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు



**సత్తెనపల్లి, మే 31, ప్రభాతవార్త**

ప్రముఖ నటులు నిర్మాత దర్శకులు, పద్మాలయ స్టూడియో అధినేత సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని కళాకారులు ఆయనకు నివాళులు అర్పించారు. ఆదివారం స్థానిక కార్తీక్ రెసిడెన్సి లో జరిగిన ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి కళాకారులు హాజరయ్యారు. ముందుగా సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి సీనియర్ సూపర్ స్టార్ కృష్ణ అభిమాని ఎస్.కె సుభాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ మా అసోసియేషన్ ట్రెజరర్ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణ తెలుగు సినిమా హీరోగా ప్రజాదరణ సాధించి, సూపర్ స్టార్‌గా ప్రఖ్యాతి పొందాడని అన్నారు. సినీ కళాకారులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు మాట్లాడుతూ 1964కు ముందు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన కృష్ణకు 196465లో హీరోగా నటించిన తొలి సినిమా తేనెమనసులు,మూడవ సినిమా గూఢచారి 116 పరిశ్రమలో నిలదొక్కుకునేందుకు ఉపకరించాయన్నారు. ఆపైన నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన కెరీర్‌లో 340 పైచిలుకు సినిమాల్లో ప్రధాన పాత్రలో సూపర్ స్టార్ కృష్ణ నటించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది పులహరి మధుసూదన రావు, ఏ టి యు సి నాయకులు కంబాల శ్రీనివాస్, ఆయుర్వేద వైద్యులు రాయపూడి శివ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అథ్లెటిక్స్‌లో రవీంద్రకు స్వర్ణ పతకం




**నరసరావుపేట, మే 31 ప్రభాతవార్త**

జమ్మూ కాశ్మీర్లోనిర్వహించి(26నుండి 28) 6వ యూత్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ (YSPA) నిర్వహించిన నేషనల్ ఛాంపియన్‌షిప్ 200 మీటర్ల రన్నింగ్ లో మండలంలోని గురవాయపాలెం గ్రామం నకు చెందిన జొన్నలగడ్డ నాగ రవీంద్ర గోల్డ్ మెడల్ సాధించాడు.నాగ రవీంద్ర గతం లో 2025 సంవత్సరం జూలై లో నేపాల్ లోని భూటాన్‌లో జరిగిన ఐదు దేశాల అంతర్జాతీయ ఛాంపియన్ షిప్‌లో ఇండియా తరుపున 200 మీటర్ల రన్నింగ్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు.ఇంకా అనేకస్టేట్ గోల్డ్ మెడల్స్ కూడా సాధించాడు.నాగా రవీంద్ర మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ,ఆర్థిక ఇబ్బందులను ఎధుర్కొంటూ అనేక ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొని బంగారు పతకాలు సాధించడం చాలా ఆనందంగా ఉంధన్నాడు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు కుటుంబానికి ఎంపీ పరామర్శ



**నరసరావుపేట, మే 31 ప్రభాతవార్త**

మార్కెట్ యార్డ్ చైర్మన్ పూ నాటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆదివారం పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయలు పరార్శించారు. పమిడిపాడు మాజీ సర్పంచ్ పూనాటి రామదాసు ఇటీవల మరణించడం బాధాకరమన్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామానికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. వారి జీవితం ఆదర్శప్రాయం అని తెలియజేసారు. ఆయన మృతి బాధాకరమని, చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఎంపీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక సభ్యులుగా చేరండి

### - జిల్లా అధ్యక్షుడు యు. వెంకట్రావు

**మార్కాపురం, మే 31, ప్రభాతవార్త**

శాస్త్రీయ సమాజ నిర్మాణం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ జన విజ్ఞాన వేదికలో భాగస్వాములు కావాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు యు.వెంకట్రావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీవిద్య కోచింగ్ సెంటర్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఖశాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదికలో భాగస్వామ్యులు కండిగ అనే వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధ ఆలోచనలను పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. శాస్త్రీయ భావజాల వ్యాప్తికి యువత, విద్యార్థులు, ప్రజలు ముందుకు వచ్చి సంస్థ కార్యకలాపాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్, పట్టణ కార్యదర్శి ఓ రామాంజనేయులు, పర్యావరణ కన్వీనర్ సిహెచ్ శ్రీధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



6MN 6 PG-GNT_6MN 6 PG-GNT.qxd 6/1/2026 12:33 AM Page 1



## యాదవుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### ఏపీ యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు

మంగళగిరి, మే 31, ప్రభాతవార్త:యాదవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాసరావు యాదవ్ విమర్శించారు. యాదవ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో పాటు రాజకీయ, విద్యా, ఉపాధి రంగాల్లో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు. యాదవుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



మంగళగిరి పట్టణంలోని విఠల్రావు హాస్పటల్ వద్ద గల శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి మహా ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన చలో మంగళగిరి-యాదవ మహా ధర్నా విజయవంతమైంది. రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్‌కు రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించాలని, అమరావతిలో యాదవ భవన నిర్మాణానికి 10 ఎకరాల స్థలం, రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో యాదవ భవనాలు నిర్మించడంతో పాటు మంగళగిరి పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారం యాదవులకు 35 ఎమ్మెల్యే, 5 ఎంపీ స్థానాలు కేటాయించాలని, యాదవుల జనాభా లెక్కలను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు కుమ్మరి రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం శ్రీకృష్ణదేవరాయలు, జాతీయ అధ్యక్షులు మేకల రాములు, శివరామకృష్ణ యాదవ్, వెంకట గడ్డయ్య యాదవ్, బాలా శ్రీనివాస్ యాదవ్, భాస్కర్ రావు యాదవ్, రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసి మోర్చా మండల కమిటి నియామకం

పొన్నూరు, మే 31, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ ఓబీసి మోర్చా మండల కమిటిని ఆదివారం నియమించారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రొంగల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు తురకా రామారావు నియమించారు. ఓబీసి మోర్చా మండల అధ్యక్షుడిగా గు ర్రపుశాల నవీన్, ఉపాధ్యక్షుడిగా రుద్రపాటి దేవేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పెదాల సాంబశివరావు, కోశాధికారిగా పెదాల జోసేఫ్‌లు నియమించబడ్డారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ బిజెపిని బూత్, వార్డు స్థాయి నుంచి అభివృద్ధిలోకి తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తమను ఓబీసి మోర్చా సభ్యులుగా నియమించినందుకు ఆ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు గోవాడ చలపతిరావు, గంజేరుపల్లి సాంబశివరావు, ఆరె వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

### - ఆర్యవైశ్య సంఘం నాయకులు అర్బన్ స్టేషన్‌లో ఫిర్యాదు

పొన్నూరు, మే 31, ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాలలో ఆర్యవైశ్యుల గురించి, ఆర్యవైశ్య నాయకుల గురించి అసభ్యకరంగా దుర్భాషలాడిన, అసభ్యకరమైన పోస్టులు పెట్టి, కులాల మధ్య చిచ్చుపెడుతున్న పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్బన్ స్టేషన్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. పంచ్ ప్రభాకర్ వ్యాఖ్యలు, ఆయన మాట్లాడుతున్న తీరు సభ్యసమాజంలో అశాంతిని కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ప్రశాంతంగా ఉన్నటువంటి వారి మధ్య చిచ్చు పెట్టి సమాజంలో అశాంతిని రేకెత్తించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. పంచ్ ప్రభాకర్‌పై కేసు నమోదు చేసి ఆయనపై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులు ఇలాంటి సంఘటనలకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవు శ్రీనివాస కిషోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినవారిలో పట్టణ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చుండూరు ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్, కోట హేమసుందర గుప్తా, గుర్రం రమేష్‌బాబు, రాచపూడి విఘ్నేశ్వరరావు, వక్కలగడ్డ మోహనరావు, కలపాటి కాంతారావు, పోకూరి అరవిందు, కొమ్మూరు శ్రీనివాసరావు, అవ్వారు వెంకటేశ్వరరావు, ఆలపాటి నాగరాజు, కొల్లిపర రమేష్‌బాబు, గార్లపాటి మురళీ, సుగ్గల ప్రసన్నారావు, తుమ్మల సాయి, సంకా బలరాం తదితరులున్నారు.



## జూన్ 3న విజ్ఞాన్స్‌లో గూగుల్ ఏఐ ల్యాబ్ ప్రారంభోత్సవం

పొన్నూరు, మే 31, ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, గూగుల్ క్లౌడ్‌ల సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక గూగుల్ ఏఐ ల్యాబ్‌ను జూన్ 3న విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రారంభించనున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూగుల్ ఏఐ ల్యాబ్‌కు సంబంధించిన పోస్టర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆవిష్కరించారు. ఈ ఏఐ ల్యాబ్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గూగుల్ ఏఐ ల్యాబ్ ప్రారంభించడానికి ఎడ్‌టెక్ అండ్ మిడ్‌మార్కెట్ గూగుల్ క్లౌడ్ కంట్రీ డైరెక్టర్ పబ్లిక్ సెక్టార్ ఆశిష్ వాట్టల్, గూగుల్ క్లౌడ్‌లోని ఎడ్యుకేషన్ ఎడ్‌టెక్ ఇండియా హెడ్ వైభవ్ కుమార్, గూగుల్ క్లౌడ్‌లోని ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్, గూగుల్ క్లౌడ్‌లోని సొల్యూషన్ ఆర్కిటెక్ట్ ప్రతిక్ష ఆనంద్, గూగుల్ పార్ట్నర్ సంస్థకు చెందిన హెనోటిక్ గ్రూప్ సీఈవో బీ.మల్లేశు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు పరిశోధన, స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ కార్యక్రమాల్లో ముందంజలో నిలిచే అవకాశముందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## సమాజాభ్యుదయానికి ప్రతి ఒక్కరూ స్పందించాలి

### - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, మే 31, ప్రభాతవార్త: సమాజాభ్యుదయానికి ప్రతి ఒక్కరూ స్పందించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. వేసవి కాలంలో విద్యార్థుల కోసం ఏదో ఒకటి చేయాలని తలంచడం, తలించిన దాన్ని ఆచరణలో పెట్టడం రెటీనీ వీరయ్య బృందానికే దక్కుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. వేసవిలో కళాశాలలు, పాఠశాలలకు సెలవులు ఉంటాయని, విద్యార్థులు కూడా ఖాళీగా ఉంటారని, విద్యార్థులకు వేసవిలో ఏదో ఒక కోర్సు నేర్పించినట్లయితే సమాజ అభ్యుదయానికి పాటుపడినట్లేనని నమ్మిన వీరయ్య బృందం ఉచిత షటిల్ బ్యాడ్మింటన్ శిక్షణ ఇప్పించడం అభినందనీయమన్నారు. ఇదే విధంగా విద్యార్థుల్లో సృజనాత్మకత నింపేందుకు మోటివేషన్ తరగతులు కూడా నిర్వహించి విద్యార్థుల పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌లో కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా యాసం వీరయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, కొత్తమాసు రామకృష్ణ, నన్నపనేని బాలకృష్ణ, బండారుపల్లి శ్రీనివాసరావు తదితరులున్నారు.




## కాలువలు-రోడ్లపై చెత్తా చెదారాలు పడేయొద్దు!!

### - మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు

పొన్నూరు, మే 31, ప్రభాతవార్త: పట్టణ ప్రజలు చెత్తా చెదారాలను కాలువలు, రోడ్లపై పడేయొద్దని మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు కోరారు. పట్టణంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఇటికంపాడు రోడ్డులోని ఆర్మీ కార్యాలయం నుంచి తుకారం రైస్ మిల్లు వరకు ఉన్న కాలువలను శుభ్రం చేశారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కమిషనర్ పోతురాజు మాట్లాడుతూ వర్షాలు పడే లోపు కాలువలను, రోడ్లను పరిశుభ్రంగా చేసుకున్నట్లయితే వర్షాకాలంలో వర్షపునీరు రోడ్లపై నిలవకుండా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా, షేక్ యాసిన్‌బాబా, ఫజులుల్లాఖాన్, సిలార్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ రహదారి కోసం భట్టిప్రోలు డ్రెయిన్ మట్టి వినియోగం

రేపల్లె, మే 31, ప్రభాతవార్త:రేపల్లె-గుంటూరు రహదారి మార్గంలో పల్లెకోన వద్ద భట్టి ప్రోలు మెయిన్ డ్రెయిన్‌పై శిధిలావస్థకు చేరిన బ్రిటీష్ కాలం నాటి వంతెన స్థానంలో అధునాతన వంతెన నిర్మాణం పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. ఈ వంతెనను తొలగించే ముందుగా ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణ పనులను చేపట్టారు. భట్టిప్రోలు మెయిన్ డ్రెయిన్ కరకట్ట మట్టిని ప్రొక్లెయిన్‌తో తొలగిస్తూ ట్రాక్టర్లలో నింపుతూ ప్రత్యామ్నాయ రహదారి మెరక కోసం వినియోగిస్తున్నారు. కొంత భాగం మట్టిని విక్రయిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి తలెత్తుతున్నాయి. రూ.5 కోట్లతో నిర్మించనున్న రహదారి వంతెన నిర్మాణ పనులలో భాగంగా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు అయ్యే ఖర్చు కలిసే ఉంటుంది. అయితే భట్టి ప్రోలు మెయిన్ డ్రెయిన్ కట్టను తవ్వుతూ మట్టిని తరలిస్తున్న నేపథ్యంలో వంతెన నిర్మాణం పూర్తయ్యాక తిరిగి కరకట్టకు మట్టిని తరలిస్తామని నిర్మాణ పనుల పర్యవేక్షకులు చెబుతున్నారు. అయితే డ్రెయిన్ కరకట్ట బలహీనపడే పరిస్థితి ఉందని భవిష్యత్తులో పంట పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై మురుగునీటి పారుదల వ్యవస్థ అధికారులు దృష్టి కేంద్రీకరించి భట్టి ప్రోలు మెయిన్ డ్రెయిన్ కరకట్టలను రక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## ప్రజల సంక్షేమం కోసం కృషి:మోపిదేవి శ్రీనివాసరావు

రేపల్లె, మే 31, ప్రభాతవార్త:ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని ప్రముఖ వ్యాపారవేత్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ నాయకుడు మోపిదేవి శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం రేపల్లె నియోజకవర్గంలోని పిరాట్లంకలో పర్యటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం చెన్నుపల్లివారి పాలెంలో పర్యటించారు. వంగవీటి మోహనరంగా ఎసి పంక్షన్‌హాలు నిర్మాణ పనులను పూర్తిచేయాలని ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసుకుందామని శ్రీనివాసరావు సూచించారు. గంగడిపాలెం పంచాయతీ శివారు అడవిపాలెం, లంకెవానిదిబ్బ పంచాయతీలోని ప్రజలు వైకాపాలో చేరిన మోపిదేవి శ్రీనివాసరావును అభినందించారు. నిజాంపట్నం మండలంలోని కొత్తపాలెం పంచాయతీ శివారు సంజీవ్‌నగర్‌లో మోపిదేవి శ్రీనివాసరావుతో కొక్కిలగడ్డ విష్ణు ఫ్రెండ్స్ సర్కిల్, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజ్ఞంలో పండ్రాజు సుబ్బారావు మృతి సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుబ్బారావుకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య, నిజాంపట్నం మాజీ ఎంపిపి బెల్లంకొండ బలరాం, పల్లపట్ల మాజీ సర్పంచ్ గంగుల రత్నప్రసాద్ యాదవ్, బసవపున్నయ్య, బుజ్జి, బొమ్మిడి వీరనారాయణ, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ఎదుట వివాహిత నిరసన దీక్ష

తెనాలి మే31(ప్రభాతవార్త): తెనాలి పట్టణంలో ఓ వివాహిత మహిళ తనకు న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ముందు నిరసన దీక్షకు దిగింది. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన గుర్రం అంజనా (37)కు 11 ఏళ్ల క్రితం తెనాలి కి చెందిన చీమకుర్తి శివరామకృష్ణ (42)తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. కొన్నేళ్లు దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ, అనంతరం భర్త తండ్రి సత్యనారాయణ, మరిది నాగకిశోర్ లు కలిసి సంప్రదాయాల పేరుతో వేధింపులకు గురిచేస్తూ అదనపు కట్నం కోసం మానసిక, శారీరక హింసకు పాల్పడ్డారని అంజన ఆరోపించారు. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం తనను ఇంటి నుంచి బయటకు గెంటివేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించినప్పటికీ తనకు న్యాయం జరగలేదని, పలుకుబడిని ఉపయోగించి కేసును నీరుగార్చారని అంజనా ఆరోపించారు. కేసును వెనక్కి తీసుకోవాలని పోలీసులు తన ఇంటికి వచ్చి నోటీసుల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తనకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తే పెద్దమనుషుల పేరుతో కొందరు వ్యక్తులను తీసుకొచ్చి తనపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు నోటికి వచ్చినట్లు మాట్లాడి మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు. ఐతే భర్త ఇంట్లో తనకు చెందిన విలువైన పత్రాలు, సామగ్రి తీసుకెళ్లేందుకు వెళ్లగా భర్త, మరిది అడ్డుకుని దాడికి యత్నించారని ఆరోపిస్తూ భర్త ఇంటి ముందు నిరసన దీక్ష చేపట్టారు. తన భర్త, మామ, మరిది నుంచి ప్రాణహాని ఉందని, తనకు పోలీసు రక్షణ కల్పించడంతో పాటు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించి తనకు న్యాయం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు.



## రీసైకిల్ విధానంపై ప్రజల్లో విశేషస్పందన:ఎంహెచ్ఓ యేసుబాబు

తెనాలి మున్సిపాలిటీ మే31(ప్రభాతవార్త): త్రిబుల్ ఆర్ విధానానికి విశేష స్పందన వస్తున్నట్లు మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు పేర్కొన్నారు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆదేశాల మేరకు, శనివారం మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్ ఆర్ ఆర్) విధానాన్ని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు, ప్రజల వద్ద నుండి వారు వినియోగించని ఇతరులకు ఉపయోగపడే వివిధ రకాల వస్తువులు సేకరించేందుకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అందులో భాగంగా శనివారం మూడవ పారిశుద్ధ్య డివిజన్ కొత్తపేట నాజర్ పేట తదితర ప్రాంతాలలో గల అపార్ట్మెంట్స్ సముదాయాలకు సానిటరీ సెక్రటరీలు, నగర దీపికలు లతో కలసి వెళ్లి త్రిబుల్ ఆర్ విధానము పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. త్రిబుల్ ఆర్ విధానంపై ప్రజలలో విశేష స్పందన లభించిందని చెప్పారు. అపార్ట్మెంట్ వాసులు 80 రకాల దుస్తులు, రెండు సైకిళ్ళు , రెండు మిక్సీలు రెండు జతలు చెప్పులు ఒక కుక్కర్ వంటి వివిధ రకాల వస్తువులను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ రెడ్యూస్ , రియూజ్, రీసైకిల్ పేరుతో ఒక సెంటర్ ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి వారికి ఉపయోగపడని వివిధ రకాల వస్తువులను సేకరించి అవి అవసరమైన వారికి అందించడం ద్వారా ఇతరులకు ఉపయోగపడతాయని అన్నారు దానితోపాటు చెత్త ఉత్పత్తిని తగ్గించే క్రమంలో ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. త్రిబుల్ ఆర్ విధానం అమలుకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసినట్టు ఈ వాహనం ప్రతి శనివారం ఒక్కొక్క పారిశుధ్య డివిజన్లో ఆ ప్రాంతమంతా తిరిగి అక్కడ ప్రజల నుండి వివిధ రకాల వస్తువులు సేకరించి త్రిబుల్ ఆర్ సెంటర్ కు తరలిస్తుందని చెప్పారు. మన పట్టణం మన బాధ్యతమన భవిష్యత్తు అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. గృహోపకరణాలు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పుస్తకాలు, ప్లాస్టిక్ డబ్బాలు వంటివి ఈ వాహనానికి అందించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వర్లు, శానిటరుసెక్రటరీలు శానిటరీ సిబ్బంది, నగరదీపికలు, పాల్గొన్నారు.



## స్వగ్రామంలో సూపర్ స్టార్ కృష్ణ జన్మదినవేడుకలు:

తెనాలి మే31(ప్రభాతవార్త): తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలో, ప్రముఖ చలనచిత్ర నటులు, సూపర్ స్టార్ ఘట్టమనేని శివరామకృష్ణ 83వ జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసుకున్న కృష్ణ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాఖమూరి కిషోర్ మాట్లాడుతూ, సూపర్ స్టార్ కృష్ణ చలనచిత్ర రంగానికి ఎన్నో అధునాతనమైనటువంటి సౌకర్యాలతో కూడిన సేవలందించారని చలనచిత్ర రంగంలో కొత్త ఒరవడికి కృష్ణ శ్రీకారం చుట్టారని స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు చరిత్ర చలనచిత్రంగా రూపొందించి సినీ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించారని, అంతేకాదు సినిమాస్కోప్. 70ఎంఎం, కౌబాయ్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వినూతనమైనటువంటి వినోద కార్యక్రమాలకు ఆయనే శ్రీకారం చుట్టినట్టు కిషోర్ తెలియజేశారు. అంతేకాకుండా కొత్తగా వచ్చిన నిర్మాతలకు వారి ఆర్థిక ఇబ్బందులకు ఎన్నో రకాలుగా సహకరించి ఆదుకున్నట్టు తెలియజేశారు. ఎంతోమంది నూతనటులకు అవకాశం కల్పించి ప్రోత్సహించారు. చలనచిత్ర అభిమానులే కాక వ్యక్తిగత సహకారం పొందినటువంటి వారు కూడా ఈరోజు వారిని తలచుకుని నివాళులర్పిస్తున్నారని కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోశాఖమూరి చందు, చిట్టిబాబు, సాంబయ్య, రవి, రామకృష్ణ. పిచ్చయ్య, లక్ష్మయ్య, కోటేశ్వరరావు, సురేష్ మరియు గ్రామ పెద్దలు. సూపర్ స్టార్ కృష్ణ బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.



## మండలాధ్యక్షుడికి వెల్లు వెత్తుతున్న అభినందనలు

కర్లపాలెం. మే 31. ప్రభాతవార్త:కర్లపాలెం మండల టిడిపి అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ కి అన్ని సామాజిక వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం ఉదయం గౌడ సామాజిక వర్గానికి చెందిన యువకులు ఎంతోమంది వచ్చి టిడిపి మండల అధ్యక్షుడు షేక్ బాజీని సన్మానించారు అలాగే సాయంత్రం పేరలి కి చెందిన ఎస్సీ సామాజిక వర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపీటీసీ మీరయ్య టిడిపి నాయకుడు కాగిత వీరన్న ఆధ్వర్యంలో భారీగా నాయకులు తరలివచ్చి షేక్ బాజీకి అభినందనలు తెలిపారు ఎస్సీ బీసీ సామాజిక వర్గంలో షేక్ బాజీ కి ఎప్పట్నుంచి మంచి సంబంధాలు ఉన్నాయి ఆ సంబంధాలను కొనసాగిస్తూ ఆ సామాజిక వర్గం వారు టిడిపి మండల అధ్యక్షుడిగా షేక్ బాజీని ఎంపిక చేయటం పట్ల అభినందనలు తెలియజేస్తున్నారు



# 43 ఏళ్ల సుదీర్ఘ సేవలు అభినందనీయం

### : బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

బాపట్ల.మే 31. ప్రభాతవార్త ప్రతినిధి:పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో, నిరుపమానమైన సేవలు అందించడం ఎంతో అభినందనీయమని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ కొనియాడారు. ఆదివారం పదవీ విరమణ పొందిన ఎస్ఐ మల్లవరపు శ్రీనివాసులును జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఘనంగా సన్మానించారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయనకు పూలమాల వేసి, దుశ్శాలువా కప్పి ఆత్మీయ వీడ్కోలు పలికారు.



కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు.. రివార్డుల ప్రస్థానం!

1983 జూన్ 15వ తేదీన పోలీస్ శాఖలో సాధారణ కానిస్టేబుల్‌గా చేరిన మల్లవరపు శ్రీనివాసులు, తన ప్రతిభతో ఎస్ఐ స్థాయి వరకు పదోన్నతులు పొందారు. మొత్తం 43 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో ఆయన కొల్లిపర, అయినవోలు, భట్టిప్రోలు, మాచర్ల రూరల్, నరసరావుపేట, ముప్పాళ్ల, బాపట్ల రూరల్, సూర్యలంక మెరైన్, అమర్తలూరు, వేదురుపల్లి, చీరాల వన్ టౌన్, రేపల్లె టౌన్, కావలి టూ టౌన్, డీసీఆర్‌బీ బాపట్లలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి అందరి ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గాను ఆయన తన సర్వీసులో మొత్తం 30 రివార్డులను సొంతం చేసుకోవడం విశేషం.

## మహిళల భద్రతే మా లక్ష్యం:

*ఆపరేషన్ దండాయుద్ధ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్*

*నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్రత్యేక చర్యలు*

*60 రోజుల్లోనే చార్జిషీట్లు.. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచార*

*మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం*

బాపట్ల, మే 31. ప్రభాత వార్తా ప్రతినిధి: జిల్లాలో మహిళలు, బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తున్నామని, వారి రక్షణ కోసమే ప్రత్యేకంగా"ఆపరేషన్ దండాయుద్ధ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన"ఆపరేషన్ దండాయుద్ధ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లాలో అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. మహి ళల పై జరిగే నేరాల నియంత్రణకు, నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేయడానికి పోలీస్ శాఖ ప్రత్యేకదృష్టి సారించిందన్నారు.



స్పీడ్ ట్రయల్ మానిటరింగ్: కేసుల దర్యాప్తును వేగవంతం చేసేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు సంబంధించిన ప్రతి కేసులోనూ సాధ్యమైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేసి, 60 రోజుల్లోపు చార్జిషీట్లు దాఖలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి. జగదీష్ నాయక్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ జి. నారాయణ, ఉమెన్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సుబ్బారావు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రేమయ్య మరియు శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు

## పొగాకు ఉత్పత్తులతో క్యాన్సర్ మహమ్మారి!

కర్లపాలెం, మే 31: ప్రభాత వార్తా: పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కర్లపాలెం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ ఇనకొల్లు పోలీసురావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే వంద శాతం నయం చేయవచ్చని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా క్యాన్సర్ బారిన పడితే అధైర్యపడాల్సిన పనిలేదని, గుంటూరు సమీపంలోని తక్కెళ్లపాడులో గల కిమ్స్ చక్ర హాస్పిటల్‌లో ఖీడాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రెడ్‌క్రాస్ సభ్యుడు మందపాటి పరమానంద కుమార్ మాట్లాడుతూ.. యువత, ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నేటి నుండి వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమం

రేపల్లె, మే 31, ప్రభాతవార్త:గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయకపోగా, ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైనంపై వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్ళు అనే నిరసన కార్యక్రమాలను జూన్ 1వ తేదీ నుండి ప్రారంభించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలను జారీచేసింది. ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద పోస్టర్, బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తారు. జూన్ 2వ తేదీ జిల్లా కేంద్రాలలో జిల్లా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పోస్టర్, బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తారు. 3వ తేదీ నియోజకవర్గ కేంద్రాలలో వైకాపా ఎమ్మెల్యే, లేదా నియోజకవర్గ సమన్వయకర్త ఆధ్వర్యంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. 4వ తేదీ మండల కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో, సూపర్ సిక్స్, బాండ్‌లను దగ్ధం చేసే నిరసన కార క్రమం నిర్వహించాలి. ఈ కార్యక్రమాన్ని 4,5 తేదీలలో నిర్వహించాలని వైకాపా కేంద్ర కార్యాలయం సూచించింది. 8వ తేదీ లేదా 9వ తేదీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పే విధంగా ఇండోర్ మీటింగ్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ వైఫల్యాలతో పాటు యువత, మహిళ, రైతులకు చేసిన మోసాలపై సభకు ముందుగా నల్ల బెలూన్లు ఎగురవేసే కార్యక్రమం, ఫోటో ఎగ్జిబిషన్ లేదా వీడియో ప్రదర్శన ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. 12వ తేదీ నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించాలి. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను, కలిసివచ్చే ప్రజా సంఘాలను, రాజకీయపార్టీలను కలుపుకొని వెన్నుపోటుకు రెండేళ్ళు నిరసన కార్య క్రమాలను భారీగా నిర్వహించాలని, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్లు సమీక్షిస్తుండాలని పార్టీ కేంద్ర కార్యాలయం పేర్కొంది.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - అనారోగ్యంతో ఉన్నవారిని తీసుకురావద్దు
### - ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
### - టోల్ ఫ్రీ నంబర్ 1100, వెబ్‌సైట్‌ను ఆశ్రయించవచ్చు

బాపట్ల, మే 31: ప్రభాతవార్త ప్రతినిధి: బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలకు జిల్లా అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.



సోమవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరిస్తామన్నారు. నడవలేని స్థితిలో ఉన్నవారు, మంచాలకే పరిమితమైన వారు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పిజిఆర్ఎస్‌కు తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనాలపై కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలన్నారు. గతంలో సమర్పించిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా, లేదా వాటి స్థితిని తెలుసుకోవాలన్నా జిల్లా ప్రజలు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే, నేరుగా రాగాలేని వారు వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజల సంక్షేమం కోసం కృషి:మోపిదేవి శ్రీనివాసరావు

రేపల్లె, మే 31, ప్రభాతవార్త:ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని ప్రముఖ వ్యాపారవేత్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ నాయకుడు మోపిదేవి శ్రీనివాసరావు చెప్పారు. ఆదివారం రేపల్లె నియోజకవర్గంలోని పిరాట్లంకలో పర్యటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం చెన్నుపల్లివారిపాలెంలో పర్యటించారు. వంగవీటి మోహనరంగా ఎసి పంక్షన్‌హాలు నిర్మాణ పనులను పూర్తిచేయాలని ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసుకుందామని శ్రీనివాసరావు సూచించారు. గంగడిపాలెం పంచాయతీ శివారు అడవిపాలెం, లంకెవానిదిబ్బ పంచాయతీలోని ప్రజలు వైకాపాలో చేరిన మోపిదేవి శ్రీనివాసరావును అభినందించారు. నిజాంపట్నం మండలంలోని కొత్తపాలెం పంచాయతీ శివారు సంజీవ్‌నగర్‌లో మోపిదేవి శ్రీనివాసరావుతో కొక్కిలగడ్డ విష్ణు ఫ్రెండ్స్ సర్కిల్, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజ్ఞంలో పండ్రాజు సుబ్బారావు మృతి సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుబ్బారావుకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య, నిజాంపట్నం మాజీ ఎంపిపి బెల్లంకొండ బలరాం, పల్లపట్ల మాజీ సర్పంచ్ గంగుల రత్నప్రసాద్ యాదవ్, బసవపున్నయ్య, బుజ్జి, బొమ్మిడి వీరనారాయణ, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా ఉంటాం



**వారు దేశద్రోహులు కారు.. ఉజ్వల భవిష్యత్తుకు అర్హులు**

**సిబిఎస్ఇ ఒఎస్ఎం వివాదంపై న్యాయవిచారణ జరపాలి**

**విద్యార్థులతో మాటామంతిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**న్యూఢిల్లీ, మే 31:** సిబిఎస్ఇ ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఒఎస్ఎం) వివాదంపై కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కొంతమంది విద్యార్థులతో తాను జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను ఆదివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సమంజసమైన ప్రశ్నలు అడిగినందుకు 'సమాధానాలకు బదులుగా అవమానాలను' ఎదుర్కొన్న ఆ విద్యార్థులను ధైర్యవంతులైన యువ భారతీయులుగా రాహుల్ అభివర్ణించారు. 'నా తోటి 'దేశద్రోహి సోరోస్ ఏజెంట్ల'తో జరిగిన వాస్తవాలను వెల్లడించే సంభాషణ'గా పేర్కొన్నారు. విద్యార్థులు ఉజ్వలమైన, సురక్షితమైన భవిష్యత్తుకు అర్హులని, 'వారు దానిని పొందేలా తాము చూస్తాం' అని కూడా ఆయన భరోసానిచ్చారు. 'వేదాంత్, అతని స్నేహితులు ప్రతిభావంతులైన, ధైర్యవంతులైన యువ భారతీయులు. వారు సిబిఎస్ఇని, మోదీ ప్రభుత్వాన్ని సరళమైన ప్రశ్నలు అడిగారు, కానీ సమాధానాలకు బదులుగా అవమానాలను ఎదుర్కొన్నారు' అని వీడియోతో పాటు 'ఎక్స్'లో తన పోస్ట్‌లో గాంధీ పేర్కొన్నారు. ఆ వీడియోలో, గాంధీ విద్యార్థులతో వారి కష్టాల గురించి అనధికారికంగా మాట్లాడారు. సమంజసమైన ఆందోళనలు, సమస్యలుగా పేర్కొన్న వాటిని లేవనెత్తినందుకు వారిని 'పాకిస్థానీలు', 'డీప్ స్టేట్ ఏజెంట్లు' అని ఎలా ముద్ర వేశారో అని రాహుల్ గాంధీ చమత్కరించారు. 'మీరు విద్యార్థులు. మీరు మీ జవాబు పత్రాలు అడుగుతున్నారు, అంతే ఇప్పుడు, అకస్మాత్తుగా, మీరు దేశద్రోహులుగా మారిపోయారు. మీరు సమస్యను పరిష్కరించాలంటే, మీరు సమస్యను అంగీకరించాలి. మీరు సమస్యను అంగీకరించడానికి నిరాకరిస్తూ, ఆ పేద పిల్లలను నిందిస్తూ, 'మీరు డీప్ స్టేట్, మీరు గూఢచారులు, ఉగ్రవాదులు' అని అంటున్నారు' అని ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) వివాదంపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన స్కాన్ చేసిన కాపీలను చూసిన తర్వాత, ఆ జవాబు పత్రాలు తమవి కావని పలువురు సిబిఎస్ఇ 12వ తరగతి విద్యార్థులు తప్పుగా జరిగినట్లు గుర్తించారు. పునః మూల్యాంకన ప్రక్రియలో భాగంగా సిబిఎస్ఇ అప్‌లోడ్ చేసిన ఫిజిక్స్ జవాబు పత్రం తనది కాదని ఆరోపిస్తూ 12వ తరగతి విద్యార్థి వేదాంత్ 'ఎక్స్'లో పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. ఆ తర్వాత పలువురు ఇతర విద్యార్థులు కూడా ఇలాంటి ఆరోపణలతో సోషల్ మీడియాను ఆశ్రయించారు. తర్వాత సిబిఎస్ఇ వారిని సంప్రదించి, వారి సరైన జవాబు పత్రాలను పంపింది. సరిపోలని జవాబు పత్రాలకు సంబంధించిన కేసులు, పునర్మూల్యాంకన ప్రక్రియలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను 'అత్యంత ప్రాధాన్యత'తో చేపట్టినట్లు బోర్డు తెలిపింది. గాంధీతో మాట్లాడిన విద్యార్థుల బృందంలో వేదాంత్ కూడా ఉన్నాడు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఐఐటి మద్రాస్, ఐఐటి కాన్పూర్ నిపుణులు, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిఐసి)లతో కలిసి ఈ వ్యవస్థను పరిశీలిస్తూ, పోర్టల్, పేమెంట్ గేట్‌వే అనుసంధానాన్ని బలోపేతం చేస్తున్నారు. సిబిఎస్ఇ పరీక్షల కోసం ఓఎస్ఎం ప్రక్రియను నిర్వహించిన కోయిన్ప్ సంస్థపై గాంధీ విమర్శలు గుప్పించారు. ఆ సంస్థ తన పాత పేరు గోబెద నాతోనే ఇప్పటికే వివాదంలో చిక్కుకుందని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం కుంభకోణం వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసేందుకు స్వతంత్ర న్యాయ విచారణతో పాటు సిట్ విచారణ జరపాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు డిమాండ్ చేశారు. తెలంగాణలో అస్తవ్యస్తమైన గతం ఉన్న సంస్థకు బోర్డు ఈ కాంట్రాక్టును ఎందుకు ఇచ్చిందని కూడా ఆయన ప్రశ్నించారు.

# డికె కేబినెట్ కూర్పుపై ఏ ప్రతిపాదన రాలేదు

## ప్రమాణ స్వీకారం తర్వాత స్పష్టత: ఖర్గే



**కలబురిగి, మే 31:** కర్ణాటక కాబోయే ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నేతృత్వంలో ఏర్పడే కొత్త మంత్రివర్గ కూర్పుకు సంబంధించి పార్టీ అధిష్టానానికి ఇంకా ఎటువంటి ప్రతిపాదన అందలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. జూన్ 3న జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాత జరిగే సంప్రదింపుల అనంతరం మాత్రమే మంత్రులు, కీలక నియామకాలపై నిర్ణయాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కలబురగిలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని, అయితే పార్టీ అధిష్టానానికి ఇంకా ఎటువంటి అధికారిక ప్రతిపాదన అందలేదని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే చెప్పారు. "మనం వేచి చూడాల్సిందే. (మంత్రుల నియామకంపై) మాకు ఇంకా ఎటువంటి ప్రతిపాదన రాలేదు. ఆ ప్రతిపాదన అందిన తర్వాతే, ఎంత మంది మంత్రులను, ఉప ముఖ్యమంత్రులను నియమించాలి? వారితో పాటే కీలకమైన చైర్మన్ పదవులను కూడా భర్తీ చేయాలా? అనే అంశాలపై చర్చలు జరుగుతాయి," అని ఆయన అన్నారు. మంత్రివర్గ కూర్పుపై పూర్తి స్పష్టత ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాతే వస్తుందని ఖర్గే పేర్కొన్నారు. "ఈ అంశాలన్నీ ప్రస్తుతం చర్చల దశలో ఉన్నాయి. జూన్ 3 తర్వాతే మనకు పూర్తి వివరాలు తెలుస్తాయి. ప్రస్తుతానికి మనం వేచి చూడక తప్పదు," అని ఆయన అన్నారు. దశలవారీగా మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందా అని అడగగా, కాబోయే ముఖ్యమంత్రి నుంచి పార్టీకి ఇంకా ఎటువంటి వివరాలు అందలేదని ఖర్గే తెలిపారు. "ఆయన (కాబోయే సీఎం) ఎనిమిది మందిని నియమిస్తారా లేక పది మందిని నియమిస్తారా అనేదానికి సంబంధించి మాకు ఇంకా ఎటువంటి ప్రతిపాదన రాలేదు. ఆ ప్రతిపాదన అందిన తర్వాత, మొదట ఒక దశ పూర్తి చేసి, ఆపై 15 రోజులు లేదా ఒక నెల గడిచాక మిగిలిన (పదవుల) కోసం రెండో దశను చేపట్టే అవకాశం ఉంది" అని ఆయన చెప్పారు. మంత్రి పదవుల ఆశావహులకు అవకాశం కల్పించే విషయంపై ప్రశ్నించగా, చర్చలు కొనసాగుతున్నాయని, అయితే అధిష్టానానికి ఇంకా ఎటువంటి నిర్దిష్ట ప్రణాళిక అందలేదని ఖర్గే తెలిపారు. "మరో దశలో మిగిలిన సభ్యులకు కూడా అవకాశం కల్పించాలనే ఆలోచన ఉంది. అటువంటి చర్చ జరుగుతోంది కానీ, కాబోయే ముఖ్యమంత్రి కచ్చితంగా ఏమని ఆలోచిస్తున్నారో మాకు ఇంకా తెలియదు. మాకు ఇంకా ఎటువంటి సమాచారం రాలేదు" అని ఆయన అన్నారు.



## సొంతనియోజకవర్గంలోనే ఎంపి కల్యాణ్ బెనర్జీపై దాడి

**కోల్‌కత్తా, మే 31:** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నేతలపై దాడుల పరంపర కొనసాగుతున్నది. టీఎంసీ నేతలపై వరుస దాడులు జరుగుతుండటం కలకలం రేపుతోంది. పార్టీ అగ్ర నేత, మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పై దాడి జరిగిన మరుసటి రోజే ఆదివారం ఉదయం మరో టీఎంసీ ఎంపీపై దాడి జరిగింది. ఆయన సొంత నియోజకవర్గంలోనే కొందరు ఆయనపై దాడికి పాల్పడ్డారు. హుగ్లీ జిల్లాలోని చండీతాలలో ఎంపీ కల్యాణ్ బెనర్జీ పర్యటిస్తుండగా ఈఘటన చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది జనాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే కొందరు ఆయన తలపై కొట్టారు. ఈ అనూహ్య పరిణామంతో ఆయన తలపట్టుకుని కిందపడిపోయారు. ఈ ఘటనతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాడికి ముందు కొందరు వ్యక్తులు కల్యాణ్ బెనర్జీకి నల్ల జెండాలు చూపిస్తూ చోర్ చోర్(దొంగ దొంగ) అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శనివారం దక్షిణ 24 పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో అభిషేక్ బెనర్జీ పర్యటనలోనూ ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు కీలక టీఎంసీ నేతలపై ఒకే తరహాలో దాడులు, నిరసనలు జరగడం రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తతలకు తావిచ్చినట్లయింది.

# వియత్నాంకు బ్రహ్మోస్ క్షిపణులు

**ఒప్పందంపై భారత్ సంతకాలు**

**ఇండోనేసియాకూ విక్రయంపై చర్చలు**






**న్యూఢిల్లీ, మే 31:** వియత్నాంకు బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేసేందుకు భారత్ ఒక ఒప్పందంపై సంతకం చేసిందని, ఇండోనేషియాతో ఇదే తరహా ఒప్పందం తుది దశలో ఉందని రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. సింగపూర్‌లో నిర్వహించిన షాంగ్రిలా డైలాగ్‌లో ప్రసంగిస్తూ, వియత్నాం ఒప్పందం ఇప్పటికే ఖరారైందని, అయితే దానిని బహిరంగంగా ప్రకటించలేదని సింగ్ చెప్పారు. 'నాకు తెలిసినంత వరకు, ఇండోనేషియా, వియత్నాం రెండింటితోనూ ఒప్పందం తుది దశలో ఉంది. వాస్తవానికి, వియత్నాంతో ఒప్పందంపై ఇప్పటికే సంతకాలు జరిగాయని భావిస్తున్నాను. బహుశా దీనిని బహిరంగంగా ప్రకటించక పోయినా, సంతకాలు జరిగిపోయాయి' అని ఆయన అన్నారు. రక్షణ సహకారం గురించి ప్రస్తావిస్తూ, విశ్వసనీయ భాగస్వాములతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నామని, ఆసియాన్ దేశాలకు భారతదేశ నిబద్ధతను ఆయన నొక్కి చెప్పారు. 'మీరు విశ్వసించే వారితోనే సాంకేతికతను పంచుకుంటారు కదా' అని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని విస్తరించడం, స్వదేశీ ఉత్పత్తిని బలోపేతం చేయడం, పటిష్టమైన సరఫరా వ్యవస్థను నిర్మించడం వంటి సంస్కరణల మద్దతుతో భారతదేశం రక్షణ తయారీ, నిర్వహణ కేంద్రంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. మరోవైపు ఇండోనేషియాకు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేసే అంశంపై చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశముందని రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు.

# అమెరికా డ్రోన్‌ను కూల్చేశాం: ఇరాన్



**టెహ్రాన్, మే 31:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. తాజాగా తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికాకు చెందిన ఎంక్యూ-1 డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ఆదివారం ప్రకటించింది.

శత్రుత్వ కార్యకలాపాలు నిర్వహించే ఉద్దేశంతో తమ జలాల్లోకి ప్రవేశించిన డ్రోన్‌ను వెంటనే గుర్తించి, గగనతల రక్షణ క్షిపణులతో కూల్చివేసినట్లు ఐఆర్‌జిసి తన ప్రకటనలో పేర్కొన్నది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. ఇటీవలి కాలంలో అమెరికా-ఇరాన్ దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరిగాయి.

గత మంగళ వారం కూడా అమెరికాకు చెందిన ఎంక్యూ-9 డ్రోన్‌ను తమ గగనతల రక్షణ విభాగాలు కూల్చి వేశాయని ఐఆర్‌జిసి తెలిపింది. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతీకారం తీర్చుకునే హక్కు తమకు ఉందని అప్పుడే ఇరాన్ హెచ్చరించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన ఒక యుద్ధ విమానంపై కూడా కాల్పులు జరిపినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఇరాన్‌పై తాము 'ఆత్మరక్షణ దాడులు' చేసినట్లు అమెరికా ప్రకటించింది.

సోమవారం దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి ప్రయోగ కేంద్రాలు, మైన్‌లను అమర్చేందుకు ప్రయత్నిస్తున్న పడవలపై దాడులు చేసినట్లు యుఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్రకామ్) తెలిపింది. తమ దళాలను ఇరాన్ నుంచి వచ్చే ముప్పుల నుంచి కాపాడుకోవడానికే ఈ దాడులు నిర్వహించామని, కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ తమ దళాల రక్షణకు కట్టుబడి ఉన్నామని సెంట్రకామ్ ప్రతినిధి టిమ్ హాకిన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంతేకాకుండా గురువారం రాత్రి కూడా ఇరాన్‌లోని ఒక సైనిక స్థావరంపై అమెరికా దాడులు నిర్వహించింది.

# పెట్రో ఉత్పత్తులపై విండ్‌ఫాల్ ట్యాక్స్ తగ్గింపు



**న్యూఢిల్లీ, మే 31:** ఆయిల్ కంపెనీలకు ఉపశమనం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులపై విండ్‌ఫాల్ గైన్స్ పన్నును కేంద్రం తగ్గిస్తూ ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసింది. పెట్రోలియం ఎగుమతులపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ డ్యూటీని లీటరుకు రూ.1.5 చొప్పున తగ్గించింది. డీజిల్ ఎగుమతులపై లీటరుకు రూ.13.5గా నిర్ణయించారు. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ఎగుమతులపై లీటరుకు రూ.9.50 పన్ను విధించనున్నారు. సవరించిన రేట్లు జూన్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దేశీయ మార్కెట్‌లో విక్రయించే పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీలో మాత్రం ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులకే ఈ సవరణ వర్తిస్తుందని స్పష్టం చేసింది. మరో కీలక నిర్ణయం కూడా కేంద్రం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధించే రోడ్డు, మౌలిక సదుపాయాల సెస్‌ను పూర్తిగా తగ్గించింది. ఈ చర్య ఎగుమతిదారులపై పన్ను భారం తగ్గించనుంది. విండ్‌ఫాల్ పన్ను అంటే దేశీయ మార్కెట్‌లో ఇంధన లభ్యతను నిర్ధారించడం, అంతర్జాతీయ ధరల వ్యత్యాసం వల్ల ఎగుమతిదారులు అధిక లాభాలు పొందకుండా నియంత్రించడానికి కేంద్రం ఈ విండ్‌ఫాల్ పన్నును ప్రవేశపెట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో హెచ్చుతగ్గుల ఆధారంగా ఈ రేట్లను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తుంటుంది. ప్రస్తుతం గ్లోబల్ చమురు మార్కెట్లు కొంత స్థిరత్వం దిశగా పయనిస్తుండటంతో ప్రభుత్వం విండ్‌ఫాల్ పన్నును తగ్గించాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# సంక్షిప్తంగా..

## సిడిఎస్‌గా రాజా సుబ్రమణి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ,మే 31:** భారత నూతన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సిడిఎస్‌గా జనరల్ రాజా సుబ్రమణి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం భారత మాజీ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. దాంతో మిలిటరీ థియేటరైజేషన్ బాధ్యతలను ఇక నుంచి సుబ్రమణి పర్యవేక్షించనున్నారు. వీటి ద్వారానే భారత త్రివిధ దళాల్లో సమన్వయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. జనరల్ రాజా సుబ్రమణికి చైనా, పాకిస్థాన్ అంశాల్లో నైపుణ్యం కలిగిన అధికారిగా సైనిక వర్గాల్లో పేరుంది. నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటేరియట్‌కు మిలిటరీ అడ్వైజర్‌గా కూడా పనిచేశారు. వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. తాజా బాధ్యతల్లో ఆయన ఇంటిగ్రేటెడ్ మిలిటరీ కమాండ్స్ ఏర్పాటుతో థియేటరైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది.

## 30కి.మీ మేర స్తంభించిన చార్‌ధామ్ ట్రాఫిక్



**డెహ్రాడూన్, మే 31:** ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. చార్‌ధామ్ యాత్రలో భాగంగా బద్రీనాథ్ వెళుతున్న భక్తులు భారీ ట్రాఫిక్‌జామ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారాంతపు సెలవులు, యాత్రి కుల రద్దీ భారీగా పెరగడంతో కేదార్‌నాథ్, జోషి మఠ్, గోవింద్ ఘాట్స్ సమీపంలోని బద్రీనాథ్ మార్గం అలాగే కేదార్‌నాథ్‌కు దారితీసే సోన్ ప్రయాగ్ వంటి కీలక మార్గాల్లో తీ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ముఖ్యంగా జోషిమఠ్ నుండి బద్రీనాథ్ వరకు 25 నుండి 30 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో యాత్రికులు గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది.

## కులూ జిల్లాలో తుపాకీ కాల్పుల కలకలం

**సిమ్లా, మే 31:** హిమాచల్ ప్రదేశ్‌లోని కులూ జిల్లాలో తుపాకీ కాల్పులు కలకలం రేపింది. పర్యాటక ప్రాంతమైన కసోల్ పర్యాటకులతో సందడిగా మారింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ప్రసిద్ధ గ్రీన్ వ్యాలీ హోటల్‌లో ఒక విషయంపై రెండు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగింది. అది ఘర్షణగా మారడంతో పంజాబ్‌కు చెందిన ఒక పర్యాటకుడు పిస్టల్ తీసి కాల్పులు జరిపాడు. అయితే స్థానికుడైన వ్యక్తి కాలికి తగలడంతో గాయమైంది. దీంతో బాధతో అతడు కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత హోటల్ పార్కింగ్ ప్రాంతం నుంచి ఆ వ్యక్తి బయటకు వెళ్తుండగా కాల్పులు జరిపిన పర్యాటకుడు చేతిలోని గన్‌తో అనుసరించాడు. అతడు మరోసారి పిస్టల్ గురిపెట్టగా పంజాబ్‌కు చెందిన ఇతర పర్యాటకులు అడ్డుకున్నారు.

## బాబాగా మారాలని జననాంగం కోసుకున్న ప్రబుద్ధుడు..

**ఛతార్‌పూర్, ఎంపి, మే 31:** ప్రాపంచిక సుఖాలను వదిలిపెట్టి భక్తి మార్గంలో వెళ్లాలనుకుని బాబాగా మారాలని భావించిన ఓ వ్యక్తి తన జననాంగాన్ని గొడ్డలితో నరుక్కొని బావిలో పడేశాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాం మిలాన్ అనే ఓ రైతు (42) పాప భీతి నుంచి విముక్తి పొంది సన్యాస జీవితాన్ని గడపాలని, అలాగే ప్రాపంచిక కోరికలకు దూరంగా ఉండాలని ఆకాంక్షించి తీవ్రమైన మానసిక వ్యథకు లోనయ్యాడు. తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన సదరు వ్యక్తి గొడ్డలితో తన జననాంగాన్ని కట్ చేసుకోవడంతో తీవ్ర రక్తస్రావం అయింది. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్‌లో తెలిపాడు. వెంటనే బాధితుడిని కుటుంబ సభ్యులు ఛతర్‌పూర్ జిల్లా దవాఖానకు తరలించారు.

## హత్యకేసు నిందితుడు ఎన్‌కౌంటర్



**ఘజియాబాద్,మే 31:** ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ పట్టణంలో సంచలనం సృష్టించిన 17 ఏళ్ల బాలుడు సూర్యప్రతాప్ చౌహాన్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అసద్ ఈ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకునేందుకు యత్నించిన అసద్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. తీవ్రంగా గాయపడిన అసద్ ఆసుపత్రిలో మంణించాడు. ఈ ఆపరేషన్‌లో ఒక పోలీస్ కానిస్టేబుల్‌కు కూడా గాయాలయ్యాయి. బక్రీద్ పండుగ రోజున ఖోడా పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్యప్రతాప్ చౌహాన్‌ను అసద్, అతడి అనుచరులు కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# 18 యేళ్లుగా సర్కారు నౌకరీకోసం ఎదురుచూపులు

## రిటైర్‌మెంట్ వయసు దాటాకా చేతికి అందిన అపాయింట్‌మెంట్



**మలప్పురం, మే 31:** ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన ఓ వ్యక్తికి, సరిగ్గా ఉద్యోగ విరమణ వయసు దాటాక నియామక పత్రం చేతికి అందిన సంఘటన కేరళలో చోటుచేసుకుంది. 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (పీఎస్‌సీ) పంపిన ఈ లేఖ సంతోషానికి బదులు ఆయనకు తీరని వేదనను మిగిల్చింది. మలప్పురం జిల్లా కాళికావుకు చెందిన అబ్దుల్ మజీద్ 2005లో పార్ట్ టైమ్ జూనియర్ అరబిక్ టీచర్ పోస్టు కోసం పీఎస్‌సీ నిర్వహించిన పరీక్ష రాశారు. ఆ తర్వాత విడుదలైన ర్యాంక్ జాబితాలో ఆయన పేరు కూడా ఉంది. ఆ ర్యాంక్ లిస్ట్ గడువు 2008లోనే ముగిసిపోయింది. దీంతో ఉద్యోగంపై ఆశలు వదులుకున్న మజీద్‌కు, గత నెలలో అనూహ్యంగా పీఎస్‌సీనుంచి నియామక ఉత్తర్వు (అడ్వైజ్ మెమో)అందింది. ఇది చూసి ఆయన ఆనందించాలో, బాధపడాలో తెలియని స్థితిలో పడిపోయారు. ఈ పోస్టుకు సంబంధించి పలుమార్లు నోటిఫికేషన్లు ఇచ్చినా అర్హులైన అభ్యర్థులు దొరకలేదని తెలుస్తోంది. దీంతో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేసేందుకు అధికారులు పాత ఫైళ్లను పరిశీలించి, మజీద్‌ను ఎంపిక చేశారు. ఈ పరిణామంపై మజీద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం నా కల. కానీ దానిని నెరవేర్చుకోవడానికి పీఎస్‌సీ 18 ఏళ్లు తీసుకుంది. ఇప్పుడు నేను ఉద్యోగంలో చేరే వయసు కూడా దాటిపోయాను. ఈ లేఖతో నాకేం ప్రయోజనమని ఆయన వాపోయారు. నిబంధనల ప్రకారం, నియామక పత్రం అందిన మూడు నెలల్లోగా ఉద్యోగంలో చేరాలి. మజీద్ ఎస్ఎస్ఎల్‌సీ సర్టిఫికెట్ ప్రకారం ఆయన పుట్టిన తేదీ 1966 మే 27. అంటే, ఈ ఉత్తర్వు అందే సమయానికే ఆయనకు 60 ఏళ్లు సమీపించాయి. ఇప్పటికే ఆయన అధికారికంగా ఉద్యోగ విరమణ వయసును దాటేశారు. దీంతో సాంకేతికంగా ఆయన ఆ ఉద్యోగంలో చేరే అర్హతను కోల్పోయి దశాబ్దాల కల చేతికి అందినట్టే అంది చేజారి ఆయనకు నిరాశనే మిగిల్చింది.

**లోయలో పడిన టూరిస్టు ట్యాక్సీ**

## డ్రైవర్,ఇద్దరు చిన్నారులు సహా 8 మంది మృతి

**సిమ్లా, మే 31:** హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులతో వెళ్తున్న ఓటూరిస్టు ట్యాక్సీ అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో డ్రైవర్, ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఎనిమిది మంది మృతిచెందారు. మృతుల్లో బెంగళూరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రెండు కుటుంబాల వాళ్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చంబా జిల్లాలోని బైరాగఢ్‌సచ్ పాస్ మార్గంలో కాలాబన్ సమీపంలో ఈ విషాదం జరిగింది. బెంగళూరుకు చెందిన ఓ కుటుంబం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మరో కుటుంబం వేసవి సెలవుల కోసం డల్హౌసీ హిల్‌స్టేషన్‌కు వచ్చారు. అక్కడే ఓ ట్యాక్సీని అద్దెకు తీసుకుని, మంచు పర్వతాలను చూసేందుకు సచ్ పాస్ మార్గంలో బయలుదేరారు. అయితే వారు తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన ట్యాక్సీ యజమాని వాహనానికి ఉన్న జీపీఎస్ సిగ్నల్‌ను ట్రాక్ చేశాడు. కాలాబన్ సమీపంలో వాహనం కదలకుండా ఒకే చోట ఉన్నట్లు చూపించడంతో అనుమానంతో పోలీసులకు సమాచారం అందించాడు. పరిశీలనలో వాహనం లోయలో పడిపోయినట్లు తేలింది. ప్రమాదం జరిగిన ప్రాంతం మారుమూల ప్రాంతం కావడం, అక్కడ ఎలాంటి మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్స్ లేకపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ ఘటనపై హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎనిమిది మందితో వెళ్తున్న వాహనం లోయలో పడిపోవడం అత్యంత బాధాకరమని, స్థానిక యంత్రాంగం, ప్రజల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# బ్యూఫోర్ట్ క్యాజిల్‌ను స్వాధీనంచేసుకున్న ఇజ్రాయెల్



**బీరూట్, మే 31:** దక్షిణ లెబనాన్‌లోని బ్యూఫోర్ట్ క్యాజిల్‌ను ఇజ్రాయెల్‌కు చెందిన గోలానీ బ్రిగేడ్ దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. అనంతరం బ్యూఫోర్ట్ క్యాజిల్‌పై ఇజ్రాయెల్ పతాకాలను ఎగరవేశాయి. 1982లో లెబనాన్‌తో తొలి యుద్ధంలో ఇజ్రాయెల్ దళాలు ఈ కోటను మొదటిసారి స్వాధీనం చేసుకొన్నాయి. అప్పుడు కూడా గోలానీ బ్రిగేడ్ దళాలే పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్ దళాలతో పోరాడి కోటను ఆక్రమించాయి. నాటి నుంచి 2000 సంవత్సరం వరకు ఈ కోట ఇజ్రాయెల్ ఆధీనంలోనే ఉంది. ఆ తర్వాత లెబనాన్ ఆధీనంలోకి వచ్చింది. తాజాగా ఇజ్రాయెల్‌పై హమాస్ దళాలు భారీగా దాడులు చేసిన మర్నాడే తిరిగి ఈ కోటను ఐడీఎఫ్ స్వాధీనం చేసుకుంది. దక్షిణ లెబనాన్, ఉత్తర ఇజ్రాయెల్‌పై నిఘా పెట్టడానికి ఈ కోట అత్యంత వ్యూహాత్మక ప్రదేశం. ఈ ప్రాంతంలోని రాకెట్ లాంచింగ్ వ్యవస్థలపై తాము దృష్టి పెట్టబోతున్నట్లు ఇజ్రాయెల్ బలగాలు వెల్లడించాయి. బ్యాటిల్ ఆఫ్ బ్యూఫోర్ట్ ముగిసిన 44 ఏళ్ల తర్వాత ఇజ్రాయెలీ దళాలు తిరిగి ఆ కోటపై పతాకాలను ఎగురవేశాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. ఈ కోటను స్వాధీనం చేసుకోవడానికి యుద్ధ విమానాల సాయంతో ఇజ్రాయెల్ దళాలు భారీ ఎత్తున బాంబింగ్ నిర్వహించాయి. అదేవిధంగా భూతల పోరాటం కూడా చేసి చివరకు కోటను దక్కించుకున్నాయి.

# డబ్బుసంచితో చెట్టుపైకి ఉడాయించిన కోతి

## కరెన్సీనోట్లు కిందికి విసిరేసిన వైనం

**బులంద్‌షహర్, మే 31:** ఉత్తరప్రదేశ్‌లో ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. ఒక కోతి చెట్టుపై నుంచి రెండు లక్షల రూపాయల నోట్లు కురిపించిన వైనంసోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఉత్తర్ ప్రదేశ్, బులంద్ షహర్ ప్రాంతానికి చెందిన ఒక లాయర్ కచేరి రోడ్‌లో వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఆ లాయర్ ఒక ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ కోసం రూ.2లక్షల నగదు ఉన్న బ్యాగును చేతిలో పట్టుకుని నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఉన్నట్లుండి ఒక కోతి వెనుక నుంచి వచ్చి ఆ బ్యాగును ఎత్తుకుని పోయింది. దగ్గర్లో ఉన్న ఒక చెట్టు పైకి ఎక్కింది. ఆ బ్యాగ్ ఓపెన్ చేసి, అందులో ఉన్న కరెన్సీ నోట్లను చెట్టు పైనుంచి కిందికి విసిరేయడం షురూచేసింది. అలా రూ.500 నోట్లను వరుసగా కిందికి విసిరేస్తూనే ఉంది. కిందే ఉన్న లాయర్, అతడి అసిస్టెంట్ ఏమీ చేయలేక చూస్తుండిపోయారు. ఇదే క్రమంలో చెట్టుపైనుంచి రూ.500 కరెన్సీ నోట్లు కింద పడటం చూసిన స్థానికులు కొందరు అక్కడికి వచ్చి ఆ నోట్లను ఏరుకున్నారు. ఇంకొందరు ఆ నోట్లను తీసి, లాయర్‌కు అప్పగించారు. కొంతసేపటి తర్వాత ఒక వ్యక్తి ఆ చెట్టు పైకి ఎక్కి, కోతిని భయపెట్టేందుకు ప్రయత్నించాడు. అలా కొంతసేపు ప్రయత్నించిన తర్వాత ఆ కోతి నోట్లున్న బ్యాగును అక్కడే వదిలేసి వెళ్లిపోయింది. అనంతరం ఆ బ్యాగును ఎలాగోలా లాయర్ తీసుకున్నాడు. కానీ, ఈలోపే ఆ రూ.2 లక్షల నోట్లలో చాలా వరకు కోతి కింద పడేసింది. కొందరు ఆ నోట్లను తీసుకుని వెళ్లిపోయారు. ఇంకొందరు తిరిగిచ్చారు. అందరిదగ్గరి నుంచి నోట్లు కలెక్ట్ చేసి, కింద పడ్డ నోట్లను ఏరిన తర్వాత చూస్తే కొంత నగదు తగ్గింది. ఈ విషయంపై అతడు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాడు. ఈ తతంగం మొత్తం అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డైంది. మరికొందరు తమ సెల్‌ఫోన్లలో రికార్డ్ చేశారు.

## దక్షిణ కోస్తా రైల్వే సిపిఆర్ఓగా బాలాజీ కిరణ్



**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ అధికారి వై బాలాజీ కిరణ్ దక్షి ణ కోస్తా రైల్వే ప్రధాన ప్రజా సంబంధాల అధికారి (సిపిఆర్ఓ)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. బాలాజీ కిరణ్ నవంబర్ 2025 నుంచి దక్షి ణ కోస్తా రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌కమ్ సెక్రటరీ టు జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ రైల్వేల్లో ట్రాఫిక్, కమర్షియల్ విభాగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన గుంతకల్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తిరుపతి జిల్లా వెంకటగిరికి చెందిన బాలాజీ కిరణ్ శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (స్కిట్)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో బిటెక్ పట్టా పొందారు. అనంతరం ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంబిఎ పూర్తి చేయడంతో పాటు, పొలిటికల్ సైన్స్ ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలను కూడా సాధించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని నాయుడుపేటకు చెందిన ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. నాయుడుపేటలో "ఆశయ" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసుల్లో చేరకముందు సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. ఢిల్లీలోని శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్‌గా సేవలందిస్తూ, అనేక మంది సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు మార్గదర్శకత్వం వహించారు. తన విస్తృత పరిపాలనా అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యం, సమర్థమైన కమ్యూనికేషన్ సామర్థ్యాలతో వై. బాలాజీ కిరణ్ దక్షి ణ కోస్తా రైల్వే ప్రజా సంబంధాలు, మీడియా అనుసంధాన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తారని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## నేడు తిరుపతి- రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ కోస్తా రైల్వే గుంతకల్ డివిజన్ ఆధ్వర్యంలో తిరుపతి-రక్సౌల్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవం సోమవారం లాంఛనంగా తిరుపతిలో జరగనుంది. ఈ కార్యక్రమం నేటి ఉదయం 8:15 గంటలకు తిరుపతి రైల్వే స్టేషన్‌లో నిర్వహించనున్నారు. తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు ఈ రైలు తొలి ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభించనున్నారు. గతంలో ప్రత్యేక రైలుగా నడిచిన ఈ సేవకు శాశ్వత రూపం కల్పిస్తూ రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైలుగా ప్రవేశపెడుతున్నారు. ఈ రైలు తిరుపతి నుండి బయలుదేరి రేణిగుంట, కడప, గుంతకల్, రాయచూర్, వికారాబాద్ మార్గాల మీదుగా ప్రయాణించి సాయంత్రానికి సికింద్రాబాద్ చేరుకుంటుంది. అనంతరం చర్లపల్లి, కాజీపేట, మంచిర్యాల, బిలాస్‌పూర్, రాంచీ, చిత్తరంజన్ తదితర ప్రధాన స్టేషన్ల మీదుగా సుమారు 2,795 కిలోమీటర్లు ప్రయాణించి రక్సౌల్ జంక్షన్ చేరుకుంటుంది. ఈ వివరాలను మండల వాణిజ్య అధికారి, గుంతకల్ స్టేషన్ డైరెక్టర్ మోహన కృష్ణ వెల్లడించారు.

## ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**తిరుమల, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి పలు రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. జూన్ 2వ తేదీ నుండి కళాశాలలో దరఖాస్తులు జారీ చేస్తారు. పూర్తిచేసిన దరఖాస్తులను జూన్ 30వ తేదీ వరకు స్వీకరిస్తారు. కళాశాలలో ఫుల్ టైమ్ / పార్ట్‌టైమ్ వ్యవధి గల కోర్సులలో గాత్రం, వీణ, వేణువు, వయోలిన్, నాదస్వరం, డోలు, భరతనాట్యం, కూచిపూడి నృత్యం, హరికథ, మృదంగం, ఘటం విభాగాలున్నాయి. బి.మ్యూజిక్, బి.డ్యాన్స్, విశారద, ప్రవీణ కోర్సులున్నాయి. ఎస్వీ నాదస్వర పాఠశాలలో సర్టిఫికేట్, డిప్లొమా రెగ్యులర్ కోర్సులతోపాటు సాయంత్రం కళాశాల పార్ట్‌టైమ్ కోర్సులున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల కార్యాలయ పనివేళల్లో 50 రూపాయలు చెల్లించి దరఖాస్తు పొందొచ్చు. రెగ్యులర్ కోర్సులకు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సాయంత్రం కళాశాలకు 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. రెగ్యులర్ కోర్సు చదివే విద్యార్థులకు మాత్రమే నిబంధనలకు లోబడి హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుంది. ఇతర వివరాలకు 08772 264597, 98483 74408, 94407 93205, 96427 96991 నంబర్లలో సంప్రదించగలరు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- 89777 79471కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వండి

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఆదివారం పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవస్థలో లోటుపాట్లు, ఓల్టేజ్ మార్పులు, బిల్లింగ్, సోలార్ నెట్ మీటరింగ్, ఓపెన్ యాక్సెస్‌తోపాటు భద్రతా అంశాలకు సంబంధించిన సమస్యలను పారిశ్రామిక వినియోగదారులు చర్చించేందుకు వీలుగా ప్రతి సోమవారం డయల్ యువర్ సిఎండి నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు 89777 79471 ఫోన్ నంబరుకు కాల్ చేసి విద్యుత్ సమస్యకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాల్సి వుంటుందని తెలియజేశారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. తిరుపతి: 87126 52679, చిత్తూరు: 79931 47979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 94408 17449, కడప: 08562 242457, కర్నూలు: 73826 14308, నంద్యాల: 73826 18976, అనంతపురం: 91547 90350, శ్రీసత్యసాయి: 99637 07847.

## తిరుపతి జిల్లా వ్యాప్తంగా సెక్షన్30 అమలు

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ 1861లోని సెక్షన్30 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సబ్‌డివిజనల్ పోలీస్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా తిరుపతి, తిరుమల ప్రాంతాలకు దేశ విదేశాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వేంకటేశ్వర స్వామి దర్శనార్థం తరలివస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు నేటి నుండి నెలరోజుల పాటు అమల్లో ఉంటాయి. ఈ కాలంలో తిరుపతి జిల్లా పరిధిలో ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు ఇతర సామూహిక కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు సంబంధిత పోలీస్ అధికారుల అనుమతితో పాటు సంబంధిత సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి (ఎస్‌డిపిఒ) కార్యాలయం నుండి ముందస్తు లిఖితపూర్వక అనుమతి పొందడం తప్పనిసరి. ప్రజా రహదారులు, కూడళ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఒకేసారి వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే వివాహాలు, అంత్యక్రియలు, సంప్రదాయ కుటుంబ కార్యక్రమాలకు ఈ ఉత్తర్వులు వర్తించవని స్పష్టం చేశారు.

# 10 నుంచి సిపిఐ రాష్ట్ర రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు

### - సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 10వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని స్నేహ గార్డెన్‌లో పార్టీ శ్రేణులకు రాష్ట్రస్థాయి రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య వెల్లడించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరవుతారన్నారు. మార్క్సిస్టు అధ్యయన కేంద్రాల నుంచి ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై బోధించేందుకుగాను అనేక మంది ప్రముఖులు ఉపాధ్యాయులుగాను, ఎపి, తెలంగాణ నుంచి మేధావులు విచ్చేస్తారని తెలిపారు. విజయవాడ దాసరి భవన్‌లో ఆదివారం ఈశ్వరయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రంలోని 28 జిల్లాల నుంచి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు ప్రతినిధులుగా హాజరవుతారని తెలిపారు. వర్తమాన రాజకీయ అంశాలపై, ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ స్థితిగతులపైన అధ్యయనం చేసేందుకుగాను కేంద్రంలోని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టేందుకుగాను, భవిష్యత్తు పోరాటాలకు మరింత సన్నద్ధమయ్యేందుకు ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని అన్నారు.

**రైతాంగ సమస్యలపై పోరాటానికి సంఘీభావం:** రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యాన జూన్ 1వ తేదీన జరిగే పోరాటానికి సిపిఐ రాష్ట్ర సమితి సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. రైతాంగ సమస్యలపై చంద్రబాబు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నదేగాని, రైతులు పండించిన పంటలకు కల్పించడంలో విఫలమైందన్నారు. మొక్కజొన్న, వర్జీనియో పొగాకులకు గిట్టుబాటు ధరలు లేకపోయాయన్నారు. ఖోఖో నుంచి దానిమ్మ, బత్తాయి రైతుల వరకు ఆందోళనతో ఉన్నారన్నారు. మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు ఆర్భాటపు వ్యాఖ్యలేగానీ, రైతాంగ సమస్యల పరిష్కానానికి నిర్దిష్టమైన ప్రకటన ఒక్కటీ చేయకపోవడం దారుణమని అన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల అంశంలోను, అన్నదాత సుఖీభవలోను ఈ ప్రభుత్వం రైతుల పట్ల మోసపూరిత విధానాల్ని అవలంబిస్తోందని ఈశ్వరయ్య మండిపడ్డారు.

**నేటి నుంచి పెట్రోల్ ధరల పెంపుపై నిరసనలు:** జూన్ 1 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రంలోని పది వామపక్షాల నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిరసిస్తూ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పది వామపక్షాల నేతృత్వంలో రాస్తారోకోలకు పిలుపునిచ్చినట్లు వివరించారు.

## మంజీరా నదిలో మునిగి ఇద్దరు గొర్రెల కాపర్లు మృతి

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా పోతంగల్‌లో విషాదం చోటుచేసుకుంది. స్థానిక గొర్రెల కాపర్లు గొర్రెలను మేపేందుకు మంజీరా నదికి వచ్చి, వాటిని నీటిలో కడుగుతున్న క్రమంలో ఇద్దరు నీటిలో మునిగి మరణిం చారు. ఉదయం పది గంటల సమయంలో జరిగిన ఈ ఘటన పోతంగల్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాలు ఇలావున్నాయి. పోతంగల్‌కు చెందిన గంగారం(50), గంగొండ(43)తోపాటు మరికొందరు తమ గొర్రెలను తోలుకుని సమీపంలోని మంజీరా నది వద్దకు వచ్చారు. ఇక్కడికి వారు నిత్యం వస్తుంటారు. గొర్రెలను మేత కోసం తీసుకురాగా ఇదే సమయంలో నదిలో వాటిని కడుగుతున్న క్రమంలో గంగారం అక్కడే వున్న ఓ గుంతలో మునిగి పోగా అతన్ని కాపాడేందుకు గంగొండ నీటిలో దూకాడు. అయితే ఇద్దరికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయారు. దూరంగా వున్న మిగతా వారు దీనిని గమనించి గ్రామస్థులకు సమాచారం అందించగా వారు వెంటనే రంగంలో దిగి పోలీసుల సహాయంతో నీటిలో మునిగిపోయిన గంగారాం, గంగొండను బయటకు తీసుకువచ్చారు. అయితే అప్పటికే వారు చనిపోయారు. దీనిపై కోటగిరి పోలీసులు కేసు నమోదు చేసి నీటి లో మునిగి చనిపోయిన గొర్రెల కాపర్లు గంగారాం, గంగొండల మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేయించిన తరువాత వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన పోతంగల్ గ్రామంలో విషాదం నింపింది. దీనిపై కోటగిరి ఎస్ఐ సునిల్ విచారణ చేస్తున్నారు.

## 'దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా లేదు'

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** హైందవ ధర్మాన్ని విడిచిపెట్టి ఇతర మతాలను స్వీకరించిన వారికి షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రిజర్వేషన్లు వర్తించవని, దళిత క్రైస్తవులకు ప్రస్తుతం రాజ్యాంగబద్ధంగా ఎస్సీ హోదా లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్ పేర్కొన్నారు. ఈ అంశంపై దేశంలోని న్యాయ స్థానాలు పలుమార్లు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ కొందరు రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు. కోర్టుల తీర్పులు, రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజల్లో ఆశలు కల్పించడం అవివేకమని అన్నారు. ప్రత్యేకించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత క్రైస్తవులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తోందని దేవానంద్ ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సున్నితమైన సామాజిక అంశాలను ఉపయోగించుకోవడం బాధ్యతా రాహిత్యమని వ్యాఖ్యానించారు. చట్టాలు, న్యాయస్థానాల తీర్పులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# వైఎస్ విగ్రహం ధ్వంసం నంద్యాలలో ఉద్రిక్తత

**నంద్యాల(సిటీ), మే 31 ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. విగ్రహ ధ్వంసం జరిగినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై అధికారుల నిర్లక్ష్యం ఉందని, ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి రాకపోవడం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసిపి) శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటన వెనుక ఉన్న నిందితులను గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారని, శాంతిభద్రతల పరిరక్షణలో యంత్రాంగం వైఫల్యం చెందిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శలు వినిపిస్తున్నాయి. విగ్రహ ధ్వంసం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా ప్రభుత్వం స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిందితులతో పాటు వారి వెనుక ఉన్న సూత్రధారులను కూడా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వైసిపి శ్రేణులు హెచ్చరించాయి.

## వైఎస్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతా: షర్మిల



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతానని కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె హెచ్చరించారు. ఈ ఘటనను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నంద్యాలలోని శ్రీనివాస సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహంపై ఓ వ్యక్తి దాడి చేసి ధ్వంసం చేశాడని షర్మిల తెలిపారు. పట్టపగలు ఈ ఘటన జరుగుతుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకపోవడం హేయమైన చర్య అని ఆమె విమర్శించారు. దాడి చేసిన వ్యక్తికి మానసిక స్థితి బాగోలేదని చెప్పి పోలీసులు చేతులు దులుపుకోవడం సరికాదని అన్నారు. ఇది చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపు ఉందని షర్మిల ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి ఘటనలను చూస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ విగ్రహాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడితో పాటు, అతని వెనుక ఉన్న శక్తులెవరో తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పాత విగ్రహం స్థానంలో వెంటనే కొత్తది ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో నంద్యాలలో అదే సెంటర్‌లో తాను ఆమరణ దీక్షకు దిగుతానని స్పష్టం చేసారు.

## రోడ్డు ప్రమాదంలో సిమ్స్ హాస్పిటల్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**తడ, మే 31 ప్రభాతవార్త:** సిమ్స్ హాస్పిటల్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారణ మునుస్వామి యాదవ్ ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తిరుపతి నుండి స్వగ్రామం మాంబట్టు గ్రామంలో దేవాలయంలో జరుగుతున్న పూజలో పాల్గొనేందుకు వెళుతున్న సమయంలో మాంబట్టు అపాచీ రోడ్డు వద్ద ప్రయాణిస్తున్న కారు వెనుక టైరు పగలడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వేప చెట్టును కారు ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న డాక్టర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సిమ్స్ హాస్పిటల్ నందు ఎందరికో వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడిన మునస్వామి డాక్టర్ మరణం స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల్లోనే కాక తిరుపతి జిల్లాలో నిరుపేదలకు అనారోగ్య సమస్య తలెత్తితే మొదటగా గుర్తొచ్చే పేరు మునుస్వామి డాక్టర్ తిరుపతికి వెళితే మునుస్వామి డాక్టర్ అన్ని చూసుకుంటారనే భావన ప్రజల్లో ఉంది వైద్యం అందించడమే కాకుండా వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చి ఆర్థిక సహాయం అందించేవారు. సోమవారం ఉదయం 9 గంటలకు వారి స్వగ్రామం తడ మండలం మాంబట్టు నందు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

**నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయశ్రీ:** డాక్టర్ మునుస్వామి మృతదేహానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాళులర్పించారు. డాక్టర్ కుటుంబ సభ్యు లను ఓదార్చారు. ప్రమాదా నికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వైద్యరంగంలో డాక్టర్ మునుస్వామి ఎనలేని సేవలు అందించారని ఎందరో ప్రాణాలను నిలబెట్టారని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప మనసున్న వ్యక్తిని కోల్పోవడం వైద్య రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.



## బస్సు ప్రమాదంలో గాయపడిన వారి ఆరోగ్యంపై మంత్రి సత్యకుమార్ ఆరా

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** గాజువాక ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.

క్షతగాత్రులకు అండగా ఉండాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఈ క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షిస్తుండాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్‌ను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

ఆదివారం విశాఖపట్నంలో కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాధితుల తాజా ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యంపై వైద్యులు, జిల్లా అధికారులతో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ఈ ప్రమాదంలో గాయపడిన 9 మందిలో 8 మందికి కేజీహెచ్‌లో వైద్యం అందిస్తున్నామని మంత్రికి వైద్యులు తెలిపారు.

మరొకరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వివరించారు. వీరందరికీ వైద్య చికిత్స కొనసాగుతుందన్నారు. వారిలో ఒకరికి శస్త్ర చికిత్స చేసే అవకాశం ఉందని తెలిపారు. అయితే వీరిందరి ఆరోగ్యం నిలకడగా ఉందని ఈ సందర్భంగా వైద్యులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన మూడు మృతదేహాలకు పోస్ట్‌మార్టం పూర్తయిందని.. వాటిని వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశామని మంత్రికి వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు మంత్రి సత్య కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గాజువాక రోడ్డు ప్రమాదం బాధాకరం

- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం నగరంలోని గాజువాక శ్రీనగర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నుంచి రామభద్రాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో జరిగిన ఈ ప్రమాదం లో ఇద్దరు మహిళలు, ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఏడుగురు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వైయస్ జగన్ ప్రార్థించారు.

## ఘట్టమనేని కృష్ణకు సిఎం చంద్రబాబు నివాళి



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** సూపర్ స్టార్, మాజీ ఎంపి ఘట్టమనేని కృష్ణ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమకు కృష్ణ చేసిన సేవలను ఆయన కొనియాడారు. నటుడిగా, దర్శకుడిగా, సాహసోపేత నిర్మాతగా కళామతల్లికి విశిష్ట సేవలందించారని సిఎం ప్రశంసించారు. నూతన సాంకేతికతలను తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయం చేసి కొత్త పుంతలు తొక్కించారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు పోస్టు చేశారు. "తెలుగు సినీ పరిశ్రమకు నటుడిగా, దర్శకుడిగా, సాహసోపేత నిర్మాతగా విశిష్ట సేవలందించిన పద్మభూషణ్ కృష్ణ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటున్నాం. నూతన సాంకేతికతలను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ సినీ రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయం. అభిమానుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన ఆ మహానటుడికి నివాళి" అంటూ పోస్టు చేశారు.

## టిడ్కో ఇళ్ల నిర్మాణానికి రూ.273.79 కోట్లు

**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో హౌసింగ్ సముదాయాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.273.79 కోట్ల విడుదలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

## శరవేగంగా తుడా టవర్స్ నిర్మాణం



**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి నగరానికే తలమానికంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా చైర్మన్ సి. దివాకర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణంలో కలియతిరుగుతూ ప్రతి దశను నిశితంగా గమనించారు. ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులకు పలు కీలక సూచనలు, సలహాలు జారీ చేశారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని తుడా చైర్మన్ తేల్చి చెప్పారు. నగర ప్రజలకు, వ్యాపార వర్గాలకు వీలైనంత త్వరగా ఈ టవర్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని, అందుకోసం పనుల వేగాన్ని రెట్టింపు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టును నూటికి నూరు శాతం పూర్తి చేయాలని, పనుల్లో ఎలాంటి జాప్యాన్ని లేకుండ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. భవిష్యత్ రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన, పకడ్బందీ పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. భవనం నలుమూలలా గాలి, వెలుతురు పుష్కలంగా వచ్చేలా నిర్మాణ ప్రణాళికను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అత్యాధునిక అగ్నిమాపక భద్రతా వ్యవస్థను అత్యవసర మార్గాలను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్మించాలన్నారు. నిర్మాణంలో పాలుపంచుకుంటున్న ప్రతి కార్మికుడి ప్రాణరక్షణ ముఖ్యమని, నిర్మాణ ప్రదేశంలో విధిగా రక్షణ చర్యలు, పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ఎస్ఇ రవీంద్రయ్య, భూసేకరణ అధికారి సుజన, తుడా ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిలో ప్లాట్ల సమస్య పరిష్కరించాలి

- సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

**తిరుపతి, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా శెట్టిపల్లి లేఔట్‌లో పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల సమస్యను తక్షణం పరిష్కరించాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో శెట్టిపల్లి బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అధికారులు ఇచ్చిన హామీల మేరకు రిజిస్ట్రేషన్ చేసుకుని, పత్రికల్లో ప్రకటనల ఆధారంగా అర్హత పొందిన ప్రతి ప్లాటుదారునికి ప్లాట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అప్పట్లో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు అన్ని అర్హులైన ప్లాటుదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శెట్టిపల్లి సమస్యను పూర్తిగా పరిష్కరించామని ప్రకటిస్తున్నప్పటికీ, ఇంకా అనేక మంది తమకు ప్లాట్లు కేటాయించలేదని వినతులు అందజేస్తుండటం సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని స్పష్టం చేస్తోందన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి కనీసం 2 సెంట్ల స్థలం కేటాయించాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో పలువురు ప్లాటుదారులు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వానికి కోట్ల రూపాయలు చెల్లించినప్పటికీ, ఇప్పటికీ తమకు ప్లాట్లు కేటాయించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శెట్టిపల్లి ప్లాట్ల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తప్ప తమకు మరో మార్గం లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ నాయక్, బాబు, సుజాత, చంద్రకళ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పేరిట ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనలు

- వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, మే 31 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి వెన్నుపోటుకు రెండేళ్లు నిరసనలను విజయవంతం చేయాలని అన్నారు. ప్రజాసంఘాలు, కలిసివచ్చే రాజకీయ పార్టీలను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలి" అని ఆదేశించారు. డిఎస్సీ అంశంపై పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పార్టీ కమిటీలు ప్రత్యేకంగా సమావేశమై తీర్మానాలు చేయాలని, వాటిని డిజిటల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), ఇంటింటి సర్వే సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సజ్జల హెచ్చరించారు. అలాగే, జూన్ 1న డీఎస్సీ అంశంపై పార్టీ యువజన విభాగం చేపట్టనున్న నిరసనలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఎపిలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఈ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నిరసన కార్యక్రమాలను ఉధృతం చేయాలని వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. 'వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమంపై ఆయన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో జూమ్ సమావేశం నిర్వహించారు.

# గుజరాత్‌పై గర్జించిన ఆర్సీబీ వరుసగా రెండో ట్రోఫీ

**క్వాలిఫయర్-1 ఫలితమే ఫైనల్లో మరోసారి రిపీటైంది. తుది పోరులో.. గుజరాత్ టైటాన్స్‌పై గర్జించింది. మొదట బౌలింగ్, ఆ తర్వాత బౌలింగ్‌లో ఆర్సీబీ మెరవడంతో ఫైనల్ వన్‌సైడ్ వార్‌గా మారింది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ కప్ నిలబెట్టుకుంది. 2025లో మొదటిసారి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన పాటిదార్ సేన లీగ్ స్టేజ్ నుంచి క్వాలిఫైయర్, ఫైనల్ వరకూ దుమ్మురేపింది. అహ్మదాబాద్ వేదికగా వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీ ఎత్తింది. వరుసగా రెండుసార్లు ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన మూడో జట్టుగా నిలిచింది. చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ సరసన చేరింది.**



**అహ్మదాబాద్:** గుజరాత్ తమ సొంత వేదికగా కప్ అందుకోవాలన్న ఆశలను ఆర్సీబీ కల్లలు చేసింది. మరోసారి బ్యాటింగ్‌లో విఫలమైన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ చేధించిన ఆర్సీబీ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఫైనల్లో గుజరాత్‌పై 5 వికెట్ల తేడాతో నెగ్గి రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా ఆవిర్భవించింది. కాగా మూడో సారి ఫైనల్ చేరిన గుజరాత్ టైటాన్స్‌కు ట్రోఫీ అందని ద్రాక్షలాగే మిగిలింది.

156 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి ఓపెనర్లు వెంకటేశ్ అయ్యర్(16 బంతుల్లో 32, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఛేజింగ్ కింగ్ విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 75 నాటౌట్; 9 ఫోర్లు, ఆ సిక్స్‌లు) ధాటిగా ఆరంభించారు. రబడ వేసిన రెండో ఓవర్లో వెంకటేశ్ అయ్యర్ 4, 6, 4, 4తో 18 రన్స్, నాలుగో ఓవర్లో విరాట్ కోహ్లీ 4, 4, 6, 4తో 19 రన్స్ సాధించారు. 3.3 ఓవర్లకే ఆర్సీబీ స్కోరు 50 పరుగులకు చేరుకుంది. ఈ దశలో వెంకటేశ్‌ను సిరాజ్ అవుట్ చేశాడు. క్రీజ్‌లోకి వచ్చిన దేవదత్ పడిక్కల్(1)ను మరో ఓవర్లో రబడ అవుట్ చేశాడు. ఒక పరుగు తేడాతో ఈ రెండు వికెట్లు కోల్పోయింది. రజత్ పాటిదార్(13 బంతుల్లో 15) కూడా ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేదు. పాటిదార్‌తో పాటు కృనాల్ పాండే(1)ను రషీద్ ఖాన్ వెంటవెంటనే పెవిలియన్‌కు పంపి ఆర్సీబీని బ్యాక్ స్టెప్‌లో నిలిపాడు.

ఛేజింగ్‌ను ఇష్టపడే విరాట్ కోహ్లీ మరో ఎండ్‌లో ధాటిగా ఆడాడు. అర్షద్ ఖాన్ బంతిని బౌండరీకి తరలించి 25 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో అయిదో హాఫ్ సెంచరీని ఓవరాల్‌గా 68వ ఫిఫ్టీని సాధించాడు. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 24, 3 ఫోర్లు, ఒక సిక్స్)తో కలిసి 5వ వికెట్‌కు 41 రన్స్ జోడించిన కోహ్లీ... జితేష్ శర్మ(11 నాటౌట్)తో మిగతా పనిని పూర్తి చేశాడు. చివరి వరకు క్రీజ్‌లో నిలిచిన కోహ్లీ.. మరో రెండు ఓవర్లు ఉండగానే ఆర్సీబీని గెలుపందించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ రెండు వికెట్లు పడగొట్టాడు.




### గిల్, సుదర్శన్ ఔట్‌తో మొదలైన కష్టాలు

క్వాలిఫైయర్-2లో 150 ప్లస్ ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చిన సాయి సుదర్శన్(12), శుభ్‌మన్ గిల్(10) గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్‌ను కాస్త దూకుడుగానే మొదలు పెట్టారు. తొలి ఓవర్లోనే బ్యాక్ టు బ్యాక్ ఫోర్లతో సుదర్శన్.. 13 పరుగులు పిండుకుని మంచి ఊపుమీద కనిపించాడు. ఈ జీటీ ఓపెనర్ల జోడీని బౌలింగ్‌కు వస్తూనే ఆర్సీబీ స్టార్ బౌలర్ హేజిల్‌వుడ్ విడదీశాడు. జట్టు స్కోరు 22 పరుగుల వద్ద ఉన్నప్పుడు రజత్ పాటిదార్ అద్భుత క్యాచ్‌తో శుభ్‌మన్ గిల్‌ను పెవిలియన్ పంపాడు. గిల్ అవుట్‌తో ఒత్తిడిలోకి వెళ్లిన గుజరాత్‌కు కోలుకునే టైం ఇవ్వకుండా.. మరో ఓపెనర్ సాయి సుదర్శన్‌ను భువనేశ్వర్ కుమార్ దెబ్బకొట్టాడు. భువి బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేష్ శర్మకు క్యాచ్ ఇచ్చి సుదర్శన్ మైదానం వీడటంతో గుజరాత్ కష్టాలు షురూ అయ్యాయి.

### బట్లర్ స్టంపౌట్.. రసిఖ్ మెరుపులు

ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నిశాంత్ సింధు(20), జోస్ బట్లర్(19) కాసేపు వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరంగా మారుతున్న నిశాంత్‌ను పడిక్కల్ క్యాచ్‌తో రసీఖ్ సలామ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ కాసేపటికే స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్‌ను కృనాల్ పాండ్యా బోల్తా కొట్టించాడు. షాట్ ఆడేందుకు ఫ్రంట్‌ఫుట్ వెళ్లిన బట్లర్‌ను జితేష్ మెరుపు స్టంప్ చేశాడు. ఈ దశలో ఫిఫ్త్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అర్షద్ ఖాన్ కాసేపు చెలరేగి ఆడాడు. జాకబ్ డఫీ వేసిన ఓ ఓవర్లో 4, 4, 6తో ఏకంగా 16 రన్స్ కొట్టిన అర్షద్.. ఆ తర్వాత జోష్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అవుటై డగౌట్‌కు చేరాడు. అనంతరం వచ్చిన రాహుల్ తెవాటియా(7) మరోసారి ఘోరంగా విఫలమయ్యాడు. కేవలం 7 రన్స్ మాత్రమే చేసి రసీఖ్ సలామ్ దార్ బౌలింగ్‌లో క్యాచ్ అవుట్ అయ్యాడు. హేజిల్ వుడ్ ఖాతాలో ఈ వికెట్ చేరింది. ఓ వైపు వికెట్లు పడడంతో గుజరాత్ స్కోరు నత్తనడకగా నడిచింది. 15వ ఓవర్లో కానీ స్కోరు వంద దాటలేదు.

### వాషింగ్టన్ సుందర్ ఒంటరి పోరాటం

చివర్లో వచ్చిన జేసన్ హోల్డర్ కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. కేవలం 7 పరుగులే చేసి భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో హేజిల్‌వుడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన రషీద్ ఖాన్ ఓ భారీ సిక్స్ కొట్టినప్పటికీ, ఆ మరుసటి బంతికే రసీఖ్ సలామ్ దార్ బౌలింగ్‌లో క్యాచ్ అవుట్ అయ్యాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో మొండిగా నిలబడిన వాషింగ్టన్ సుందర్(37 బంతుల్లో 50 నాటౌట్; 5 ఫోర్లు) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 155 పరుగులైనా చేయగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో రసీఖ్ సలామ్ దార్ 3 వికెట్లు పడగొట్టగా.. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

### టాస్ రూపంలో ఆర్సీబీని వరించిన అదృష్టం

టాస్ నెగ్గిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ కెప్టెన్ రజత్ పాటిదార్ బౌలింగ్ చేయాలని నిర్ణయించాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం పిచ్‌పై మొదటగా గుజరాత్ టైటాన్స్‌కు బ్యాటింగ్ అప్పగించాడు. ఈ మ్యాచ్ కోసం ఎలాంటి మార్పులు లేకుండాన ఆర్సీబీ బరిలోకి దిగింది. వెంకటేశ్ అయ్యర్‌ను ఇంఫాక్ట్ ప్లేయర్‌గా కొనసాగించింది. ఇక గుజరాత్ టైటాన్స్ ఒక మార్పుతో బరిలోకి దిగింది. సాయి కిశోం స్థానంలో అర్షద్ ఖాన్‌ను తుది జట్టులోకి తీసుకుంది.




### గుజరాత్‌పై మరోసారి గర్జించిన ఆర్సీబీ పేస్ త్రయం

**గుజరాత్‌ను మరోసారి ఆర్సీబీ పేస్ అటాక్ భువనేశ్వర్ కుమార్, హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్ కుప్పకూల్చింది. క్వాలిఫయర్ మ్యాచ్‌లో 162 పరుగులకు ఆలౌట్ చేసిన ఆర్సీబీ బౌలర్లు ఫైనల్లో మరింతగా విజృంభించారు. హేజిల్ వుడ్ వికెట్ల పతనం మొదలుపెడితే దాన్ని భువనేశ్వర్, రసిఖ్ సలామ్ అందుకున్నారు. గుజరాత్ బ్యాట్స్‌మెన్‌ను పదునైన బంతులతో బెంబేలెత్తించారు. భువనేశ్వర్ స్వింగ్ బంతులకు ఎదురులేకపోయింది. క్వాలిఫయర్-2లో చెలరేగిన గుజరాత్ బ్యాటింగ్.. ఫైనల్లో వీరి ముందు కుదేలైంది. చాలా స్వల్ప స్కోరుకే ఆర్సీబీ బౌలర్లు పరిమితం చేసి అక్కడే తమ జట్టు విజయానికి బాటలు వేశారు. గుజరాత్ 8 వికెట్లు కోల్పోతే ఏడు వికెట్లు ఈ పేస్ త్రయం ఖాతాలోనే చేరాయి. రసిఖ్ మూడు వికెట్లు పడగొడితే... భువీ, హేజిల్ వుడ్ చెరో రెండేసి వికెట్లు తీశారు.**

### ఆరెంజ్ క్యాప్




**వైభవ్ సూర్యవంశీ**
**16 మ్యాచ్‌లు, 776 రన్స్**
**సెంచరీలు: 1, హాఫ్ సెంచరీలు: 5**
**స్ట్రయిక్ రేట్ 237.30, సగటు :48.50**

### పర్పుల్ క్యాప్




**కగిసో రబడ**
**17 మ్యాచ్‌లు, 29 వికెట్లు**
**బెస్ట్: 3-25, ఎకానమీ: 9.68**
**ఓవర్లు: 65, రన్స్: 626**

## ఫైనల్ మ్యాచ్ స్కోర్ బోర్డు

**గుజరాత్ ఇన్నింగ్స్:** సాయి సుదర్శన్ (సి) జితేశ్ శర్మ (బి) భువనేశ్వర్ 12, శుభ్‌మన్ గిల్ (సి) పాటిదార్ (బి) హేజిల్‌వుడ్ 10, నిశాంత్ సింధు (సి) పడిక్కల్ (బి) రసిఖ్ సలామ్ 20, జోస్ బట్లర్ (స్టంప్డ్) జితేశ్ శర్మ (బి) కృనాల్ పాండ్య 19, వాషింగ్టన్ సుందర్ నాటౌట్ 50, అర్షద్ ఖాన్ (సి) రసిఖ్ (బి) హాజిల్‌వుడ్ 15, రాహుల్ తెవాటియా (సి) పాటిదార్ (బి) రసిఖ్ సలామ్ 7, జాసన్ హోల్డర్ (సి) హాజిల్‌వుడ్ (బి) భువనేశ్వర్ 7, రషీద్ ఖాన్ (సి) షెఫర్డ్ (బి) రసిఖ్ సలామ్ 7, కగిసో రబడా నాటౌట్ 3; **ఎక్స్‌ట్రాస్: 5**(నోబ్స్ 1, వైడ్స్ 4); **మొత్తం : 155/8(20 ఓవర్లలో)**

**వికెట్ల పతనం:** 1-22(శుభ్‌మన్ గిల్, 2.2), 2-26(సాయి సుదర్శన్, 3.4), 3-55(నిశాంత్, 7.6), 4-73(బట్లర్, 12.1), 5-99(అర్షద్, 14.1), 6-115(తెవాటియా, 16.1), 7-142(హోల్డర్, 18.3), 8-151(రషీద్, 19.2)

**బౌలింగ్:** జాకబ్ డఫీ 4-0-38-0, భువనేశ్వర్ 4-0-29-2, హాజిల్‌వుడ్ 4-0-37-2, రసిఖ్ సలామ్ 4-0-27-3, కృనాల్ పాండ్యా 4-0-23-1

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్:** వెంకటేశ్ అయ్యర్ (సి) రబడా (బి) సిరాజ్ 32, విరాట్ కోహ్లీ నాటౌట్ 75, దేవదత్ పడిక్కల్ (సి) అర్షద్‌ఖాన్ (బి) రబడ 1, రజత్ పాటిదార్ (సి) రబడ (బి) రషీద్ ఖాన్ 15, కృనాల్ పాండ్యా (ఎల్బీడబ్ల్యు)(బి) రషీద్ ఖాన్ 1, టిమ్ డేవిడ్ (సి) బట్లర్ (బి) అర్షద్ ఖాన్ 24, జితేష్ శర్మ నాటౌట్ 11; **ఎక్స్‌ట్రాస్:** 2(ఎల్బీ 1, వైడ్స్ 1)

**మొత్తం: 161/5(18 ఓవర్లలో)**

**వికెట్ల పతనం:** 1-62(వెంకటేశ్ అయ్యర్, 4.3), 2-63(పడిక్కల్, 5.1), 3-89(రజత్ పాటిదార్, 8.2), 4-91(కృనాల్ పాండ్యా, 8.5), 5-132(టిమ్ డేవిడ్, 13.6)

**బౌలింగ్:** మహ్మద్ సిరాజ్ 4-0-36-1, కగిసో రబడ 3-0-44-1, జేసన్ హోల్డర్ 2-0-16-0, రషీద్ ఖాన్ 4-0-25-2, అర్షద్ ఖాన్ 4-0-32-1, ప్రసిద్ధ్ కృష్ణ 1-0-7-0

**గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ 5 వికెట్ల తేడాతో విజయం**

# సాత్విక్, చిరాగ్ జోడీకి డబుల్స్ టైటిల్



**సింగపూర్:**భారత్‌జోడీ సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ షెట్టి జోడీ సింగపూర్ ఓపెన్‌లో సత్తా చాటింది. ఒక గేమ్ వెనుకబడ్డా.. పట్టువదలని పోరాటంతో చరిత్ర సృష్టించింది. తమ క్లాస్ కనబరిచింది పురుషుల డబుల్స్ కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్లో ఇండోనేషియా జోడీ ఫజర్ అల్ఫియాన్ -మహ్మద్ ఫిక్రిపై 18-21, 21-17, 21-16 తేడాతో సాత్విక్-చిరాగ్ జోడీ గెలుపొందింది. నాలుగో సీడ్ భారత జోడీకి ఇది రెండేళ్ల తర్వాత తొలి టైటిల్. 2024లో థాయిలాండ్ ఓపెన్ టైటిల్ నెగ్గిన తర్వాత పలుమార్లు ఫైనల్స్‌కు చేరినా ట్రోఫీ మాత్రం అందలేదు. అయితే ఈసారి సింగపూర్ వేదికగా రెండేళ్ల నిరీక్షణకు తెరపడింది. అలాగే సింగపూర్ ఓపెన్‌లో డబుల్స్ టైటిల్ గెలిచిన తొలి భారత జోడీగానూ సాత్విక్ సాయిరాజ్ -చిరాగ్ షెట్టి కొత్త చరిత్ర రాశారు.

ఫైనల్ ప్రారంభంలో ఇండోనేషియా జోడీ దూకుడు కనబరిచింది. తొలి గేమ్‌లో భారత జోడీ పోరాడినా కీలక సమయాల్లో చేసిన చిన్నపాటి తప్పిదాలు మూలంగా గేమ్ చేజారింది. కానీ రెండో గేమ్ నుంచి సాత్విక్ స్మాష్‌లు, చిరాగ్ నెట్ వద్ద చాకచక్యమైన షాట్లతో మ్యాచ్‌ను పూర్తిగా తమ వైపు తిప్పుకున్నారు. సుదీర్ఘ ర్యాలీల్లో ఆధిపత్యం చెలాయిస్తూ ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టారు. ఇప్పటికే సెమీస్‌లో ప్రపంచ ఛాంపియన్లు, టాప్ సీడ్ దక్షి ణ కొరియా జోడీని మట్టికరిపించిన భారత జోడీ.. అదే జోష్‌ను ఫైనల్లోనూ కొనసాగించింది. చివరి పాయింట్ సాధించిన వెంటనే కోర్టులోనే భారత జోడీ సంబరాలు చేసుకుంది. ఈ విజయంతో భారత బ్యాడ్మింటన్‌కు మరో గర్వకారణం చేరింది. ప్రపంచ బ్యాడ్మింటన్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ శకం ఇంకా ముగియలేదని, పెద్ద వేదికలపై ఇంకా ఎన్నో విజయాలు తమవేనని ఘనంగా చాటిచెప్పింది.



## ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనాల పర్వం

# గాఫ్, స్వియాటెక్ ఔట్

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలన ఫలితాలు కొనసాగుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోకా గాఫ్, నాలుగు సార్లు ఛాంపియన్ ఇగా స్వియాటెక్ ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించారు. మరోవైపు ప్రపంచ నంబర్ వన్ సబలెంకా, మాజీ ప్రపంచ నంబర్ వన్ నయోమి ఒసాకా విజయాలతో దూసుకెళ్లారు. ప్రీక్వార్టర్ పోరుకు సిద్ధమయ్యారు.

పోలాండ్ స్టార్ ఇగా స్వియాటెక్‌కు నాలుగో రౌండ్‌లో అనూహ్య ఓటమి ఎదురైంది. ఉక్రెయిన్‌కు చెందిన 15వ సీడ్ మార్టా కోస్టుక్ అద్భుత ఆటతీరుతో 7-5, 6-1 తేడాతో స్వియాటెక్‌ను ఓడించి తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్లే కోర్ట్‌పై ఆధిక్యం చాటే స్వియాటెక్ ఆరంభంలో ఆధిక్యం కనబరిచినా.. కీలక సమయంలో వరుస డబుల్ ఫాల్ట్‌లు, అనవసర తప్పిదాలతో భారీ మూల్యం చెల్లించుకుంది. అవకాశాన్ని అందిపుచ్చుకున్న కోస్టుక్ గ్రౌండ్‌స్ట్రోక్స్‌తో ఒత్తిడి పెంచింది. తొలి సెట్‌ను 7-5తో గెలుచుకున్న ఉక్రెయిన్ స్టార్.. రెండో సెట్‌లో మరింత దూకుడు ప్రదర్శించి అలవోకగా ముగించింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ కోకో గాఫ్‌కు అనస్టాసియా పొటోపొవా షాకిచ్చింది. 4-6, 7-6, 6-4తో గెలుపొందింది. తొలి సెట్ నెగ్గిన కోకో గాఫ్.. రెండో సెట్‌లోనూ ఆధిక్యం కనబరిచింది. ఓ దశలో మ్యాచ్ పాయింట్‌పై కాచుకున్న గాఫ్.. తర్వాత లయ కోల్పోయి వరుసగా రెండో సెట్‌తో పాటు మూడో సెట్ కూడా చేజార్చుకుంది. మ్యాచ్ అనంతరం గాఫ్ నిరాశ వ్యక్తం చేసింది. కోర్టులో తన అత్యుత్తమ ఆటను కనబరచలేకపోయానని అంగీకరించింది.



# నార్వే చెస్ టైటిల్ రేసులో గుకేష్; ప్రజ్ఞానందపై విక్టరీ




**ఓస్లో:** భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ గుకేష్... నార్వే చెస్ టైటిల్ రేసులో నిలిచాడు. 20వ పుట్టినరోజు ముగిసిన మరుసటి రోజే అద్భుతంగా పుంజుకుని భారత్‌కే చెందిన ప్రజ్ఞానందపై కీలక విజయం సాధించాడు. ఓస్లోలో జరిగిన ఈ ఉత్కంఠభరిత క్లాసికల్ పోరులో గుకేశ్ చివరి క్షణాల్లో అద్భుత సంయమనంతో ప్రత్యర్థిని మట్టికరిపించి మూడు పూర్తి పాయింట్లు సొంతం చేసుకున్నాడు. ఇప్పటివరకు ఆశించిన ఫలితాలు రాక కొంత నిరాశలో కనిపించిన గుకేష్.. ఈ విజయంతో మళ్లీ చిరునవ్వు చిందించాడు. ప్రస్తుతం 6.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన గుకేష్.. టోర్నీలో మిగిలిన రౌండ్లకు గట్టి పోటీదారుగా మారాడు. ఈ ఆల్ ఇండియన్ పోరు మొదటి నుంచి చివరి వరకు రసవత్తరంగా సాగింది. తొలి దశలో ప్రజ్ఞానందకు స్వల్ప ఆధిక్యం కనిపించింది. 40వ ఎత్తు దగ్గర ఇద్దరూ టైమ్ ప్రెజర్‌లోకి వెళ్లడంతో మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారింది. అదే సమయంలో ప్రజ్ఞానంద చేసిన చిన్న పొరపాటును గుకేశ్ అద్భుతంగా అందిపుచ్చుకుని చెక్‌మేట్ దాడిగా మార్చేశాడు. విజయం తర్వాత గుకేశ్ ఆనందం వ్యక్తం చేశాడు. చాలా క్లిష్టమైన గేమ్. చివరికి ఎత్తుగడలు తనకు అనుకూలించాయని గుకేష్ తెలిపాడు. ఇక టోర్నీలో అగ్రస్థానంలో అలిరెజా 10 పాయింట్లతో కొనసాగుతుండగా.. అమెరికాకు చెందిన వెస్లే 8.5 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకున్నాడు. వెస్లీ సో చేతిలో ఓటమితో కార్ల్‌సెన్ 4.5 పాయింట్లతో చివరి స్థానంలో నిలిచాడు. మహిళల విభాగంలో భారత యువ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ తన అద్భుత ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దీంతో నార్వే చెస్‌లో భారత చెస్ అభిమానులకు ఈ రౌండ్ మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇప్పుడు అందరి చూపు ఆరో రౌండ్‌పైనే ఉంది. గుకేశ్ మరో క్లాసికల్ విజయం సాధిస్తే.. అగ్రస్థానానికి దగ్గరయ్యే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14